మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 09.08.2026 | సంపుటి : 01 | సంచిక : 218 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 09.08.2026 | Volume : 01 | Issue :218 | Pages : 12 | Cost : 2/- |







## ప్రశ్నలతో ఆగొద్దు.. పరిష్కారాలు చూపండి

**యువత సామర్థ్యాలపై పూర్తి నమ్మకం ఉంది**

**వారి ఆలోచనలు, నిర్ణయాలే వికసిత్ భారత్‌కు దిశానిర్దేశం : ప్రధాని మోడీ**

**ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 08 :** దేశ యువత సమస్యలను గుర్తించి ప్రశ్నించడం మాత్రమే కాకుండా, వాటికి పరిష్కారాలను కనుగొనే దిశగా ఆలోచించాలని ప్రధాని మోడీ సూచించారు. యువత సామర్థ్యాలపై తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ..పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఇప్పుడు అడుగుపెడుతున్న ప్రపంచం వేగంగా మారుతోందని చెప్పారు. సాంకేతికతతో పాటు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయ న్నారు. రాబోయే 20--30 ఏండ్లలో ప్రపంచంలో ఎలాంటి మార్పులు మిగతా2లో...

## ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

**సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు**

**రైతులు ఆరుతడి పంటలనే వేయాలి**

**సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి**




**నల్గొండ ఆగస్టు 08 :** ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని మిగతా2లో...

## ప్రాజెక్టుల భూసేకరణకు రూ. 5వేల కోట్లు

**అటవీ, పర్యావరణ అనుమతులపై నిర్లక్ష్యం వద్దు**

**మిడ్ మానేర్ ఎడమ కాలువ పనుల పునః ప్రారంభం : నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 08 :** సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావసం కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. నిధుల కొరత కారణంగా సాగునీటి పనులు ఆగొద్దని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీర్.అంబేడ్కర్ సచివాల యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, డి. శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయనీ, మిగిలిన రూ.3 వేల కోట్లు ప్రాధాన్యతా క్రమంలో మిగతా2లో...

## క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

- తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు
- నీటి వాటాల విషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది
- నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి
- మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్,ఆగస్టు 08 :** క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం మిగతా2లో...

## డిలిమిటేషన్‌పై తమిళనాట ఆసక్తికర సన్నివేశం

**సిఎం విజయ్ నేతృత్వంలో అఖిలపక్ష ఎంపిల భేటీ**

**ఉన్న ఎంపి సీట్లను అలాగే కొనసాగించాలని డిమాండ్**



**చెన్నై,ఆగస్టు 08 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'డీలిమిటేషన్' ప్రక్రియపై తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర రాజకీయ ప్రాతినిధ్యం తగ్గకుండా అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శనివారం చెన్నైలోని కలైవానర్ అరంగంలో తమిళనాడు ఎంపీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అయితే, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలతో పాటు పీఎంకే, డీఎండీకే ఈ భేటీని బహిష్కరించడం చర్చనీయాంశమైంది. పార్టీ రాజకీయాలకు అతీతంగా తమిళనాడు హక్కుల పరిరక్షణెళి లక్ష్యంగా కాంగ్రెస్, విసికె, సిపిఐ సిపిఎం, ఎండిఎంకె, ఐయూఎంఎల్ పార్టీలకు చెందిన దాదాపు 21 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈ భేటీలో మిగతా2లో...



## నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

**- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్,ఆగస్టు 08 :** హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల మిగతా2లో...

## నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

● సరూర్ నగర్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే ● రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం ● ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్టు 08 :** హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక మిగతా2లో...

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

**15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం**



# ప్రశ్నలతో ఆగొద్దు..పరిష్కారాలు చూపండి

(మొదటి పేజీ తరువాయి)

వస్తాయో ముందుగానే చెప్పడం సాధ్యం కాదని చెప్పారు. అందువల్ల యువతలో ఎప్పుడూ నేర్చుకోవాలనే ఆసక్తి ఉండా లన్నారు. జీవితాంతం విద్యార్థులుగా కొనసాగాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త విషయాలను నేర్చుకునేవారే విజయాన్ని అందుకుంటారని తెలిపారు. **సమస్యలను చూసి భయపడొద్దు** జీవితంలో వచ్చే సమస్యలను చూసి భయపడాల్సిన అవసరం లేదని, పెద్ద సవాళ్లను చిన్న చిన్న భాగాలుగా విభజించి వాటికి పరిష్కారాలను అన్వేషించాలని మోడీ సూచించారు. కొత్త ఆలోచనలు, వినూత్న పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఉంటే సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవచ్చునన్నారు. ప్రతి తరానికీ దేశం పట్ల బాధ్యత ఉంటుందని మోడీ వివరించారు. రాబోయే 30--35 ఏండ్లలో యువత తీసుకునే నిర్ణయాలు, చేపట్టే కార్యక్రమాలే వికసిత్ భారత్ దిశను ప్రభావితం చేస్తాయని అన్నారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎంతవరకు ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల కోసం తాము ఏమి చేయగలమనే ప్రశ్నను ప్రతి యువకుడు తనకు తాను వేసుకోవాలని మోడీ సూచించారు. **విద్యార్థులకు స్వర్ణ పతకాలు ప్రదానం** స్నాతకోత్సవంలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను మోడీ ప్రదానం చేశారు. పురస్కారాలు అందుకున్నవారిలో మహిళల సంఖ్య తక్కువగా ఉండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. మరింత మంది మహిళలు ఈ స్థాయిలో ప్రతిభ చూపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఐఐటీ ఢిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రం 'పరం ప్రజ్ఞ'ను ప్రధాని ప్రారంభించారు.

# డిలిమిటేషన్‌పై తమిళనాట ఆసక్తికర సన్నివేశం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 వద్దే ఉంచాలని ఈ సందర్భంగా ఎంపీలు డిమాండ్ చేశారు. తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 39 లోక్‌సభ స్థానాల కేటాయింపులో ఎలాంటి మార్పులు చేయకూడదని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని ఎంపీలు గుర్తుచేశారు. ఇప్పుడు కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్యను పెంచితే, జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు లబ్ది చేకూరి, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తీవ్రంగా తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు పాత్రను పార్లమెంట్‌లో తగ్గించే ఏ డీలిమిటేషన్ సూత్రాన్నైనా తీవ్రంగా నిరసిస్తామని, లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచితే అది ప్రభావవంతమైన పార్లమెంట్ కాబోదని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం పేర్కొన్నారు. తమిళనాడును ఇన్నేళ్లు పాలించిన డీఎంకే, అన్నాడీఎంకేలు రాష్ట్ర హక్కుల కోసం నిర్వహిస్తున్న భేటీకి రాకపోవడం విచారకరమని, వారికి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమని కాంగ్రెస్ ఎంపీలు ప్రవీణ్ చక్రవర్తి, విష్ణు ప్రసాద్ విమర్శించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన 57 మంది ఎంపీలలో 36 మంది ఈ భేటీకి దూరంగా ఉండటం, విజయ్ ప్రభుత్వానికి స్పష్టమైన ఎజెండా లేదంటూ డీఎంకే ఆరోపించడం.. తమిళనాడు రాజకీయ సమీకరణాలను మరింత ఆసక్తికరంగా మార్చాయి.

# ప్రాజెక్టుల భూసేకరణకు రూ. 5వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని చెప్పారు. నిధుల కొరత కారణంగా చివరి దశలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు కూడా నిలిచిపోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను అత్యంత ప్రాధాన్య అంశాలుగా తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రాజెక్టుల వారీగా ఎన్ని నిధులు అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలనీ, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయవద్దని సూచించారు. నాలుగున్నరేండ్లుగా నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన... ఒకదాని తర్వాత మరొకటి కాకుండా సమాంతరంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు కాకతీయ ప్రధాన కాలువలో డి-83 నుంచి డి-94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయనీ, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నా యని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా డీపీఆర్ సమర్పిస్తామని తెలిపారు. సమీక్షలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని, తదుపరి సమావేశం నాటికి వాటిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులకు సూచించారు. **రోళ్లవాగు 96 శాతం పూర్తి.....** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి, స్థానిక పరీవాహక ప్రాంతం నుంచి లభించే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించడం ప్రాజెక్టు లక్ష్యమని పేర్కొన్నారు. సర్‌ప్లస్ వీర్, హెడ్ స్లూయిస్‌లతో సహా ప్రధాన నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. బండ్-2లో కొంత భాగం అటవీ భూమిలో ఉండటంతో మిగిలిన పనులు అటవీ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నా యని చెప్పారు. సాంకేతికంగా ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వెంటనే ప్రాజెక్టును వాడుకలో తీసుకు రావాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ సూచించారు. సమీక్షలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లతో పాటు ఇంజినీర్-ఇన్-చీఫ్ ఓవి. రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రెటరీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

(మొదటి పేజీ తరువాయి)

తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్‌ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముళ్లు కట్టెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

# నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడం తో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- 15 ఆగస్ట్‌న ప్రారంభించనున్న సిఎం

**నిజామాబాద్,ఆగస్టు 08 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్ట్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది. డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర ప్రక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్ధం చేశారు.

# నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్ ÷÷-లఓల్గ÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఏఎంఆర్పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చున్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.

# హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

- వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
- సరూర్ నగర్ స్టేడియంలో తోపులాట




**హైదరాబాద్,ఆగస్టు 08 :** నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో

# గూడూరు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో




ప్రజావాణి ఆగస్టు 8 కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ల వద్ద ప్రారంభోత్సవ మౌలిక వసతుల కల్పన ఏర్పాట్లను హనుమకొండ ఆర్డిఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు ఈ నెల 10న సోమవారం కమలాపూర్ గూడూరు మరి పెల్లి గూడెం గ్రామాల్లో నిర్మించిన 402 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్న దృశ్యం ఆదివారం సాయంత్రం కల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు ఆదేశిస్తూ సూచనలు చేశారు

# మానవత్వం చాటిన ఉపాధ్యాయులు

- రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.
- చేయూతనిచ్చిన ఉపాధ్యాయ బృందానికి స్థానికుల అభినందన.



రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 08రామగిరి మండలం కల్వచర్ల గ్రామస్తుడైన మైలగాని కిరణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. ప్రభుత్వ పాఠశాలకు వెనుక వైపునే వారి సొంత ఇల్లు ఉండేది.ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రత్యేక అభిమానం కలిగిన కిరణ్ అకాల మరణం పట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,కల్వచర్ల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.కిరణ్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, సహాయంగా రూ.14,500/- లను కిరణ్ భార్య మైలగాని అనూషకి చెక్కు రూపేణా అందజేశారు.ఈ కార్యక్రమంలో జి.ప.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు దేవళ్ల వనజ,గంట్ల రమాదేవి, ఆవిడపు రవి,కే.సత్యవతి, గుండేటి సత్యనారాయణ, గసిగంటి దేవేందర్,కే.శ్రీలత, మల్లారపు శంకర్,కే.సతీష్, ఎం.పి.పి.ఎస్ ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, కే.వేణుగోపాల్, పి.కిష్టయ్య, ఎల్.పద్మావతి,దివ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.కష్ట సమయంలో ఒక కుటుంబానికి చేయూతనిచ్చిన ఉపాధ్యాయులను స్థానికులు అభినందించారు.

# శోకసంద్రంలో ఉన్న భారాస నాయకుడికి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ



జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 08 (ప్రజావాణి):జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ నాయకులు కల్వాల గంగాధర్ రావు తల్లి కల్వాల సత్యవతి (94) ఇటీవల వయోభారంతో మరణించగా. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం గుల్లకోటలోని గంగాధర్ రావు నివాసానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యవతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం శోకసప్తకంలో ఉన్న గంగాధర్ రావుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్యపడొద్దని వారికి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, గుండాటి జితేందర్ రెడ్డి, ఎండి రియాజ్, మహిపాల్ రెడ్డి, చుక్క శంకర్ రావు, పడిదం నారాయణ, జల్లెల్ల కనకయ్య, పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజు, భూసారపు రమేష్, గోనె మల్లేశం, నవీన్ లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివారహస్వామి జయంతోత్సవాలను విజయవంతం చేయండి..!



కమాన్‌పూర్,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 8:ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలిరావాలని ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు.పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వయంభూ ఆదివరాహస్వామి జయంతోత్సవాలను ఈనెల 23 నుంచి 26 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్,ఈవో కాంతారెడ్డి,ప్రధాన అర్చకులు వరప్రసాదాచార్యులు కోరారు.మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేతం వద్ద శనివారం స్వామి జయంతోత్సవాలకు సంబందించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు,హోమాలు, కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.23న విష్ణుసహస్రనామ పారాయణం, అంకురార్పణ, రక్షాబంధనం, మృత్సంగ్రహణం,24న నిత్యాభిషేకం,గోపూజ, ఆదివరాహ హోమం చేపడతామన్నారు.25 న స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు.26న జయంతి సందర్భంగా అష్టోత్తర శతనామావళి, 108 కలశాలతో అభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఏర్పాట్లు చేస్తున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెకర్లు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని 10 పడకల ఆసుపత్రి



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని మండలం గుంజపడుగు గ్రామంలో మార్చి నెలలో పూర్తి కావాల్సిన పది పడగల ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల భవనం ఇప్పటికీ పూర్తికాగా ప్రారంభానికి అసంపూర్తిగా దర్శనమిస్తుంది వైద్యశాల భవనం పూర్తయితే గ్రామీణ ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశించినప్పటికీ పనులు ఆలస్యం కావడంతో ఆ ఆశలు నెరవేరడం లేదు చిన్నపాటి అనారోగ్యాలకు సైతం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది సంబంధిత అధికారులు స్పందించి ఎప్పుడు మార్చిలో ప్రారంభానికి సిద్ధం కానున్న భవనం అసంపూర్తిగా ఉండిపోయిందని ప్రజలు స్థానికులు కోరుతున్నారు వైద్యశాల భవనాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు ఇప్పటికే ఆలస్యమైందని దీనికి అధికారుల నిర్లక్ష్యం అని మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమని ప్రజలు అంటున్నారు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకోవాల్సిన అధికారులు ఇలా ఆలస్యం చేయడమేంటని అంటున్నారు కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను ప్రారంభించాలని కోరుతున్నారు

# బస్ డిపో నిర్మాణంలో నాణ్యత ఎక్కడ?

- నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి:
- సీపీఎం జిల్లా నాయకుడు కల్లెపల్లి అశోక్



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 08: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్ డిపో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని సీపీఎం జిల్లా నాయకుడు కామ్రేడ్ కల్లెపల్లి అశోక్ ఆరోపించారు. నాసిరకం మెటీరియల్‌తో పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, అవసరమైతే కాంట్రాక్టును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.శనివారం పెద్దపల్లి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నూతన బస్ డిపో నిర్మాణ పనులను పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల్లో పలు లోపాలు తమ దృష్టికి వచ్చినట్లు కల్లెపల్లి అశోక్ తెలిపారు.నిబంధనల ప్రకారం నిర్మాణంలో నాణ్యమైన కంకర, ఇసుక, సిమెంట్, రాడ్లను సరైన నిష్పత్తిలో ఉపయోగించాల్సి ఉండగా, పాత ఎంపీడీవో కార్యాలయం కూల్చివేతలో వచ్చిన నిర్మాణ వ్యర్థాలను పనుల్లో ఉపయోగిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. బెడ్ నిర్మాణంలో సిమెంట్, కంకర, రాడ్లను నిబంధనలకు అనుగుణంగా వినియోగించడం లేదని పేర్కొన్నారు.అలాగే పిల్లర్ల నిర్మాణంలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, బెడ్ నుంచి రాడ్లు బయటకు కనిపిస్తున్నప్పటికీ వాటిని సరిచేయకుండా సిమెంట్ పూతతో లోపాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అశోక్ ఆరోపించారు.ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవన నిర్మాణంలో ఇలాంటి నాణ్యతా లోపాలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని ఆయన అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించి, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యతపై సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.పనుల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులైన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కాంట్రాక్టును రద్దు చేయాలని కోరారు. నిబంధనలకు అనుగుణంగా, నాణ్యతతో బస్ డిపో నిర్మాణాన్ని పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రభుత్వ ఆస్తుల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నిర్మాణ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు సిపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, ఆది కృష్ణ, కుమ్మరి నవీన్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 8న 'ఛలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

- ఎంఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా నాయకుడు చిప్పకుర్తి సతీశ్ మాదిగ



మంచిర్యాల,ఆగస్టు 8,ప్రజావాణి: ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 8న నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా నుంచి విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాదిగ విద్యార్థి సమాఖ్య (మీఫ్) నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు చిప్పకుర్తి సతీష్ మాదిగ మాట్లాడారు.పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో, గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు శస్త్రచికిత్సల కోసం ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 2004 ఆగస్టు 7న చేపట్టిన పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకమని ఆయన పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఏపీలో ప్రారంభమైన ఈ పథకం, నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు సంజీవనిలా మారిందన్నారు. ఈ ఉద్యమ స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్మాన్ భారత్' పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు.

కులాలు, మతాలకు అతీతంగా మానవత్వమే పరమావధిగా మందకృష్ణ మాదిగ గత మూడు దశాబ్దాలుగా సామాజిక, మానవతా ఉద్యమాలు నడిపారని కొనియాడారు. కులరహిత సమాజ నిర్మాణం, ఆర్థిక సమానత్వం, అన్ని వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కోసం భవిష్యత్తులో ఆయన తీసుకునే నిర్ణయాలకు సమాజమంతా అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ ప్రతినిధులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ ప్రజలు సర్వేకు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి రాజిరెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్
- ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్





జమ్మికుంటఆగస్టు 8( ప్రజావాణి) జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే(పి ఎల్ ఎఫ్ ఎస్)2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పట్టణంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారుఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి. రాజిరెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధ గోని రామకృష్ణ గౌడ్ ని వారి కార్యాలయంలో కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు ప్రాముఖ్యతను వివరించారు దేశంలో ఉపాధి నిరుద్యోగం కార్మిక శక్తి భాగస్వామ్యం స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లుతెలిపారుసర్వేలో మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని తెలిపారుకుటుంబ సభ్యుల విద్యార్హతలు విద్యాభ్యాసం వృత్తి విద్య ఉద్యోగం స్వయం ఉపాధి రోజువారీ కూలి పనులు పని చేసిన గంటలు వేతన వివరాలు మహిళల ఆదాయ వనరులు అలాగే జొమాటో స్విగ్గీ రాపిడో ఓలా ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్ ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారుఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని తెలిపారు ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతం కావడానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు గౌడ్ బిల్ కలెక్టర్ గుంటి సాయికృష్ణ మెప్మా సెక్షన్ సిబ్బంది బండి రజిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు




కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 08:జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండల పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ కుందారపు బాపు నేత ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం శుక్రవారం రాత్రి రొంపికుంటలోని పద్మశాలి భవనంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూర్తి పాల్గొన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్,రామగుండం కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, ఆదివరాహ స్వామి దేవస్థానం డైరెక్టర్ కుందారపు శంకర్ లను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా 2025,26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించి ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట, నాగారం,గొల్లపల్లి,సిద్ధిపల్లి, జూలపల్లి,కల్వచర్ల, నాగెపల్లి గ్రామాలకు చెందిన పద్నాలుగు మంది పద్మశాలి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిపి శాలువాలు,జ్ఞాపికలతో సత్కరించారు.కల్వచర్లకు చెందిన వేముల చరత్ చంద్ర 576 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన పద్మశాలి కుల బంధువులను కూడా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... చేనేత వృత్తిని కాపాడుకోవడంతో పాటు విద్యలో పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.గత ఏడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తున్న కుందారపు బాపు సేవలను అందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య,సాయిరి మహేందర్,డివిజన్ ఉపాధ్యక్షుడు భీముని వెంకటస్వామి,మాజీ సర్పంచి,మాజీ జడ్పీటీసీ ఎల్లె రామ్మూర్తి,రామగిరి కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం,జర్నలిస్ట్ మాటేటి కుమార్,జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు కూచన మల్లయ్య,మహర్షి, ఓదెల పద్మశాలి మండల అధ్యక్షుడు పర్శ రమేష్,సిద్ది పల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్,చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య,మాజీ కౌన్సిలర్ ములుకుంట్ల కృష్ణస్వామి, మాజీ సర్పంచ్ రామ్ రాజశేఖర్,సింగిల్ విండో డైరెక్టర్ గుండేటి శ్రీమూర్తి, వార్డు సభ్యులు కొండి అనిల్,కనుకుంట్ల రాజేందర్, మానాల ప్రభాకర్,వేముల వెంకటేశం,మెరుగు శ్రీనివాస్,తదితర నాయకులు,పెద్దఎత్తున కుల బంధువులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెంలో సన్ రైజ్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బోనాల వేడుకలు.

కీతవారిగూడెం ఆగస్టు 8ప్రజావాణి :సన్ రైజ్ స్కూల్ లో తెలంగాణ సంస్కృతి సశీప్రదాయలకు ప్రతీక అయిన బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ అల్తాఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయ విలువలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రతి విద్యార్థిని పరిశీలన దృష్టితో చూసే విధానాన్ని అలవర్చటం అవసరం అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణలో సంప్రదాయ బోనాలను మోసుకుంటూ నిర్వహించిన శోభాయాత్ర అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# మంథని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ ఎం.రమేష్





**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 8, ప్రజావాణి:**వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ ఎం.రమేష్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,కీలక రికార్డులు,కేసు ఫైళ్లను పరిశీలించారు. పెండింగ్ ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని,సి సి టి ఎన్ ఎస్ లో కేసులు, ఇతర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఏసీపీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని,నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

# జోరువానైన బొడ్డపాడు లో ఇంటింటి తెలుగు దేశము పార్టీ కార్యక్రమం





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస మండలము బొడ్డపాడు లో శనివారం కురుస్తున్న జోరూ వాన సైతం లెక్కచేయకుండా ఇక్కడి తెలుగు దేశము పార్టీ ఇంటింటి దేశము పార్టీ ప్రచారము సాగిస్తున్నారు... ప్రజల కోసం ముందడుగు బొడ్డపాడు గ్రామం కార్యక్రమాన్ని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉత్సాహంగా నిర్వహిస్తున్న బొడ్డపాడు టీడీపీ సైనికులు.ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... ప్రజా సేవే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం..ద

# జగ్గయ్యపేట సబ్ డివిజన్ లో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ( వైస్ ఛాన్సలర్) డాక్టర్ పివి. సత్యనారాయణ పర్యటన





**జగ్గయ్యపేట ఆగష్టు 8 మన ప్రజావాణి :**తోటచర్ల, గౌరవవరం మరియు మక్కపేట గ్రామాలలో సాగువుతున్న పంట క్షేత్రాల పరిశీలన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.వి. సత్యనారాయణ , విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం తో కలిసి సందర్శించారు.ఈ పర్యటనలో శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి నిర్వహించి, పంటల సాగు విధానాలు మరియు అధునాతన సాంకేతికత పై క్షేత్రస్థాయి పరిశీలన ఈ పర్యటనలో శాస్త్రవేత్తలు, ఏడీ సిహెచ్. భవాని, ఏవో సత్యనారాయణ, సంబంధిత వ్యవసాయ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం కోసం ఎంపీ ఈటెల రాజేందర్ కు ఉప్పల్ ఎమ్మెల్యే వినతి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 8 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మొక్కల సంరక్షణకు 30,000 ట్రీ గార్డులు అందించాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న విస్తృత హరిత కార్యక్రమాల్లో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు 30,000 ట్రీ గార్డులు అవసరమని, ఇందుకు రూ.60 లక్షల సి ఎస్ ఆర్ సహాయం అందించాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిపత్రం అందజేశారు.ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ సి ఐ ఎల్ సంస్థకు సి ఎస్ ఆర్ ద్వారా ట్రీ గార్డులు లేదా ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపాదన సమర్పించగా, దానికి మద్దతుగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంపీకి ఈ వినతిపత్రం అందించారు.మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన రక్షణ కల్పిస్తే నియోజకవర్గంలో పచ్చదనం మరింత పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పచ్చదనం పెంపు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు నాయకులు నాగారం బాబు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రసమయి బాలకిషన్‌కు బెజ్జంకి బీఆర్ఎస్ నేతల ఘన స్వాగతం

- అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే



**బెజ్జంకి, ఆగస్టు 8 (ప్రజావాణి):**అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ శాసనసభ్యులు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత డా. రసమయి బాలకిషన్‌కు బెజ్జంకి మండల బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.రసమయి బాలకిషన్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేస్తాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్,ఎల శేఖర్ బాబు,స్వామి, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర మహోత్సవాలు...!

- నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహణ.
- అమ్మవార్లకు ప్రత్యేక పూజలు,భజనలు,అభిషేకాలు.
- చివరి రోజు ఆలయంలో అరుదైన హోమం, పుష్పాభిషేకం ,అన్నదానం.

**//వేములవాడ// ఆగస్టు - 08 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి.నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న జాతర మహోత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.జాతరలో భాగంగా మొదటి రోజు ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.మధ్యాహ్నం మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మ




వారికి బోనాలు సమర్పించనున్నారు.అనంతరం అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వనున్నారు.రెండో రోజు సోమవారం వికాస తరంగిణి మహిళా బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తి పారాయణం,విశేష భక్తి భజన పాటలతో ఆరాధన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.మూడవ రోజు మంగళవారం ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించి,అనంతరం శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.చివరి రోజు బుధవారం ఉదయం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ఉజ్జయినీ మహకాళి అమ్మవారు,శ్రీ మహాప్రత్యంగిరా అమ్మవారు,శ్రీ భగలాముఖి అమ్మవార్లకు ఘనంగా పుష్పాభిషేకం నిర్వహించనున్నారు.అనంతరం అమ్మవార్లకు అత్యంత అరుదైన,మహిమాన్వితమైన ప్రత్యేక హోమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పర్యవేక్షిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.నాలుగు రోజుల పాటు కన్నులపండువగా నిర్వహించనున్న అమ్మవారి బోనాల జాతర మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 8, ప్రజావాణి:**తాళం వేసి ఉన్న ఇళ్లను పగటిపూట రెక్కీ చేసి,రాత్రి సమయంలో తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు, నగదును దొంగిలిస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని మంథని సీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం, రామగిరి పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ మంథని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.08-08-2026న తాళం వేసి ఉన్న ఇళ్లను పరిశీలిస్తూ నడుచుకుంటూ తిరుగుతున్న వనం రాము అనే నిందితుడిని రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్ తన సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్న సమయంలో గుర్తించారు. పోలీసులను చూసి నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు పట్టుకుని




విచారించారు.అతని ప్రవర్తనపై అనుమానం రావడంతో తనిఖీ చేయగా,అతని వద్ద ఒక బటన్ కత్తి లభించింది.నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా,తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేసేందుకు వచ్చినట్లు అంగీకరించడంతో పాటు గతంలో తాను, తన సహచరులతో కలిసి పాల్పడిన పలు దొంగతనాల వివరాలను వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, దొంగతనాలకు సంబంధించిన ఆస్తి రికవరీతో పాటు ఇతర నిందితుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.నిందితుడిని చాకచక్యంగా పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన మంథని సీఐ బి. స్వామి,రామగిరి ఎస్సై టి.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్ భార్గవ్, పోలీస్ కానిస్టేబుళ్లు డి.రమేష్,వి.అభిషేక్, బి.రాజ్‌కుమార్లను ఏసీపీ ఎం.రమేష్ అభినందించారు.

# చిల్కానగర్ డివిజన్లో 51 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు

- ఎమ్ ఎమ్ సి అధికారులతో కలిసి పర్యవేక్షించిన
- రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 8 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బన్నాల మాట ఇచ్చా పని పూర్తి చేయించి చూపించా బన్నాల ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పరుగులు పెడుతున్న చిల్కానగర్ అభివృద్ధి బన్నాల చిల్కానగర్ మార్ల మైసమ్మ ఆలయ పెద్ద మస్జిద్ చుట్టుపక్కల ప్రాంతాలలో 51 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వచ్చేవారం బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని సీసీ రోడ్డు పనులను త్వరత గతిన పూర్తి చేయాలని బోనాల పండుగకు అక్కా చెల్లెళ్ల కు బోనం ఎత్తుకొని వెళ్లే సమయాన ఎటువంటి ఇబ్బంది





కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ ని వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ ని ఆదేశించడం జరిగింది ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సహకారంతో మిగతా రోడ్లను కూడా దశలవారీగా పూర్తి చేస్తానని అన్నారు చిల్కానగర్ పెద్ద మస్జిద్ అధ్యక్షులు యూసుఫ్ భాయ్ వారి కమిటీ సభ్యులు హనీఫ్, షఫీ, ఫరీద్ మొదలగువారు ప్రవీణ్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించి నూతన మస్జిద్ నిర్మాణం పూర్తయ్యేలోపు నూతన సీసీ రోడ్డు వేయిస్తా అని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారంగా నూతన సీసీ రోడ్డు ని మస్జిద్ నిర్మాణం కంటే ముందే పూర్తి చేస్తున్నందుకు కి ధన్యవాదాలు తెలుపుతూ ప్రవీణ్ ముదిరాజ్ ని శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్ , మాస శేఖర్, ఇందునూరి రవీందర్ గౌడ్, సకినాల చందు, పెద్ద మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- నలుమాల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు జాతీయ మాల మహానాడు యువజన విభాగం.

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 8:**రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కలిగే విధంగా ప్రభుత్వం చేపట్టిన రోస్టర్ పాయింట్ల కేటాయింపును తక్షణమే తిరిగి సమీక్షించాలని జాతీయ మాల మహానాడు యువజన విభాగం సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు నలుమాల నవీన్ డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపును వెంటనే సవరించి మాల సామాజిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలని కోరారు. సిద్ధిపేట నంగునూరు మండలం నర్మెటలో శనివారం ఆయన మాట్లాడుతూ, విద్య, ఉద్యోగ రంగాల్లో మాలలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించినవని చెప్పారు. వాటి అమలులో ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం పారదర్శకమైన విధానాన్ని అనుసరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, విద్యా అవకాశాల్లో రోస్టర్ పాయింట్లకు కీలకమైన ప్రాధాన్యత ఉందని నవీన్ పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో తలెత్తే చిన్నపాటి లోపాలు ఆయా సామాజిక వర్గాల అభ్యర్థుల అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత రోస్టర్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన అవకాశాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మాల సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో ముందుకు వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపకార వేతనాలు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వసతి వంటి




సౌకర్యాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం న్యాయబద్ధంగా అమలు అయ్యేలా సంబంధిత శాఖలు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.మాల సామాజిక వర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నలుమాల నవీన్ డిమాండ్ చేశారు. మాలల ఆర్థిక, విద్యా, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఆ ప్రణాళిక అమలుకు అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. మాల సామాజిక వర్గ అభివృద్ధి కోసం మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ 750 కోట్ల బడ్జెట్ నిధులు కేటాయిస్తామని చేవెళ్ల డిక్లరేషన్ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సాక్షిగా ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను ప్రకటనలకే పరిమితం చేయకుండా, వాటికి కార్యరూపం కల్పించి మాలల అభివృద్ధికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు.మాల సామాజిక వర్గం ఎదుర్కొంటు న్న విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక సమస్యలను గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని కోరారు. మాలల అభివృద్ధికి కేటాయించే నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రోస్టర్ పాయింట్ల అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సంబంధిత వర్గాలతో చర్చించాలని కోరారు. వెంటనే న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. మాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు కాపాడే విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయకూడదని కోరారు. రోస్టర్ పాయింట్లను సవరించడం, విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం చేయడం, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని నలుమాల నవీన్ డిమాండ్ చేశారు.

# సేవకు దక్కిన గౌరవం 'దళిత రత్న' హెచ్. వెంకటేష్‌కు మహబూబాబాద్‌లో ఘన సన్మానం!

- గ్రామీణ వైద్యుడికి దక్కిన అరుదైన పురస్కారం.
- అయోధ్య గ్రామానికి గర్వకారణంగా నిలిచిన వెంకటేష్.
- ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో పండుగలా సాగిన సన్మాన కార్యక్రమం.

**కేసముద్రం ఆగస్టు 08,ప్రజావాణి.:**పల్లె ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించే ఒక సాదాసీదా గ్రామీణ వైద్యుడి సేవా దృక్పథం, రాష్ట్ర స్థాయి అత్యున్నత పురస్కారానికి దారితీసింది. మహబూబాబాద్ జిల్లా అయోధ్య గ్రామానికి చెందిన ప్రముఖ గ్రామీణ వైద్యులు, టీఎంహెచ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్. వెంకటేష్ ఇటీవల ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డును అందుకొని జిల్లా కీర్తిని దశదిశలా చాటారు. ఈ అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకుని, మహబూబాబాద్ పట్టణంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆయనకు పండుగ వాతావరణంలో ఘన సన్మానం జరిగింది.

రవీంద్రభారతి వేదికగా లభించిన గుర్తింపు:

హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన



బాబు జగ్జీవన్ రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల వేదికపై వెంకటేష్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు దక్కడం వెనుక తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కృషి, సహకారం ఎంతో ఉందని, ఉత్సవ కమిటీ చైర్మన్ల చేతుల మీదుగా ఈ గౌరవం అందడం హర్షణీయమని సంఘం సభ్యులు కొనియాడారు.వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీంద్ర చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వెంకటేష్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వీట్లు తినిపించి అభినందనలు కురిపించారు.ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో లాభాపేక్ష లేకుండా, సేవా భావంతో ప్రజల ప్రాణాలు కాపాడే ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఖచ్చితంగా గుర్తిస్తుంది అనడానికి వెంకటేష్‌కు వచ్చిన 'దళిత రత్న' అవార్డే నిదర్శనం అని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ ఘన సన్మానంతో ఉద్వేగానికి లోనైన అవార్డు గ్రహీత హెచ్. వెంకటేష్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించిన ప్రభుత్వానికి, తనకు అండగా నిలిచిన టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ కి, జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.ఈ ఆనందోత్సాహాల వేడుకలో మహబూబాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తప్పెట్ల గిరిబాబులతో పాటు జిల్లా కమిటీ ప్రతినిధులు నజీరుద్దీన్, జాఫర్ ఖాన్, ఏకాంతం, పురుషోత్తం, మరిపెడ రాజు పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పూర్ణచందర్ రావు, వీరబాబు, యాకయ్య, పాషా, వెంకన్న, తిరుపతయ్య, శ్రీనివాసు, భీముడు, సుధాకర్, రాజు, దేశగాని కృష్ణ, సైదులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై వెంకటేష్‌ను అభినందనలతో ముంచెత్తారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం: బొమ్మెర నరేందర్

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేందర్ నియామకం



**చెన్నారావుపేట ఆగస్టు 8 ప్రజావాణి:** మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు బొమ్మెర నరేందర్‌కు వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు దక్కాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలు, డీసీసీ అధ్యక్షుడు ఆయూబ్ సూచనల మేరకు ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు చిలివేరు శ్రీనివాస్ మంగళవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆయూబ్, మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్లతో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులకు నరేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తానని, పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య, నర్సయ్య, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సంపద సృష్టించే స్థాయికి ఎదగాలి

- మహిళలకు అండగా ఉంటా
- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి భరోసా





**అనంత పురం బ్యూరో ఆగస్టు 08 మన ప్రజా వాణి :**అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్ లో శ్రీనిధి ఉమెన్స్ ఎక్స్‌పో నిర్వాహకుల ఆహ్వానం మేరకు మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి హాజరై, స్టాల్స్‌ను సందర్శించి, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బల్లా పల్లవి మాట్లాడుతూ మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది, కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళలు కేవలం సంపదను వినియోగించేవారిగా కాదు... సంపదను సృష్టించే శక్తిగా ఎదగాలని పేర్కొన్నారు.ప్రతి మహిళలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభను, వ్యాపార స్ఫూర్తిని ప్రోత్సహించడమే నిజమైన మహిళా సాధికారత అని ఆమె స్పష్టం చేశారు. మహిళలకు ఏ విధమైన సహాయ,సహకారం అవసరమైనా తన వంతు అండగా నిలుస్తానని బల్లా పల్లవి తెలియజేశారు. అలాగే భవిష్యత్‌లో మహిళల కోసం ఎక్స్‌పో నిర్వహించేందుకు హాల్ అవసరమైతే తప్పకుండా ఏర్పాటు చేస్తామని బల్లా పల్లవి తెలిపారు.ు

# బెజ్జంకి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

- ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి

**బెజ్జంకి, ఆగస్టు 8 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియు ఎఫ్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సీనియర్ ఉద్యమకారుడు చింతకింది శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.అధ్యక్షుడిగా మ్యాకల శ్రీకాంత్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా ముక్కిస తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంఘం రూపేష్, అధికార ప్రతినిధిగా జేరిపోతుల మధు, ప్రధాన కార్యదర్శిగా పెంటమీది శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బండి రమేష్, కోశాధికారిగా అన్నాజీ బాలాచారి ఎన్నికయ్యారు.న్యాయ



సలహాదారుగా కచ్చు సంపత్, ప్రచార కార్యదర్శిగా పులి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బిగుళ్ళ దుర్గా సుదర్శన్, యూత్ ప్రెసిడెంట్‌గా పొట్లపల్లి శివకృష్ణ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా బోనగిరి రూపేష్, చెరుకూరి నరసయ్య, కనగండ్ల రాజేశం, కొరివి తిరుపతి, అన్నాడి తిరుపతిరెడ్డి, బొనగం లక్ష్మీనారాయణ, కొంకటి సంపత్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా రేవోజు రాజయ్య, ఎండి బాబు మియా, ధూమాల మహేష్, సోమరాంరెడ్డి, నిషాని కొమరయ్య, సంఘం మధు, చెప్యాల మహేందర్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, పీచు చంద్రారెడ్డి, రెడ్డవేణి తిరుపతి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాడిచెట్టు భూమయ్య, బుర్ర సురేష్ కుమార్, రావుల రాజు, చంద్రమౌళి, రామంచ సంజీవ్ తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# హనుమాన్ టెంపుల్‌లో నూతన రూమ్ నిర్మాణం

- దాతలు ముందుకు రావాలని భక్తుల కోరిక





**జమ్మికుంట ఆగస్టు 8( ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ హనుమాన్ టెంపుల్ లో భక్తుల సౌకర్యార్థం కొత్త రూమ్ నిర్మాణంచేపడుతున్నారుఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం జరిగే సామూహిక గణేష్ నవరాత్రులు దుర్గామాత నవరాత్రుల వేడుకల సమయంలో భక్తులకు పూజా సామాగ్రి నిల్వకు స్థలం సరిపోవడం లేదుఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో నూతన రూమ్ కట్టే పనులు ప్రారంభించారుఈ నిర్మాణ పనులతో పాటు ఆలయ అభివృద్ధి కొరకు కూడా నిధులు అవసరం ఉన్నాయి కావున దాతలుభక్తులు స్థానికులు ముందుకు వచ్చి గుడి అభివృద్ధికి విరాళాలు అందించాలని గణేష్ నగర్ భక్తులు కోరుకుంటున్నారు

# టీపీసీసీ మీడియా & పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా ఎంపీ చామల నియామకం...

- ఎంపీ చామలను కలిసిన పోత్నక్ ప్రమోద్.

**ఆగస్టు 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:**టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని శనివారం రోజు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసుబ శ్రీనివాసరావు , పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ , యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి , చామల యువసేన సభ్యుడు మహమ్మద్ అతహర్ , రాచమల్ల రమేష్. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్ మెంట్ చైర్మన్ గా భువనగిరి ఎంపీ చామలని నియమించడం పట్ల ప్రమోద్ కుమార్ వర్షం వ్యక్తం చేశారు. ఎంపీకి కీలక బాధ్యతలను అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ రాష్ట్రంలో



అత్యంత కీలకమైన మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ విభాగ బాధ్యతలను గుర్తింపు పొందిన నాయకుడు చామల కిరణ్ కుమార్కి అప్పగించడం గొప్ప విషయమన్నారు. ఆయన ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి తీసుకు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి రావాల్సిన కేంద్ర నిధులు రాబట్టడంలో ఎంపీ చామల ఎల్లప్పుడు ముందుంటున్నారని కొనియాడారు. ఆయన సేవలతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. ఆనాడు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు చామలకిరణ్



పిసిసి ఉపాధ్యక్షుడిగా ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేశారు. లాఠీ దెబ్బలు కూడా లెక్క చేయకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేసిన వ్యక్తి చామల కిరణ్ అని ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎంపీకి ఇంతటి ప్రాధాన్యత కలిగిన పదవిని కట్టబెట్టిన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి , అగ్ర నేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి , పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రమోద్ కుమార్.

# బోనాల హాస్టల్లో విద్యార్థులకు హరిగోసలు

- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం.
- తక్షణమే చర్యలు తీసుకోవాలి
- బిఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్





**సిరిసిల్ల, ప్రజావాణి** బోనాల హాస్టల్‌లో విద్యార్థులు హరిగోసలు పడుతున్నారని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై బిఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ.... విద్యార్థులకు అందిస్తున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని, వాష్‌రూమ్‌లు అధ్వానంగా ఉండటంతోపాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారని తెలిపారు.తల్లిదండ్రులతో కలిసి హాస్టల్‌ను పరిశీలించిన రవి గౌడ్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే టీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం

- ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం కూనవరంలో బంద్ ప్రశాంతం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 8** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం:మండలంలోని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమం శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఆదివాసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు బంద్ నిర్వహించారు.ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పీటీసీ గుజ్జా విజయ,వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దయిన జీఓ నంబర్ 3ను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ కోసం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులను అడ్డుపెట్టుకుని ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న సవతి తల్లి ప్రేమను నమ్మే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆదివాసీల




హక్కులను పటిష్టంగా అమలు చేయాలని, భావితరాల భవిష్యత్తు కోసం ఏజెన్సీ ప్రాంత చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

థింసా నృత్యాలతో గిన్నిస్ రికార్డులు సాధించిన ఘనత ఆదివాసీ బిడ్డలదేనని, అలాంటి ఆదివాసీ యువత భవిష్యత్తును కాపాడే చట్టాలు, జీఓలు మాత్రం ఎందుకు అమలుకు నోచుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరించి వారి హక్కులను పరిరక్షించాలని కోరారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ధర్మేంద్ర కు వినతి పత్రం అందజేశారు.అంతే కాకుండా బురద గూడెం, కూటూరు, రేపాక, కొండాయిగూడెం, దూగుట్ట, నర్సింగపేట గ్రామాల్లో బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాబు బొర్రయ్య, తెల్లం తమ్మయ్య, పాయం






సీతారామయ్య,కరక రాజకుమార్, వెట్టి వినోద్, సున్నం అభిరామ్, మడకం పూర్ణయ్య, ఉయిక కన్నయ్య, లక్ష్మయ్య, మడకం సత్యనారాయణ,పాయం సత్యనారాయణ, కారం జయసుధ, అమ్మాజీ, నాగమణి, కారం కన్నారావు, సోడె ముత్తయ్య, విజయ్, బొగ్గరామారావు, గుండం బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు పిచికారి చేయించిన సర్పంచ్ లక్ష్మి శంకర్ నాయక్.



**నస్రుల్లాబాద్ ఆగస్టు 8 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో ఎక్స్ రోడ్ వద్ద శనివారము అన్ని వీధులలో గడ్డి మందు పిచికారి చేయించారు గడ్డి మందు పిచికారి చేయడం వలన అవసరమైన కలుపు మొక్కలు పెరగకుండా నిరోధించవచ్చుని. ద్వారా దోమల బెడద నుంచి గ్రామాన్ని కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలిపారు 100% స్వచ్ఛ గ్రామంగా తన గ్రామాన్ని తీర్చిదించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి శంకర్ నాయక్. వార్డ్ సభ్యులు పాలకవర్గ సిబ్బంది, స్థానికులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం

- గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్





**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 08. (మన సమంత ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలోని చంద్రు గూడెం నిరుపేద కుటుంబానికి చెందిన, అరకాల యాకయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తధానంతరం వారి కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ గుండె ధైర్యాన్ని ఇచ్చి, 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారితో పాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, హెచ్ శివ, దోమ ఉపేందర్, ఎండి. రహీం, యువ నాయకులు దోమ సతీష్, బందెల అనిల్, మగ్గిడి గురు ప్రసాద్, దోమ రామ్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# టీ వై జె ఎఫ్ ఆందోల్ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాకూరి సుకుమార్ రాజీనామా



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 08 (జోగిపేట్ )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆందోల్ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాకూరి సుకుమార్ తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.సంస్థ అభివృద్ధి కోసం ఇంతకాలం తనకు సహకరించిన పాతికేయ మిత్రులకు అందరికీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.రాజీనామా లేఖను జిల్లా ,రాష్ట్ర నాయకత్వానికి రాజీనామా లేఖను అందిస్తున్నానన్నారు.

# జర్నలిస్టు మోహన్ బాబు కుటుంబానికి టీయూడబ్ల్యూజే నేతల పరామర్శ

- మోహన్ బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు
- ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తాం: టీయూడబ్ల్యూజే నేతలు



**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 07(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లికి చెందిన జర్నలిస్టు కనుగుంట మోహన్ బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్, జిల్లా కార్యదర్శి బాలాజీ, నవనాథపురం అధ్యక్షుడు సుంకరి గంగామోహన్, గౌరవ అధ్యక్షుడు సాత్‌పుతే శ్రీనివాస్ శనివారం మోహన్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మోహన్ బాబు మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మోహన్ బాబు కుటుంబానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని నేతలు తెలిపారు. జర్నలిస్టులు వార్తా సేకరణతో పాటు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ కార్యదర్శి మ్యాకల దినేష్, జర్నలిస్టులు గోజురు మహిపాల్, వినోద్, వెంకటేశ్వర్ గుప్తా, ఘటడి అరుణ్, చిరంజీవి, నితీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ కోయ్‌తోర్ పండుమ్‌ను విజయవంతం చేయాలి ఆదివాసీ అఖిలపక్షం పిలుపు



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, మండలం ఆగస్టు 8:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలంలో ఆగస్టు 9న జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కూనవరం మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఆదివాసీ గిరిజనులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివాసీ అఖిలపక్షం నాయకులు బాబు బొర్రయ్య పిలుపునిచ్చారు.ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసీలను మూలవాసులుగా గుర్తించి, వారి ప్రత్యేకతను, హక్కులను, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.ఆదివాసీలు తరతరాలుగా అడవులను, ప్రకృతి సంపదను కాపాడుతూ తమ ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతి, జీవన విధానాలను పరిరక్షించుకుంటూ వస్తున్నారని నాయకులు తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీపై ఉందన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామం నుంచి ఆదివాసీ మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోయ్‌తోర్ పండుమ్‌ను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదివాసీ అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు.ఆదివాసీ ఐక్యతను చాటుతూ ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న కరక రాజ్ కుమార్ వెట్టి వినోద్ మడకం పూర్ణయ్య పాయం సత్యనారాయణ తమ్మయ్య వుయిక కన్నయ్య నాగమణి అమ్మాజీ జయసుధ సోడే ముత్తయ్య కారం కన్నారావు జోడే రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు ప్రజానీకానికి బీర్ల ఫౌండేషన్ చేయూత...

- ప్రజాసేవే పరమావధిగా... ఆపదలో అండగా బీర్ల అనిత.
- మీ జీవితాలకు ఆశలు భరోసాలు కల్పిస్తుంది బీర్ల ఫౌండేషన్.
- బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత.








**ఆగస్టు 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆదాబ్ హైదరాబాద్ ప్రత్యేక కథనం.. ఆలేరు నియోజకవర్గ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ , ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ , నిరు పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ సేవా కార్యక్రమాలను కొన సాగిస్తున్న బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కథనం..మన ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సతీమణిగా , బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బీర్ల అనిత ప్రజా సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. బీర్ల అయిలయ్య చేపడు తున్న ప్రజా సేవా కార్య క్రమాలకు తోడుగా నిలుస్తూ , నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో నేనున్నా నంటూ భరోసా కల్పిస్తున్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా..ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడ నీరుపేద కుటుంబం ఆపద లో ఉందని తెలిసినా స్పందిస్తూ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం తో పాటు ,వారి కుటుంబానికి తక్షణ అవసరంగా ఉండేలా క్వింటాల్ బియ్యం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత ఆర్థిక ఇబ్బందులతో తమ ఆడ బిడ్డల వివాహాలను నిర్వహించలేని నిరుపేద కుటుంబాలకు బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు.పేద కుటుంబాల ఆడ బిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక కానుకలు అందిస్తూ , వారి కుటుంబాల్లో సంతోషం నింపుతున్నారు. ఒక కుటుంబానికి వివాహం అనేది జీవితంలో ముఖ్య మైన ఘట్టమని గుర్తించి , ఆ సమయంలో అండగా నిలవడం ద్వారా తన సేవాభావాన్ని చాటు తున్నారు.

ఉచిత అంబులెన్స్ సేవలు...

ఆపదలో ప్రాణరక్షకంగా అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్స్ అవసరమైన వారికి సహాయం అందిస్తూ , అనేక కుటుంబాలకు ప్రాణ రక్షణలో కీలకంగా నిలుస్తున్నారు. ఉన్నత విద్యకు చేయూత పేదరికం కారణంగా ఉన్నత చదువులు కొన సాగించలేని విద్యార్థులకు సైతం బీర్ల అనిత అండగా నిలుస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమయ్యే పరిస్థితి రాకుండా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహాన్ని అంది స్తున్నారు. ప్రజల కష్టమే.. తన బాధ్యతగా బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల అనిత , ప్రజల అవసరాలకు అను గుణంగా స్పందిస్తూ ముందుకు సాగు తున్నారు. అనారోగ్యం , ఆర్థిక ఇబ్బందులు , కుటుంబంలో విషాదం , విద్య , వివాహం వంటి సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను విస్తరిస్తున్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా , ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ఉండాలి..అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించాలి అనే భావనతో బీర్ల ఫౌండేషన్ సేవలను ముందుకు తీసు కెళ్తున్నారు.

సేవా స్ఫూర్తికి ప్రతిరూపంగా..బీర్ల అనిత చేపడుతున్న సేవా కార్యక్రమాలు కేవలం సహాయం అందించడానికే పరిమితం కాకుండా , ఆపదలో ఉన్న కుటుంబాలకు మానసిక ధైర్యాన్ని , నిరుపేదలకు భరోసాను , విద్యార్థుల భవిష్యత్తు పై నమ్మకాన్ని కల్పించేలా కొనసాగు తున్నాయి. బీర్ల అయిలయ్య ప్రజా సేవా కార్యక్రమాలకు తోడుగా నిలుస్తూ , బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా తన బాధ్య తను సమర్థవంతంగా నిర్వహిస్తూ "ప్రజల కోసం..ప్రజల మధ్యనే" అనే సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్న బీర్ల అనితకు ఆలేరు నియోజకవర్గ ప్రజలందరి తరపు నుండి జన్మదిన శుభాకాంక్షలు వెల్లు వెత్తుతున్నాయి. బీర్ల అనిత జన్మదినం సందర్భంగా ఆమెకు ఆయురారోగ్యాలు , సుఖ సంతోషాలు కలగాలని , మరింత కాలం ప్రజలకు సేవ చేసే శక్తిని ఆ భగ వంతుడు ప్రసాదించాలని ఆకాంక్షిద్దాం.

# తెలంగాణ సంస్కృతిని చాటిన ఎల్కతుర్తి సెయింట్ థామస్ విద్యార్థులు



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన విద్యార్థులు తలపై అందంగా అలంకరించిన బోనాలను ఎత్తుకొని ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు.బోనాల పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థులు సంప్రదాయ పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, బోనాల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కురి కార్తీక్ రావు మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు మన సంస్కృతి, పండుగలు, ఆచారాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.పిల్లలు చిన్ననాటి నుంచే మన తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని తెలుసుకొని, భవిష్యత్ తరాలకు అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు.బోనాల వేడుకల ద్వారా విద్యార్థుల్లో ఆనందంతో పాటు మన సంప్రదాయాలపై అవగాహన పెరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మద్రి అశోక్,వైస్ ప్రిన్సిపల్ లింగంమొగిలి సరితతో పాటు లావణ్య, ఆశా బేగం,రమేష్,కృష్ణ, సురేష్, లలిత, సుమలత, కావ్య, గీత,కవిత,కళ్యాణి, రక్షణ,స్వప్న,రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసులకు భాష, జీవన విధానాన్ని రక్షించాలి?
- గిరిజనులు భూముల కోసము ఏర్పాటు చేసిన
- 1 /70 చట్టాన్నీ అమలు చేయాలి ..
- గిరిజనులు భూములను గిరిజనేతరులు .ఆక్రమణకు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- సిపిఐ ఎంఎల్ జన శక్తి రాష్ట్ర నేత కోనేరు రమేష్ అన్నారు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఉద్యమాలకు పుట్టినిల్లు ఉద్దాన గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసము ఉద్యమం జరిగింది. నక్సల్ బరి గిరిజన రైతాంగ పోరాటములో గిరిజన నాయకులు కోరన్న, మంగన్న ప్రాణాలను వదిలారు.అయినా గిరిజనులకు న్యాయం జరగకుండా పాలకులు చేశారని జనశక్తి నేత కోనేరు రమేష్ అన్నారు.అంతేకాకుండా గిరిజనలకు అన్యాయము చేయకుండా ఇప్పటికి పాలకులు అన్యాయం చేస్తున్నారని పలువురువిప్లవ నేతలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ గిరిజన సంఘాలు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.ఆదివాసులకు సమాజంలో వారికి తగిన గుర్తింపు తెచ్చేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందనీ కోనేరు రమేష్ గుర్తు చేశారు. చరిత్ర నేపథ్యాన్ని పరిశీలిస్తే డిసెంబర్ 1994లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆగస్టు 9ని అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందనీ తెలిపారు. 1982లో ఆగస్టు 9నే ఐక్యరాజ్యసమితి వర్కింగ్ గ్రూప్ ఆన్ ఇండిజెనస్ పాపులేషన్స్ మొదటి సమావేశం జరిగిందనీ చెప్పారు.. దీనిని గుర్తుగా ఈ తేదీని ఎంపిక చేశారు.ప్రాముఖ్యత మరియు ఉద్దేశ్యం హక్కుల పరిరక్షణ: ఆదివాసీల భూములు, అడవి సంపద మరియు ప్రాథమిక హక్కులకు భద్రత కల్పించడం.పర్వతాలు, ప్రకృతి సంరక్షణ: ప్రకృతిని, అడవులను కాపాడటంలో ఆదివాసీల పాత్ర చాలా గొప్పది. వారి సాంప్రదాయ జ్ఞానాన్ని గౌరవించడం. సమస్యల గుర్తింపు: పేదరికం, విద్య, వైద్యం లేమి మరియు వివక్ష వంటి సవాళ్లను ఎదుర్కొంటున్న ఆదివాసీ వర్గాలకు ప్రపంచం దృష్టిని ఆకర్షించడం.ఈ సంబరాల ద్వారా గిరిజన సంస్కృతుల వైవిధ్యాన్ని కాపాడుకుంటూ, సమాజంలో అందరూ సమానంగా మనుగడ సాగించేలా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.

# పీ ఎం శ్రీ పాఠశాల,సి.ఓ.ఈ లో పేరెంట్స్ కమిటీ ఎన్నిక,..

- పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరం,..
- కళాశాల, ప్రిన్సిపల్, మందుల.అన్వేష్






**పాల్వంచ, ఆగస్టు 8 (ప్రజావాణి):**పాల్వంచలోని పీఎం శ్రీ పాఠశాల సి.ఓ.ఈలో శనివారం పేరెంట్స్ మీటింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అన్వేష్ అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపల్ రమణ కుమార్ సమక్షంలో ఈ సమావేశం జరిగింది. సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అన్వేష్ మరియు తల్లిదండ్రుల సమక్షంలో పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పేరెంట్స్ కమిటీ వివరాలు:అధ్యక్షులు: కొప్పుల రాము ఉపాధ్యక్షులు: స్వర్ణలత కళాశాల సెక్రటరీ: భూక్యా రాంబాబు ట్రెజరర్: కొండకుమారి స్కూల్ కోఆర్డినేటర్: రామచంద్రరావు వీరితో పాటు మరో 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అన్వేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన పేరెంట్స్ కమిటీ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులను కళాశాల ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మందుల అన్వేష్, వైస్ ప్రిన్సిపల్ రమణ కుమార్, కళాశాల ఉపాధ్యాయులు, మంగ్య , రవి , నాగేంద్ర బాబు,సుదీర్, నవీన్, అరుణ్, ఉపాధ్యాయులు మరియు కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది మరియు నూతనంగా ఎన్నికైన పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- శీలం అశోక్ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

**జమ్మికుంట ఆగస్టు 8 (ప్రజావాణి)**కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలంఅశోక్.పిలుపునిచ్చారుశనివారం రోజున కరపత్రాన్ని ఆవిష్కరించి పంపిణీ చేశారుఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూఅఖిల భారత కిసాన్ సభ (ఏ ఐ కె ఎస్) అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐఏ డబ్ల్యూ యు) సిఐటియు అఖిలభారత పిలుపుమేరకు నాటి భారత క్విట్ ఇండియా స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమంలో వేలాదిగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు జైల్ భరో కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారుఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమా



లు నిర్వహిస్తున్నట్లు తెలిపారుజమ్మికుంట పట్టనంలోఆగస్టు 10 జైల్ భరో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు కార్మికులు కర్షకులు కూలీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారుకేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు వ్యతిరేకంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందని విమర్శించారుఈ లేబర్ కోడ్స్ అమలైతే ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటల పనిదినం అమలయ్యే ప్రమాదం ఉందని కనీస వేతనాల హక్కు బలహీనపడుతుందని స్కీం వర్కర్లకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కూడా హరించబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు అందువల్ల నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారురైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి కొనసాగించాలని కార్పొరేట్ అనుకూల విధానాలను చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారుఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి మరియు రైతు నాయకులు సిరికొండ పోచయ్య సిరికొండ మధునయ్య మారపల్లి కిరణ్ సల్ల సంపత్ జై మల్లేష్ పి రాజేందర్ జి రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లిలో విదేశీ ప్రతినిధుల బృందం పర్యటన...

- తెలుగు సంస్కృతి సంప్రదాయాలు సూపర్.
- హర్షం వ్యక్తం చేసిన విదేశీ ప్రతినిధుల బృందం.

**ఆగస్టు 08 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పైలెట్ ప్రాజెక్టుగా 'ఎక్స్పీరియన్స్ పోచంపల్లి' కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో రేష్మి ఠాకూర్ , మిస్ ఆసియా , మల్టీ నేషనల్ కంపెనీల ఉన్నత స్థాయి అధికారులు , ఫ్రాన్స్ క్యాన్సులేట్ ప్రతి నిధులు , వివిధ సాంఘిక మాధ్యమాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా ముందుగా పోచంపల్లి గ్రామంలోని టూరిజం పార్క్ నందు సందర్శకు లను సాంప్రదాయ బద్ధంగా ఇక్కత్ దారం మాలలతో , తిలక ధారణ తో స్వాగతం పలకడం జరిగింది. తదుపరి వారిని బృందాలుగా విభజించి స్థానిక గైడ్స్ ద్వారా ఇక్కత్ వస్త్రాల చరిత్ర , ఫ్రేమ్ మగ్గాలు , గుంత మగ్గాలను పరిచయం చేస్తూ వారికి పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల తయారీ (నూలు నుండి వస్త్రాలు వరకు) గురించి వివరించడం తర్వాత నేత కార్మికుల ఇండ్లకి తీసుకెళ్లి పోచంపల్లి వస్త్రాల తయారీ విధానాన్ని వారి జీవన స్థితిగతులను వివరించడం జరిగింది. తరువాత సందర్శకులకు తెలంగాణ సాంప్రదాయ భోజనాలను ఏర్పాటు చేశారు. తర్వాత వారు శివారెడ్డి గూడెం గ్రామం లోని వ్యవసాయ క్షేత్రాలను



సందర్శించి అక్కడ వ్యవసాయ కూలీలతో ఆటపాటల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నేడు మనం పోచంపల్లి విచ్చేసిన సందర్శకులు ఈ పోచంపల్లి గ్రామ సందర్శన ఇక్కడి వస్త్రాల తయారీ విధానం ఇక్కడ భోజన విధానాలు ఇక్కడ సాంప్రదాయాలను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా తిలకిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఏ. శ్రీనివాసరావు , సహాయ సంచారకులు చేనేత,జౌళి శాఖ అధికారి , సిబ్బంది , టూరిజం కన్సల్టెన్సీ ప్రతి నిధి సాహితీ , ఎన్ఐయుఎం ప్రతినిధి నిత్య పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం , సహకార సంఘం అధ్యక్షులు భారత





లవ కుమార్ , పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ధ్రువతార పెద్ది

- పెద్ది సేవలు అమరం: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- ఎత్తిన జెండా దించకుండా.. ఉద్యమ శ్వాస వీడకుండా బతికిన మహానేత పెద్ది.
- సాగునీరు మెడికల్ కాలేజీ తెచ్చిన ప్రగతి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి.
- చెన్నారావుపేట, అమీనాబాద్ దశదిన కార్యక్రమ సంతాప సభలో కన్నీటి పర్యంతమైన మాజీ మంత్రి ఎర్రబెల్లి.
- కంటిపాపల కాచుకున్న నేతకు కన్నీటి నివాళులు

**చెన్నారావుపేట ఆగస్టు 8 ప్రజావాణి** తెలంగాణ మలిదశ ఉద్యమంలో సింహంలా గర్జించి నర్సంపేట నేలను సస్యశ్యామలం చేసిన ప్రజా సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు తెలంగాణ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో నిలిచిపోతాయి అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అత్యంత భావోద్వేగంతో కొనియాడారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రం మరియు అమీనాబాద్ గ్రామంలో నిర్వహించిన



పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కార్యక్రమ సంతాప సభలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ సాధన కోసం సాగిన అగ్ని పరీక్షలో పెద్ది వహించిన పాత్ర అపూర్వమని గులాబీ జెండా బలోపేతానికి ఆయన ప్రతిక్షణం పరితపించారని స్మరించుకున్నారు. ఎడారి లాంటి నర్సంపేట నియోజకవర్గానికి సాగునీరు తెచ్చి భవిష్యత్ తరాల చదువుల కోసం మెడికల్ కాలేజీని సాధించిన ఘనత ఒక్క పెద్ది సుదర్శన్ రెడ్డి గారికే దక్కుతుందని స్పష్టం చేశారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి అయిన పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి వరంగల్ జిల్లాకు తెలంగాణ ఉద్యమ చరిత్రకు పూడ్చలేని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ది ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ





వేలాది మందికి పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకార్థ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, చింతకింది అశోక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మురహరి రవి,పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన బాధ్యుల నియామకం: అడిసషనల్ ఎస్సై దుర్గయ్య చేతుల మీదుగా శాలువాతో ఘన సత్కారం



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 08 (జోగిపేట) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు శెట్టి అశోక్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా మరియు అందోల్ నియోజకవర్గ నూతన కమిటీ సభ్యుల నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జోగిపేట్ అడిషనల్ ఎస్సై దుర్గయ్య ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా ఎంపికైన ప్రతినిధులకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

నూతన నియామకాలు:
సంగారెడ్డి జిల్లా ముఖ్య సలహాదారు: జె. రాజు
సంగారెడ్డి జిల్లా సభ్యులు: డి. సుకుమార్, బి. బాలరాజ్
అందోల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు: ఎస్. యాదయ్య




ఈ సందర్భంగా అదనపు ఎస్సై దుర్గయ్య మాట్లాడుతూ... సమాజ హితం కోసం నిజాయితీతో కూడిన వార్తలను అందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావాలని సూచిస్తూ, నూతన బాధ్యతలు స్వీకరించిన డి. వినోద్ కుమార్ సహా నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ సెక్రటరీ టి. సంగమేశ్వర్, నేషనల్ ప్రచార కార్యదర్శి కే. సంగమేశ్వర్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, స్టేట్ సెక్రటరీ నాగేశం, స్టేట్ సహాయ కార్యదర్శి మన్నే పోచయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బస్వారాజ్ తో పాటు ఇతర సంఘ సభ్యులు పాల్గొని నూతన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# హనుమాన్ ఆలయ స్థలం లో అక్రమ షెడ్డు నిర్మాణానికి ప్రయత్నం








**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 08 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** :పుల్కల్ మండల పరిధిలోని మంతూర్, గ్రామంలో గల శ్రీ ఆంజనేయస్వామి, ఆలయానికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలం కబ్జాకు గురైందని, గ్రామం లోని వివిధ కులాల ప్రజలు ఆరోపింస్తున్నారు,అందులో రేకుల షెడ్డు నిర్మించాలని కొంతమంది మాట్లాడుకొని రాజకీయం చేస్తూ, షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. గ్రామ ప్రజలు ఎవరు ఏమి చెప్పిన వినకుండా కూడా షెడ్డు నిర్మాణంచేస్తున్నారు, మంత్రి దామోదర రాజనర్సింహ , చెప్పిన కూడా గ్రామం లోని నాయకులు అయన మాటలు పెడిచేవినా పెట్టడం సరికాదు అన్నారు.ఈ సందర్భంగా ఆయా కులాల ప్రజలు మాట్లాడుతూ,మంతూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ ఖాళీ స్థలాన్ని హనుమాన్ దేవాలయానికి వచ్చే భక్తుల కోసం, ఆలయం వద్ద వివిధ కార్యక్రమాలు చేసుకునేందుకు వంటలు వండుకునేందుకు, ఇబ్బందులు పడొద్దు అని హనుమాన్ ఆలయం కు ఖాళీ స్థలం విడిచిపెట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. గత కొన్ని ఏళ్లుగా లేని ఇబ్బంది ఇప్పుడు కొంతమందికి ఎందుకు వచ్చింది. దీన్ని రాజకీయాలు చేస్తున్నారు. కానీ ఆలయాల్లో రాజకీయాలు చేయొద్దని సూటిగా ప్రశ్నించారు. ఈ ఖాళీ స్థల విషయమై ఇటీవల.జిల్లాకలెక్టర్ కు.మరియు. (జడ్.పి.సి.ఈ.ఓ) కు .మరియు. పుల్కల్ మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసినట్టు వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులుపూర్తిస్థాయిలో విచారణ చేసి, దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని కాపాడాలనీ వారు కోరుతున్నారు.

# ఎల్లారెడ్డిపేట ఎస్సైగా ఎన్. రమేష్ గౌడ్

- ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి.



**ప్రజావాణి, ఎల్లారెడ్డిపేట్** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్గా ఎన్. రమేష్ గౌడ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన ఆయన, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ సమన్వయంతో ఎల్లారెడ్డిపేట పరిధిలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించడంతో పోలీస్ స్టేషన్ సిబ్బంది, శుభాకాంక్షలు తెలిపారు.

# పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా సర్ ప్రక్రియ.






**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, ఆగస్టు08:** పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియ 99% పూర్తైందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ,పరిగి నియోజకవర్గ సర్ ఇన్‌చార్జ్ జంగా రెడ్డి తెలిపారు.టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్,పరిగి ఎమ్మెల్యే డాక్టర్.టి. రామ్మోహన్ రెడ్డి,మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,బి ఎల్ ఎ,లు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. మిగిలిన రెండు రోజుల్లో 100% పూర్తి చేస్తామని వెల్లడిస్తూ, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లు వెంటనే ఫారాలు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇనుగుర్తి మండల..కాంగ్రెస్ నూతన అధ్యక్షునికి ఘనంగా సన్మానం..



**ప్రజావాణి,ఇనుగుర్తి:**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బైరు అశోక్ గౌడ్ కు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు ఘనంగా సన్మానించారు.చిన్న నాగారంలోని అశోక్ గౌడ్ స్వగృహానికి శనివారం వారు తరలి వెళ్లి మండల అధ్యక్షునిగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచులు నాయకులు మాట్లాడుతూ అశోక్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.అశోక్ గౌడ్ లోని కార్యదీక్షత, నాయకత్వ లక్షణాలు అందరిని కలుపుకుపోయే వ్యక్తిత్వాన్ని పార్టీ సమగ్రంగా గుర్తించి సముచిత స్థానం కల్పించిందన్నారు. ప్రతిభ, కష్టించే తత్వానికి ఏది అడ్డు కాదని కాంగ్రెస్ పార్టీ అశోక్ నియామకం ద్వారా మరోసారి నిరూపించిందని తెలిపారు.అనంతరం అశోక్ గౌడ్ మాట్లాడుతూ పార్టీకి వెన్నెముక కార్యకర్తలు స్థానిక నాయకులేనని అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీ అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ చేరవేసి పార్టీ పట్ల ఆకర్షితులను చేద్దామన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు నరేష్,మీటు నాయక్,కళావతి శ్రీనివాస్ రెడ్డి, సుజాత యాకయ్య, రేణుక నరేష్,చిన్ని వెంకన్న,లక్ష్మీ వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు కాలేరు శివాజీ,మలిశెట్టి శ్యామ్, వీరన్న,రాజు, శ్రీను,బద్రు,జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి,.

- ఆదివాసీ ఐక్య వేదిక సంఘాల నాయకులు,..
- కుంజ. ధర్మ , కుంజ. సంతోష్



**భద్రాచలం, ఆగస్టు 8 (ప్రజావాణి):** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ ఐక్య వేదిక సంఘాల నాయకులు కుంజ ధర్మా, కుంజ.సంతోష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణం సమావేశంలో ఆదివాసి నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల్లో ఆదివాసీ యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - నర్సాపూర్ ఎస్.హెచ్.ఓ. రంజిత్ కుమార్ విజ్ఞప్తి



**నర్సాపూర్, 08-ఆగస్టు ప్రజా వాణి** నర్సాపూర్ పరిధిలోగత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ ఎస్.హెచ్.ఓ శ్రీ రంజిత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ప్రజలు పాటించాల్సిన సూచనలు:అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దు: భారీ వర్షం, ఉరుములు, మెరుపులు ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండాలి.రహదారులపై జాగ్రత్త: నీట మునిగిన రోడ్లు, బ్రిడ్జిలు, లోతట్టు ప్రాంతాల్లో వాహనాలు నడపవద్దు. వేగంగా నడపడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కరెంట్ ప్రమాదాలు: తెగిన కరెంట్ వైర్లు, కరెంట్ స్తంభాలు, ఓపెన్ మ్యాన్‌హోల్స్ వద్దకు వెళ్లవద్దు.చెట్ల కింద ఆశ్రయం వద్దు: ఉరుములు, బలమైన గాలుల సమయంలో చెట్ల కింద, అస్థిరమైన కట్టడాల కింద నిలబడవద్దు.చెరువులు, కాలువల వద్దకు వెళ్లవద్దు: పిల్లలు చెరువులు, వాగుల వద్ద ఆడుకోవడానికి అనుమతించవద్దు.అత్యవసర సహాయం: ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 100, 112 లేదా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి.పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెవెన్యూ మరియు మున్సిపల్ శాఖలతో సమన్వయంతో సహాయక చర్యలు చేపడతాము.ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. అధికారులు ఇచ్చే సూచనలు పాటించి సురక్షితంగా ఉండాలని కోరుతున్నాను.

# తాండూర్‌లో పోలీసుల దిగ్బంధ తనిఖీలు 68 వాహనాలు, 56 మద్యం సీసాలు జప్తు





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, ఆగస్టు 08:**నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య పర్యవేక్షణలో టౌన్ సీఐ పరమేశ్వర్,కరణ్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి,డివిజన్ పోలీసు సిబ్బంది,ఏఆర్ బలగాలు శనివారం తెల్లవారుజామున మాణిక్ నగర్, మున్సిపల్ క్వార్టర్స్ ప్రాంతాల్లో దిగ్బంధ తనిఖీలు(కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు. 'పాపిలాన్' పరికరంతో అనుమానితుల వివరాలను సేకరించి, ఇద్దరిని అదుపులోకి తీసుకోవడంతో పాటు సరైన పత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు,అక్రమంగా నిల్వ ఉంచిన 56 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు,స్వాధీనం చేసుకున్న వాహనాల పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని,ప్రజలు అనుమానాస్పద సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని డీఎస్పీ యాదయ్య తెలిపారు.

# ప్రజా అవసరమే లక్ష్యం.. సొంత నిధులతో అభివృద్ధి బాట!

- 200 మీటర్ల సీసీ రోడ్డుకు శ్రీకారం..
- కాట దంపతుల చేతుల మీదుగా ప్రారంభం
- సేవా దృక్పథానికి ప్రశంసలు.. లావణ్య శశిధర్ రెడ్డి దంపతులను అభినందించిన కాట దంపతులు





**అమీన్పూర్, ఆగస్టు8 (ప్రజావాణి):** బీరంగూడ డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన 200 మీటర్ల సీసీ రోడ్డును పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దంపతులు ప్రారంభించారు.బీరంగూడలోని ఎస్ఎల్ఎన్ హోమ్స్ నుంచి నల్లూరి హైట్స్ అపార్ట్‌మెంట్స్ వరకు నిర్మించిన ఈ రహదారిని శనివారం ప్రారంభించారు. అనంతరం శశిధర్ రెడ్డి దంపతులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కాట దంపతులు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో రహదారి నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో లావణ్య శశిధర్ రెడ్డి చేస్తున్న సేవలను వారు ప్రశంసించారు.సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు తొలగనున్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సేవాభావంతో ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కురుబలు తమ హక్కులు సాధించుకోవడానికి పోరాటం చేయాలి

- వచ్చే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కురుబ ల కు రాజకీయ పార్టీలు అధిక సీట్లు ఇవ్వాలి
- కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె మల్లికార్జున, దొనస్వామి , రిటైర్డ్ జడ్జ క్రిష్టప్ప





**అనంత పురం బ్యూరో ఆగస్టు 08 ప్రజా వాణి** అనంతపురం నగర సమీపంలో ఉన్న శ్రీ భక్త కనకదాస కళ్యాణ మండపం నందు (గుత్తిరోడ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుబ, కురుమ సంఘం జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె. మల్లికార్జున వారి చేతుల మీదుగా కమిటీ సభ్యులను అధికారికంగా ప్రకటించారు నూతనంగా నియమితులైన అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు వివరాలు ఇలా ఉన్నాయి.అనంతపురం జిల్లా అధ్యక్షులు : కురుబ దొనస్వామి..ప్రధాన కార్యదర్శి:బులగొండ మనోహర్ ఉపాధ్యక్షులు : పట్నం పణింద్ర, బ్యాల్ల శివప్రసాద్, బెళుగురి ఈశ్వరయ్య
కార్యదర్శి:.మైలవరం సుధాకర్ కోశాధికారి :బుల్లె ఈశ్వరయ్య
కురుబ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ బిల్లే మంజునాథ..కురుబ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి: గుండ్లమడుగు రవి ...మహిళా జిల్లా అధ్యక్షులు: కురువ విజయలక్ష్మిమల్లికార్జున (అడ్వకేట్)జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు:పేట భాను ప్రకాష్లికురుబ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు: బండి బాలు
ఉపాధ్యక్షులు : మల్లెల బాలకృష్ణ, పట్నం భార్గవ్
ప్రధాన కార్యదర్శి: చిరుతల ఆనంద్,కార్యదర్శి:జోగి ప్రతాప్, ఆవుల రామచంద్ర, కురుబ మైలారి
అధికార ప్రతినిధి: బ్యాల్ల లక్ష్మీనారాయణ .రాప్తాడు నియోజకవర్గం యువత అధ్యక్షులు జానగొండ శివ దత్త కుమార్ ఉపాధ్యక్షులు: గంజి విజయ్ కుమార్
సింగనమల నియోజకవర్గం యువత అధ్యక్షులు: బండి నరేష్ .నూతనంగా నియమితులైన నియోజకవర్గం కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధి, కురుబ ,కురుమ సమాజ హక్కుల పరిరక్షణ, యువతకు మార్గదర్శనం సామాజిక సేవలో ముందుండి పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె మల్లికార్జున మాట్లాడుతూ తాను కురుబ కులంలో ఇంత స్థాయికి ఎదగడం గర్వంగా ఉందన్నారు. తాను మండల స్థాయి అధ్యక్షునిగా, సింగిల్ విండో ప్రెసిడెంట్గా, నియోజకవర్గ కన్వీనర్ గా ఎంపిక చేయడానికి ప్రధాన కారణం కురుమ కులస్తులే నని అన్నారు. ప్రస్తుతం కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నిక కావడానికి మాజీ ప్రజాప్రతినిధులు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు మద్దతు వల్లే కర్నూల్ లో నిర్వహించిన కురుబ మహాసభలో తనను కురువ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కురుబ సంఘం నేత రిటైర్డ్ జడ్జ్ క్రిష్టప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో కురుబ కులస్తుల జనాభా అధికంగా ఉందని రాయలసీమతో పాటు వివిధ జిల్లాలలో మొత్తం కలిపి ఏపీలో 25 లక్షల పైచిలుకు కురుబలు ఉన్నారని అలాంటి కులంలో పుట్టడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. అనంతపురం జిల్లాలో దాదాపు ఎనిమిది లక్షల మంది కురుబ కులస్తులు ఉన్నారని తెలిపారు. దామాషా ప్రకారం కురుబ కులస్తులకు పదవులు అందడం లేదన్నారు. మన హక్కులు సాధించుకోవడానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు గా నియమితులైన దొనస్వామి మాట్లాడుతూ కురుబలు చాలా కష్టపడతారని మంచి తెలివైనవారు ఉన్నారని ప్రస్తుతం ఉద్యోగాల్లో, వ్యాపార రంగంలో, చదువుల్లో కురుబ కులస్తులే ఎక్కువగా ఉన్నారన్నారు. ప్రభుత్వం కురుబ లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్షులు దొన స్వామి , యువజన విభాగం అధ్యక్షులు గా నియమితులైన వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, గవ్వల రామకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాంజనేయులు, మాధవ్, కురువ సంవత్సర జిల్లా అధ్యక్షులు అస్వర్త నారాయణ, కురుబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీళ్ల పాల రాజగోపాల్, తాడిపత్రి నియోజకవర్గం ఉపాధ్యక్షులు రామయ్య గారు (మాజీ సర్పంచ్) రాయదుర్గం నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు, కోటి బసవ, సింగనమల నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు పట్నం నగేష్,కళ్యాణ్ దుర్గం అధ్యక్షులు బోరంపల్లి రామాంజనేయులు, రాప్తాడు నియోజవర్గం అధ్యక్షులు బుల్లె రామాంజనేయులు, ఉరవకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మరి స్వామి ఆ జిల్లా కురబ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నేరగాళ్ల ముఠా

- బీసీలను గుండెల్లో పెట్టుకుంటున్నాం
- ప్రజల ఆశలు నిలబెట్టుకుంటూ పాలిస్తున్నాం
- కుర్చీ కోసమే జగన్ అరాచక యాత్రలు
- సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలి తీసుకుంటున్నారు
- బాధిత కుటుంబాలను కాకుండా హంతకులకు పరామర్శ



**మంగళగిరి/అమరావతి ఆగస్టు 08 మన ప్రజా వాణి** కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల నుంచి ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు శ్రమిస్తుంటే, అధికారం కోసం తన క్రిమినల్ బ్యాచ్ తో జగన్ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలిపెడుతున్న నేరగాళ్ల ముఠా వైసీపీ అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీని పునాదులతో సహా భూస్థాపితం చేయాలని ప్రజలకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పరిశ్రమలను ఆహ్వానిస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేస్తున్నారన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు ఊరికే రావని, సీఎం చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలొస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టులు నిర్మిస్తూనే.. ఒకవైపు 'రైజింగ్ రాయలసీమ', మరోవైపు ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత తెలిపారు.

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం

గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మంత్రి సవిత మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్, సంపూర్ణ మద్యపాన నిషేధం, రూ.3 వేల పెన్షన్ అంటూ ప్రజలను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. వచ్చేవారిని బెదిరించి, ఉన్న పరిశ్రమలను తరిమేసి రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందన్నారు. హత్యా రాజకీయం, విధ్వంసం, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించింది. బడుగు, బలహీన వర్గాలు, దళితులపై దౌర్జన్యాలు చేస్తూ రాష్ట్రాన్ని భూస్థాపితం చేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రానికి స్పష్టమైన రాజధాని ఉండాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మి కూటమికి సంపూర్ణ మెజారిటీ కట్టబెట్టారన్నారు. ప్రజలు ఏ ఆశతోనైతే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు.

బీసీలను గుండెల్లో పెట్టుకుంటున్నాం

బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్మోహన్ రెడ్డి వాడుకున్నారన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. నాటి మహానాయకుడు నందమూరి తారక రామారావు కాలం నుంచి నేటి లోకేష్ వరకు టీడీపీ ఎల్లప్పుడూ బలహీన వర్గాలను గుండెల్లో పెట్టుకుని ఆదుకుంటోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఈ రెండేళ్ల కూటమి సుపరిపాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం పరుగులు పెడుతోంది. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నాం.

జగన్ కు సొంత పార్టీ కార్యకర్తలే పావులు...

శవయాత్రలు, పాదయాత్రల పేరుతో జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకునేలా రెచ్చగొడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ విషయాన్ని గ్రహించి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు ఒక్కసారి ఆలోచించుకోవాలి. మీరు పాము పడగ కింద ఉన్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను వాడుకోవడం జగన్ కు అలవాటుగా మారిందన్నారు. వైసీపీ అంతర్గత విభేదాలతో జయవర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్, రాంబాబు, కడపలో జగన్ మేనమామ చేతుల్లో దస్తగిరి, మాచర్లలో పిన్నెల్లి వెంకట్రామరెడ్డి ముఠా చేతిలో చెన్నారెడ్డి బలయ్యారన్నారు. వివేకానంద రెడ్డి హత్య విషయం అందరికంటే ముందే జగన్‌కే తెలుసని వైఎస్ సునీత ఆనాడే తెలిపారన్నారు. అధికారం కోసం సొంత బాబాయినైనా, నమ్ముకున్న కార్యకర్తనైనా బలి తీసుకోవడానికి వైసీపీ వెనుకాడదని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు.

జగన్ రెడ్డి పని అయిపోయినట్లేనా...?

వైసీపీ అనేది ఒక రాజకీయ పార్టీ కాదని, అది నేరస్తుల ముఠా అని మంత్రి సవిత మండిపడ్డారు. పలాసాలో పేద గొర్రెల కాపరి, నిరుపేద కుటుంబానికి చెందిన దానయ్య యాదవ్‌ను పొట్టనబెట్టుకుంటే,ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదన్నారు. పైగా హంతకులను కలిసి భరోసా ఇస్తున్నారన్నారు. 'చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు దాటాయంటూ జగన్ అపహాస్యం చేయడం సరికాదన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబు, జోగి రమేష్ వయసెంత..మీ వయస్సు అయిపోయింది కదా... మీ పని అయిపోయినట్లేనా.. కుర్చీ ఎక్కడానికి, పదవులు అనుభవించడానికి మీ వయసులు సరిపోతాయా' అని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు అని చిన్నచూపు చూస్తూ, నిందితులను కాపాడేందుకు ప్రయత్నించడం బీసీ, బడుగు, బలహీన వర్గాల పట్ల జగన్‌కున్న అసలైన నైజానికి నిదర్శనమని బయటపడిందన్నారు. జగన్ శ్రీకాకుళం పర్యటనలో వైసీపీ నేత చింత రవి ఏకంగా విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా పోలీసుపైనే దౌర్జన్యానికి పాల్పడితే, మాజీ మంత్రి అంబటి రాంబాబు చట్టాన్ని గేలిచేస్తూ పోలీసులపై నిత్యమూ దాడికి దిగుతున్నారన్నాని మంత్రి సవిత మండిపడ్డారు.

గొడ్డలి పార్టీని భూస్థాపితం చేయండిలి

బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో ఎదగడానికి తెలుగుదేశం పార్టీయే పునాది వేసిందని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రెండేళ్లలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా సాగుతున్నాయన్నారు. వైసీపీ రెచ్చగొట్టే రాజకీయాలను బడుగు వర్గాలు తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే నేడు దేశంలోనే అత్యధికంగా పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తరలివస్తున్నాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఎక్కువగా లబ్ధి పొందేది బడుగు, బలహీన వర్గాల యువతేనని తెలిపారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే. కుల మతాలకు అతీతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ మెగా డిఎస్సీ ద్వారా వేలాది మంది బీసీ, నిరుపేద నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే, అలజడులు రేపే గొడ్డలి పార్టీ ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలని మంత్రిసవిత పిలుపునిచ్చారు.

# నిజాయితీ ఒంటరిదే కానీ... గెలుపు దానిదే!

- ఈరోజుల్లో సమాజంలో మెదలాలంటే కపట నటన అయినా రావాలి.
- లేదంటే మాటల మాయాజాలమైన తెలిసి ఉండాలి అంటున్న మన్నెం వీరేందర్ రెడ్డి.

**చెన్నారావుపేట ఆగస్టు 8 ప్రజావాణి :**నేటి సమాజంలో నీతి నిజాయితీల కంటే అబద్ధాలు ఆడంబరాలకే ఎక్కువ విలువ దక్కుతుందని మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మనుషుల నిజాయితీని కాకుండా వారి వద్ద ఉన్న ధనాన్ని, హోదాను బట్టే మాటలకు గౌరవం ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధనం, అధికారం ఉన్నవారు ఏం చెప్పిన నీతులుగా చెలామణి అవుతుండగా, సామాన్యుడు చెప్పే నిజాన్ని కూడా సమాజం చులకనగా చూస్తోంది. సమాజ మేలు కోరేవారు దారిద్ర్యంలో, నలుగురిని మోసం చేసేవారు ఆడంబరంగా జీవిస్తున్న తీరు నేటి యుగానికి అద్దం పడుతుందని,నిజం మాట్లాడే గొంతు ఎప్పుడు ఒంటరిగానే పోరాడాల్సి వస్తుందని,అబద్ధం వెనుక గుంపులు ఉన్నప్పటికీ, ఆఖరికి నిలబడేది "సత్యమే" అని ఆయన స్పష్టం చేశారు.



# స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే 'డీఎస్సీ' అక్రమాలకు బీజం

- అసోసియేషన్లలో చక్రం తిప్పిన కూటమి నేతలు
- డీఎస్సీ నియామకాల మెరిట్ జాబితా ఎందుకు విడుదల చేయలేదు
- నారా లోకేష్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరాలి
- అధికార పార్టీ నేతలు నోరుంది కదా అని మాట్లాడితే ఖబడ్దార్
- ఫీజురీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి ఎప్పుడు చెల్లిస్తారు?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్న





**అనంతపురం బ్యూరో ఆగస్టు 8 : మన ప్రజా వాణి** డీఎస్సీ--2025కు సంబంధించి అక్రమాలకు స్పోర్ట్స్ అసోసియేషన్లలోనే బీజం పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. ఆయా అసోసియేషన్లలో అధికార పార్టీ నేతలే ఉన్నాయని, వారి ప్రమేయంతోనే స్పోర్ట్స్ కోటాలో అక్రమాల జరిగాయన్నారు. డీఎస్సీ అక్రమాలతో పాటు విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో వైసీపీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ, లీగల్ సెల్, సోషల్ మీడియా, ఐటి, బూత్ కమిటీ, ప్రచారం విభాగం, వాణిజ్య విభాగాలతో పాటు 24వ డివిజన్ నుంచి 50వ డివిజన్ల వరకు, రుద్రంపేట, అనంతపురం రూరల్ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. ముందుగా రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిరసనగా శిబిరం వద్ద శాంతి కపోతాలను అనంత వెంకటరామిరెడ్డి ఎగురవేసి రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాక మెరిట్ జాబితాను ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. స్పోర్ట్స్ కోటాలో బేరసారాలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 6100 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే అప్పట్లో 25 వేల పోస్టులున్నాయి, వాటిని భర్తీ చేయాలంటూ టీడీపీ నేతలు ఆందోళనలు చేశారన్నారు. తీరా కూటమి అధికారంలోకి వచ్చాక 6100 పోస్టుల నోటిఫికేషన్‌ను రద్దు చేసి 16 వేల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. తీరా నియామక ప్రక్రియలో అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. డీఎస్సీలో అన్యాయానికి గురైన వారి తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేస్తుంటే చంద్రబాబు, అధికార పార్టీ నేతలు చులకనగా మాట్లాడుతున్నారని తెలిపారు. డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. డీఎస్సీ కన్వీనర్‌ను పక్కన పెట్టి ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్‌కు పరీక్షల నిర్వహణ ఇవ్వడంలో లోగుట్టు ఏముందన్నారు. తాము ఆందోళనలు చేస్తుంటే గొంతునొక్కాలని ప్రయత్నిస్తున్నారని, అక్రమ అరెస్టులు, కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్‌కానిస్టేబుల్, గ్రూప్ 2 ఇతరత్రా పోస్టులు ఖాళీగా ఉన్నా మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం..ప్రిపేర్ అవ్వండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారని తెలిపారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనన్నారు. కర్నూలులో టీచర్లతో నిరసనలు చేయిస్తున్నారని, తాము అర్హులైన అభ్యర్థులకు వ్యతిరేకం కాదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎలాంటి అర్హత లేకుండా స్పోర్ట్స్, దివ్యాంగుల కోటాలో కొంత మంది ఉద్యోగాలు పొందారని.. పరీక్షల నిర్వహణలో లోపాలను తాము ప్రశ్నిస్తున్నామని స్పష్టం చేశారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి 470 మంది జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లు ఉన్నారంటూ అధికార పార్టీ నేతలు విమర్శించడాన్ని అనంత వెంకటరామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. అలా విమర్శలు చేస్తున్న వారు పక్కన ఎవరెవరు ఉన్నారో చూసుకోవాలని చురకలంటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు దాటిందని, ఫీజురీయింబర్స్‌మెంట్ కింద రూ.9500 బకాయిలు చెల్లించాలని కోరడం తప్పా? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఎందుకు ఇవ్వలేదన్నారు. డీఎస్సీ నియామకాలకు సంబంధించి అక్రమాలు జరగకపోతే.. నిజంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరి తన నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. డీఎస్సీ అక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న సమయంలో పాఠశాల విద్య సెక్రటరీ కోన శశిధర్‌ను, జీఏడీ స్పెషల్ సీఎస్ రావత్‌లను హఠాత్తుగా ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. ఇదే సమయంలో గతంలో టీటీడీలో పని చేసిన శ్యామలరావును పాఠశాల విద్య సెక్రటరీగా ఎందుకు తీసుకొచ్చారు? ఇప్పుడు ఆయనతో ఎలాంటికథలు చెప్పించబోతున్నారు?అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఎక్కడకు వెళ్లినా గంజాయి బ్యాచ్.. గంజాయి బ్యాచ్ అంటున్నారని.. నిజంగా రాష్ట్రంలో గంజాయి దొరుకుతుంటే ఈ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని అన్నారు. అధికార పార్టీ నేతలు నోరుంది కదా అని ఎలాపడితే అలా మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ రోజుతో రిలే నిరాహార దీక్షలు మాత్రమే ముగుస్తాయని, తమ ఉద్యమం కాదని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన డీఎస్సీ అక్రమాలపై అనంతపురం నగరంలోని పవర్ ఆఫీస్ నుంచి పాతూరులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు అలర్జీ సమస్యలు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలోని బాలుర గురుకుల హాస్టల్ విద్యార్థులకు ఎలర్జీ ఐ చాలామంది ఇబ్బంది పడుతున్న గురుకుల హాస్టల్ ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదని పిల్లలు వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు హాస్టల్లో పలువురి విద్యార్థులకు చర్మంపై దద్దర్లు దురద తది తర ఎలర్జీ ఎలర్జీ లక్షణాలు కనిపిస్తున్న సరైన వైద్యం అందక విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల అలర్జీ సమస్యపై వెంటనే స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు హాస్టల్లో పారిశుధ్యం త్రాగునీరు ఆహార నాణ్యతను సరి చేయించాలని వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు సమస్యను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లిన తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు విద్యార్థుల సమస్యను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్లక్ష్యాన్ని కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారి తల్లిదండ్రులు విద్యార్థులు కోరుతున్నారుద

# "మూడు చేపల కథ' లఘు చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**అంబటి సిద్ధార్థ దర్శకత్వంలో, వెంకీ, కిరణ్, సిద్దు హీరోలుగా, సాయి ఫణీంద్ర ఫోటోగ్రఫీతో హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో తెరకెక్కుతున్న "మూడు చేపల కథ' లఘు చిత్ర షూటింగ్‌ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ క్లాప్ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. లఘు చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందడంతో పాటు, చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరికీ మంచి పేరు, గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరికీ మరిన్ని మంచి అవకాశాలు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితం.. కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనాలు

- తోషిబా పరిశ్రమలో సీఐటీయూ కృషితో జీఓ నంబర్ 6 అమలు.. జూన్ నుంచి బకాయిల చెల్లింపునకు యాజమాన్యం అంగీకారం





**పటాన్‌చెరు, ఆగస్టు 8 (ప్రజావాణి):** పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచడంతో పాటు చట్టపరమైన సౌకర్యాలన్నింటినీ అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తోషిబా యూనియన్ అధ్యక్షులు జే. మల్లికార్జున్ డిమాండ్ చేశారు. తోషిబా పరిశ్రమ వద్ద నిర్వహించిన కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, సెలవులు, గుర్తింపు కార్డులు వంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని, అదనపు పనికి రెట్టింపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని కోరారు. లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల పెంపు కోసం దేశవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రభుత్వం కనీస వేతనాలను సవరిస్తూ జీఓ నంబర్ 6ను విడుదల చేసిందన్నారు. జీఓ విడుదలై రెండు నెలలు గడిచినా అనేక పరిశ్రమల్లో కనీస వేతనాలు అమలు కావడం లేదని తెలిపారు.

తోషిబా పరిశ్రమలో జీఓ నంబర్ 6 ప్రకారం కనీస వేతనాలను అమలు చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని మల్లికార్జున్ వెల్లడించారు. జూన్ 1 నుంచి సవరించిన కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు జూన్, జూలై రెండు నెలల బకాయిలను కార్మికులకు చెల్లించనున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను రూ.42 వేల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

సమిష్టి పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

సీఐటీయూ జిల్లా కోశాధికారి రాజయ్య, సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. కార్మికులు ఐక్యంగా పోరాడితేనే కనీస వేతనాలు, చట్టపరమైన సౌకర్యాలను సాధించుకోవచ్చన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గమని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో కాంట్రాక్ట్ కార్మికులను ఏకం చేసి వారి హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతోందన్నారు. భవిష్యత్‌లో జరిగే కార్మిక ఉద్యమాల్లో కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తోషిబా యూనియన్ జనరల్ సెక్రెటరీ అనంతరావు, యూనియన్ నాయకులు పొలం రాజు, శ్రీధర్, నరేందర్, వెంకటేశ్వర్లు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# పోలంపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం.



**వత్సవాయి ఆగస్టు 8 మన ప్రజావాణి** :మండలములో పోలంపల్లి గ్రామాలో కామ్రేడ్ కాటేపల్లి నరసింహారావు 37వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు వర్ధంతి సందర్భంగా ఆ గ్రామంలో గ్రామ సచివాలయం నందు ఖమ్మం రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరానికి 250 మంది పైగా పాల్గొని వివిధ రోగాల సంబంధించి మందులు అందించారు. అంతేకాకుండా మెట్రో హాస్పిటల్ వాత్సల్య హాస్పిటల్, మరియు ఖమ్మం రోటరీ క్లబ్ సెంట్రల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కీళ్ల నొప్పులు నడుము నొప్పులు కంటి పరీక్షలు, గొంతు వాపు స్త్రీ సంబంధించిన సమస్యలు పరిశీలించారు. కామ్రేడ్ కాటేపల్లి నరసింహారావు కుమారుడు కాటేపల్లి క్రాంతి కుమార్ ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు కిలారి సునీల్ సతీష్ నారాయణ లక్ష్మణ్ రాయ్ జంగం సాయికిరణ్, పలిమేల దివ్య కంతమనేని రాజకుమార్, సాయి భార్గవ్ గ్రామస్తులు మన్నే భాస్కరరావు,తమ్మినేని రమేష్,కంచర్ల కొండయ్య. సామినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను తీపి కొట్టాలి

- బిజెపి పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ప్రచార పాదయాత్ర
- మార్పు రావాలి మోడీ ప్రభుత్వం దిగాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్
- కమలాపూర్ లో సిపిఐ ప్రచార జత పాదయాత్ర







**ప్రజావాణి ఆగస్టు 8** కమలాపూర్ మోదీ ప్రభుత్వం పాసిష్ట విధానాలను తిప్పికొట్టేందుకు దేశంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జత పాదయాత్ర నిర్వహిస్తుందని బిజెపి పాలనకు వ్యతిరేకంగా మార్పు రావాలి మోడీ ప్రభుత్వం దిగాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఆగస్టు 6న కాజీపేటలో ప్రారంభమై సిపిఐ ప్రచార జత యాత్ర నేడు మూడోరోజు కమలాపూర్ మండలంలోని కానిపర్తి నుండి కమలాపూర్ మండల కేంద్రానికి చేరుకొని మండల కేంద్రంలో పనగట్ల సెంటర్ నుండి ప్రచార యాత్ర కూరగాయల మార్కెట్ మీదుగా స్థానిక బస్టాండ్ వరకు ఉత్సాహపూరితంగా సాగింది ఈ యాత్ర సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందరు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బీజేపీ పాలలో దేశం మునిపెన్నడు లేని విధంగా నిరుద్యోగిత పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని సామాన్యుడికి పెను భారం అయిందని మోడీ కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కేవలం గుప్పెడు మంది చేతిలో కేంద్రీకృతమై ఎక్కువ శాతం ప్రజల దగ్గర కేవలం కొద్ది సంపద మాత్రమే ఉండడంతో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయి ఆకలి దరిద్రం నిరుద్యోగం ధరల పెరుగుదల రూపాయిల పతనం కావడం విదేశీ మార్గం ద్రవ్య నిల్వలు పడిపోతున్న ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతున్నామని గొప్పలు చెప్పుకోవడం మోదికి ఆనవాయితీగా మారిందని విమర్శించారు రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఇద్దరి కేంద్ర మంత్రులు ఉండి కూడా తెలంగాణకు చేసేదేమీ లేదన్నారు వచ్చే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం పతనం తప్పదు అన్నారు ఈ గ్రామానికి వెళ్లిన మోడీ పోవాలి బిజెపి నశించాలి మార్పు రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు లక్షలాది మంది రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసి కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ పరిష్కారం కాలేదని పేదలకు విద్యా విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని అసంఘటితరంగా కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు బిజెపి పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పాదయాత్ర ఆగస్టు 6 నుండి ప్రారంభమై దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాల గ్రామీణ ప్రాంతాల పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై ఈ జత ద్వారా కేంద్ర ప్రభుత్వం విహరిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తూ మార్పు రావాలి మోడీ ప్రభుత్వం దిగాలి డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 10వ తేదీన చలో ఢిల్లీ పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు జిల్లావ్యాప్తంగా ఆగస్టు 6న తేదీన 11వ తేదీ వరకు జరిగే సిపిఐ ప్రచార జత పాదయాత్రను సెప్టెంబర్ 1న తేదీన ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోవు బద్రి పై ర్యాలీతో ముగిస్తామని తెలిపారు సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు దెందులూరి జ్యోతి రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదా లక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మధ్యలో మల్లేష్ జిల్లా నాయకులు కొట్టుకూరి రాములు కర్రీ లక్ష్మణ్ మెదకూరి రాజమౌళి ఎన్నో స్టాలిన్ మునిగాల బిక్షపతి కొట్టేపాక రవి మాలోతి శంకర్ శనగరం రాజకుమార్ రాస మల్ల దీన కుంటి రాజేష్ మండల కార్యదర్శి నాకిర్త ఓదేలు జక్కు రాజు గౌడ్ ధర్మమూర్తి తదితరులు పాల్గొన్నారు

# "వెంకటేశా" కాపాడయ్యా..

- శిథిలావస్థ లో చారిత్రక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం..
- నాడు పుణ్యక్షేత్రంతో ఆధ్యాత్మిక కేంద్రంగా "చిన్న ముప్పారం"
- నేడు శిథిలావస్థలో చారిత్రక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం..
- పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకురావాలి..
- భక్తులు, స్థానికులు,పరిసర గ్రామాల ప్రజలు





**ప్రజావాణి,ఇనుగుర్తి:**ఏడు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లిన ఆలయం శిథిలావస్థకు చేరుకొని కనుమరుగయ్యే దశకు చేరుకుంటోంది.కాకతీయ చక్రవర్తుల దూరదృష్టికి, ఆధ్యాత్మిక ప్రాభవానికి నిదర్శనంగా నిలిచిన చారిత్రక క్షేత్రాలు నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయి.మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని చినముప్పారం పూర్వ అగ్రహారంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శిథిలావస్థకు చేరి కూలిపోయే దశకు చేరుకుంది.కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుని సోదరీమణులు పెద్ద ముపాంబిక, చిన్న ముపాంబికల పేరిట వెలసిన ఈ గ్రామానికి ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. శ్రీమద్ రామానుజాచార్యులు వ్యాప్తి చేసిన శ్రీవైష్ణవ తత్వంలో భాగంగా శ్రీ కురత్తాళ్వార్, శ్రీ పరాశర భట్టర్, శ్రీ వేదవ్యాస భట్టర్ వంటి మహనీయుల పాదస్పర్శతో ఈ ప్రాంతం పునీతమైంది. తమిళనాడులోని శ్రీరంగం, కాంచీపురం తర్వాత కేవలం చినముప్పారంలో మాత్రమే శ్రీ కురత్తాళ్వార్ విగ్రహం ఉండటం ఈ క్షేత్రం యొక్క అరుదైన ప్రత్యేకత.

50 ఎకరాల భూమి అన్యాక్రాంతం..సుమారు 700 సం.ల క్రితం దైవ సంకేతంగా వెలసిన ఈ ఆలయానికి పూర్వంలో 50 ఎకరాల భూమి గురుదక్షిణగా లభించినప్పటికీ, కాలక్రమేణా ఆ భూములు అన్యాక్రాంతమై ఆదాయం కరువైంది. ఆలయ అభివృద్ధికి స్థానిక భక్తులు ముందుకు వచ్చి ?10 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేయగా, స్థానిక ఎమ్మెల్యే ప్రయత్నాలతో దేవాదాయ శాఖ రూ. 40 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజగోపురం, అధ్యయన మండపం, కళ్యాణ మండపాల నిర్మాణానికి నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా... ఇప్పటివరకు టెండర్లు పిలవకపోవడం, కాంట్రాక్టర్లను నియమించకపోవడంతో పనులు అడుగు ముందుకు పడలేదు.ఆలయాన్ని పునరుద్ధరించాలి.. ప్రస్తుతం వర్షాకాలంలో గర్భగుడిలోకి భారీగా నీరు చేరడంతో నిత్యధూపదీప నైవేద్యాలు సమర్పించడం అర్చకులకు గగనతలమవుతోంది. ఏ క్షణంలో ఆలయం కూలిపోతుందోనని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా, దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని భక్తులు, గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



**ప్రజావాణి ఆగస్టు 8** కమలాపూర్ మండలంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రత్యేకంగా తయారుచేసిన అమ్మవారి వేషధారణలతో బోనాలతో పాటు విద్యార్థులు బోనాలు తలపై పెట్టుకొని నృత్యాలు చేశారు విద్యార్థులు పోతరాజుల వేషాలతో విన్యాసాలు విద్యార్థుల ప్రత్యేక వేషధారణలతో పాఠశాల సందడిగా మారింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు పండుగలు మరియు తెలంగాణ సంప్రదాయాలను ముందు తరానికి ఆచార సంప్రదాయాలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు సురేందర్ కాజా మియా అరుణ పూజ రమ్య ప్రవళిక కళ్యాణి మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా బోనాలు

● విద్యార్థుల వేషధారణలు, ఆటపాటలతో అలరించిన చిన్నారులు






**సిరిసిల్ల, ప్రజావాణి :**శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ పల్లె రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, అమ్మవారి వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఆటపాటలు, నృత్యాలతో చిన్నారులు సందడి చేయడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, వారిలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ పల్లె రాజిరెడ్డి తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# దళిత మహిళ పై అత్యాచార యత్నానికి పాల్పడిన దుండుగుడిని వెంటనే అరెస్టు చేయాలి

● ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్



**రాయికల్ ;ఆగస్టు 08(ప్రజావాణి)** గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన వివాహిత దళిత మహిళ పై ఈ నెల 3 వతేదిన అత్యాచార యత్నానికి పాల్పడిన రంగు చందు అనే దుండుగుని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో బాధిత కుటుంబ సభ్యులు, ఎస్సీ సంఘాల తో కలిసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటికి దళితుల పట్ల అనేక రకాల వివక్ష కొనసాగుతుందని వీటిని నివారించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు దళితులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల నే ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయి న్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భాధిత మహిళ కుటుంబానికి రక్షణ కల్పించి దుండుగుడిని వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మెట్టు దాస్ వివిధ సంఘాల నాయకులు బెజ్జంకి సతీష్ , శేఖర్, సందేశ్ ,పంగ రాజు కుమార్,కంటె భూపతి, కల్లూరి మనోహర్,కొత్తూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ

● విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు,
● ఆటపాటలతో సందడిగా వేడుకలు
● కరస్పాండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు





**సిరిసిల్ల, ప్రజావాణి** ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, అమ్మవారి వివిధ వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. బోనాల పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆటపాటలు, నృత్యాలతో చిన్నారులు సందడి చేస్తూ పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ రాజ్ కుమార్ తెలిపారు. వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పించిన పోలీసులు

● జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢమాస సారె సమర్పణ



**పెనుగంచిప్రోలు ఆగష్టు 8 మన ప్రజావాణి :** ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, అధికారులు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఆషాఢమాస సారె సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, అధికారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆషాఢమాసంలో అమ్మవారికి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నూతన వస్త్రాలు, వివిధ రకాల పూజా సామగ్రితో సారెను సిద్ధం చేసి అమ్మవారి సన్నిధికి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి సారెను సమర్పించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, డీసీపీ, ఏసీపీ అధికారులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జగ్గయ్యపేట ప్రాంతంలో శాంతి, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఆషాఢమాస సారె సమర్పణ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. పోలీస్ సిబ్బంది సంప్రదాయబద్ధంగా కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ బోనాల జాతర వేడుకలు

● తెలంగాణ సాంస్కృతి బోనాల జాతర
● కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి






**జమ్మికుంట ఆగస్టు 8 (ప్రజావాణి)**శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పరస్పరం ఆరాధన సామరస్యంతో మన గౌరవానికి నిలువెత్తు నిదర్శనం బోనాల జాతర అలాంటి జాతర సంబరాలను కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు డీజే,భక్తి నృత్యాలతో విద్యార్థినిలు బోనాలుపోతురాజుల వేషాధారణ ఊరేగింపుగా అంబేద్కర్ చౌరస్తా వరకు తీసుకెళ్లడం పలువురుని ఆకట్టుకుంది.అనంతరం ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంప్రదాయాలనుచాటిచెప్పారుబోనాల పండుగ విశిష్టత తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయాలు అమ్మవారి పట్ల భక్తి విశ్వాసాలను విద్యార్థులకు వివరించారువిద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి కార్యక్రమంలో పాల్గొన్నారు తెలంగాణ జానపద సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయిఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థల బాధ్యత అనిఅన్నారుతెలంగాణ బోనాల పండుగ మన సంస్కృతికి, గ్రామీణ జీవన విధానానికి అద్దం పడుతుందని పేర్కొన్నారుకళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతిసంప్రదాయాలను గౌరవిస్తూ భవిష్యత్ తరాలకు వాటిని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్‌కు నిధుల కొరత రానివ్వం

● మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులు వెంటనే ప్రారంభించాలి
● ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక రిజర్వాయర్ డీపీఆర్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 8:** సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం--పునర్నిర్మాణం (ఆర్‌అండ్‌ఆర్) పనులకు నిధుల కొరత రానివ్వబోమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భూసేకరణ, ఆర్‌అండ్ఆర్ కోసం రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. మిగిలిన రూ.3 వేల కోట్ల విడుదల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను పనులతో సమాంతరంగా పూర్తి చేసి, నిధుల కొరత లేదా అనుమతుల కారణంగా ప్రాజెక్టుల పనులు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను వెంటనే పునఃప్రారంభించాలని, భూసంబంధిత సమస్యలను పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ధర్మారం మండలంలోని పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు డీపీఆర్‌ను ఆగస్టు నెలాఖరులోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ప్రతి సమస్యకు 'యాక్షన్ పాయింట్'గా పరిష్కారం చూపాలని మంత్రి ఆదేశించారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు వెచ్చించిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చేపడతామని తెలిపారు. పెద్దపల్లి, రామగుండం మున్సిపాలిటీల ఇంజినీరింగ్ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.సమావేశంలో నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత

● ప్రత్యేక సమీక్షలో పెద్దపల్లి నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించిన
● ప్రభుత్వ విప్ విజయరమణ రావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 08**హైదరాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శనివారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన నూతన పనులు, ఇందిరమ్మ ఇళ్లు, నూతన పింఛన్లు, సంక్షేమ పథకాలు, రహదారులు, మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు, డ్రైనేజీ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి అవసరాలు, పెండింగ్‌లో ఉన్న పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ప్రాధాన్యతా కార్యక్రమాలను ప్రభుత్వ విప్ విజయరమణ రావు సమావేశంలో మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రులు తెలిపారు.

సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో ప్రజల అవస్థలు

■ మోడీని గద్దె దింపే వరకు సిపిఐ పోరు
■ సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి
■ సిపిఐ పాదయాత్రలో చాడ





**జమ్మికుంట ఆగస్టు 8 (ప్రజావాణి)**దేశంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర నిర్వహిస్తుందని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలే దాని పతనానికి దారి తీస్తుందని దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం సాగిస్తోందని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారుశనివారం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో 3వ రోజు ప్రచార జాత అమ్మనగుర్తి లో పాదయాత్ర ప్రారంభమై బొమ్మకల్ రాయికల్ ఘన్పూర్ ఆకునూర్ గొల్లగూడెం మీదుగా సర్దార్ సర్వాయి పాపన్న సర్వాయిపేట గడీల వరకు వరకు ఉత్సాహపూరితంగా సాగింది. ఈ యాత్రకు హాజరైన సిపిఐ సీనియర్ నాయకులుచాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు బీజేపీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగకరమైన ఒక మంచి పనిఅయిందా అనిప్రశ్నించారుబీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీస్తుందని అన్నారుదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వడంలో విఫలమయ్యారని రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని అన్నారు సహజ వనరులను కార్పొరేట్ మిత్రులు అదానీ, అంబానీ లకు కట్టబెట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు వీటికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ దేశంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలనికాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విద్య ఆరోగ్యం ప్రజలకు అందుబాటులోకి తేవాలని పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలనికార్మికుల హక్కులను పరిరక్షిస్తూ కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలనిబ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలనిదళితులపై మహిళలపై అకృత్యాలను దాడులను నిలిపివేయాలని ప్రజా సమస్యల పరిష్కారంకై ఆగస్టు 6 నుండి దేశవ్యాప్తంగా సిపిఐ పాదయాత్రలు వివిధ జిల్లాలు గ్రామీణ ప్రాంతాలు పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సెప్టెంబర్ 1వ తేదీన ఢిల్లీలో దేశంలో మార్పు కోసం మహా ర్యాలీతో ముగుస్తుందని తెలిపారుఈ సందర్భంగా జరిగే సిపిఐ చలో ఢిల్లీ కి ప్రజలు పెద్ద ఎత్తున తరలివెల్లి జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి అందే స్వామి పొన్నగంటి కేదారి బోయిని అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు కసిరెడ్డి సురేందర్ రెడ్డి గూడెం లక్ష్మి మండల పార్టీ కార్యదర్శి లంకదాసరి కళ్యాణ్ ఓజ్జా కొమురయ్య కొమ్ముల సమ్మయ్య నలువాల రవీందర్ జడల రాజేశం పుట్ట సంపత్ బొల్లి శ్రీనివాస్ బొల్లి రాజేష్ భాషవేణి సురేష్ ప్రజా సంఘాల నాయకులు వివిధ గ్రామాల సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ఆదివారం , ఆగస్టు 09, 2026 | మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ | 12

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో
- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్

**గూడూరు మండల పరిధి:- ఆగస్టు 08. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా,శాసన సభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో, కంకటి కవిత కు 35, 000 వేల రూపాయలు, భాష బోయిన రవి కి 60.000 వేల రూపాయలు, బండి శ్రీను కు 12000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అవ్వగా, అట్టి చెక్కులను లబ్ధిదారులకు



అందజేసిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి లు. వారితో పాటుగా గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి, గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు, ఎలమందల శ్రీనివాస్, వార్డు మెంబర్లు వాంకుడోత్ శ్రీనివాస్, పత్యం వెంకన్న, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేల్లి వీరస్వామి, గోనె శోభన్, పంజరబోయిన శ్రీను, షాజహాన్, రాజేష్, కత్తి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా ఆషాఢ బోనాల వేడుకలు





**రాయికల్; ఆగస్టు 08(ప్రజావాణి) :** తెలంగాణ పల్లె సంస్కృతి పరిమళించింది. జానపద కళారూపాలు కనువిందు చేశాయి. బోనాల సందడితో రాయికల్ పురవీధులు మార్మోగాయి.పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం 'ప్రగతి బోనాల జాతర'ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలను పరిచయం చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశం.విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, జోగిని-పోతురాజుల విన్యాసాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభాయాత్ర ప్రజలను ఆకట్టుకుంది. పాఠశాల నుంచి ప్రారంభమైన శోభాయాత్ర శివాజీ బొమ్మ, పాత బస్టాండ్, మార్కెట్ వీధుల మీదుగా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది.ప్రత్యేకంగా రూపొందించిన బోనాల శకటం, యోగ్‌చాప్, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేవాలయం వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ "పుస్తక విజ్ఞానంతో పాటు మన పండుగలు, జానపద కళల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకే ఈ జాతర నిర్వహించాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటూరు పంచాయతీ లో ముల్లూరు కూటురు గ్రామాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 8.** పోలవరం జిల్లా రంపచొడవరంనియోజకవర్గం కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పిలుపుమేరకు మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఆదేశాల అనుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు కూటూరు గ్రామాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమాలు వారికి వివరిస్తూ విజినరీ నాయకుడు విజన్ ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేస్తూ ఈరోజు తెలుగుదేశం పార్టీ ఇచ్చినటువంటి మై టిడిపి యాప్ లో ఈ యొక్క కార్యక్రమాలను అప్లోడ్ చేయడం



జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల కోశాధికారి సోమక సత్యనారాయణ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుంగల కన్నారావు గ్రామ శాఖ అధ్యక్షులు సోడే నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి సేలం సుబ్బారావు సొసైటీ డైరెక్టర్ సేలం సత్యం కో యూనిట్ సేలం వంశీ కో. బుతు



ఇన్చార్జి సేలం సందీప్ సీనియర్ నాయకులు శీలం కన్నయ్య నారాయణ సేలం బ్రహ్మయ్య పొన్నాల రాంబాబు పాయశీ వెంకటేష్ వెలిశాలి పురుషోత్తం నీతిను జంపన్న సంకురు ముత్తయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తవణంపల్లి మండలంలో పేకాట రాయుళ్లు అరెస్ట్

**తవణంపల్లి ఆగస్టు 8 ప్రజావాణి :** తవణంపల్లి మండలంలోని గాజులపల్లి వంక ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు శనివారం సాయంత్రం 8 మంది పేకాటరాయుళ్ల ను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై రమేష్ బాబు తెలిపారు. వీరి నుంచి రూ. 7100 నగదు, 52 పేక ముక్కలు, మరియు నాలుగు బైకును స్వాధీనం



చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నామని, మరో నలుగురు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి వ్యక్తులను వారికి సహకరించిన వ్యక్తులు ను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

# ఆలయాల అభివృద్ధి చేయడమే పనిగా

**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట ఆగస్టు 8::-** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్తిన్ హోటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ గారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు మాట్లాడుతూ దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి, మంచిర్యాల పట్టణంలోని శ్రీ విశ్వనాథ ఆలయాల ఆధునీకరణ పనులు వచ్చే శ్రావణమాసంలోగా గూడెం సత్యనారాయణ స్వామి, శ్రీ విశ్వనాథ ఆలయాల అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని ఆలయల పునఃనిర్మాణ వీడియోలు LED స్క్రీన్ ద్వారా చూపెట్టడం జరిగింది..98 కోట్ల రూపాయలతో గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం అభివృద్ధి పనులు మరియు పుష్కర ఘాట్ల నిర్మాణం కోసం టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి శ్రావణమాసంలోగా అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు అన్నారు. వచ్చే పుష్కరాల వరకు గూడెం అభివృద్ధి పనులు పుష్కర ఘాట్లు పూర్తి అవుతాయని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణంతోపాటు భక్తులకు అన్ని రకాల వసతి సౌకర్యాలు పుష్కర ఘాట్లు బోటింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు..రెండవ అన్నవరంగా పేరుగాంచిన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని ఆగమశాస్త్ర ప్రకారం అభివృద్ధి చేయడంతో పాటు.. ఒకేసారి వెయ్యి జంటలు వ్రతాలు చేసుకునే విధంగా మండపాలను నిర్మించనున్నట్లు చెప్పారు..మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయం పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభించి త్వరలో పూర్తి చేస్తారని తెలిపారు..

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ














అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు, సర్పంచ్ నలిమెల రాజు, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ మంగిలాల్, కార్పొరేటర్లు, నాయకులు , మహిళా నాయకురాలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# నిరుపేద కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి అండ



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 8:** నంగునూరు మండల కేంద్రానికి చెందిన బొజ్జ గోపి అకాల మరణం చెందడం బాధాకరమని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గోపి మృతి విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, ఆపద సమయంలో తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని, నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. గోపి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కష్టాల్లో భాగస్వాములుగా ఉంటామని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన సందర్భంగా కుటుంబ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, పప్పు రాజిరెడ్డి, గోవిందారం రవి, పవన్ రెడ్డి,సంపత్, దికొండ భాను తదితరులు పాల్గొన్నారు. వారు కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

# రైజ్ రెక్కలతో మహిళల విజయ విహంగం

- విజయవంతంగా నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లు
- గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతున్న ప్రత్యేక కేంద్రం
- శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, జాబ్‌మేళాల నిర్వహణ
- 5 వేల మందికి చేరువైన రైజ్ కేంద్రం కార్యకలాపాలు
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దార్శనికత దిశగా అడుగులు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నంతేదీ: ఆగస్టు 08, 2026** మహిళల్లో దాగిఉన్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రైజ్ కేంద్రం విశేషంగా కృషిచేస్తోందని.. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ అవకాశాలను అందిస్తూ రైజ్ కేంద్రం ఒక ప్రత్యేక గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో జరిగిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌పోను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రైజ్ కేంద్రం చేయూతతో ఏర్పాటుచేసిన పారిశ్రామిక యూనిట్ల




ఉత్పత్తులతో ఏర్పాటుచేసిన 27 స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికత అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త మైలురాయిని చేరుకునేందుకు రైజ్ కేంద్రం కీలక ముందడుగా నిలుస్తోందన్నారు. ఈ కేంద్రంలో ప్రతిరోజూ శిక్షణ కార్యక్రమాలతో పాటు ప్రతి శనివారం వర్క్‌షాప్‌లు, ఎప్పటికప్పుడు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధంగా ఇప్పటికే 30 వర్క్‌షాప్‌లు నిర్వహించామని.. అయిదువేల మంది మహిళలకు చేరువయ్యామని తెలిపారు. వీరిలో ఇప్పటికే చాలామంది పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటుచేసి విజయవంతంగా ముందుకెళ్తున్నారన్నారు.ఆలోచన నుంచి ఆచరణ వరకు:రైజ్ కేంద్రం ద్వారా మహిళలు తమలోని నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకునేలా ప్రోత్సహించడంతో పాటు, చిన్నస్థాయి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. మైక్రో, మినీ ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటివాటిలో స్వయం ఉపాధి నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్న మహిళల విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా రైజ్ కేంద్రం దోహదపడుతోందని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారత.. కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. స్థానికంగా లభించే వనరులు, నైపుణ్యాలు, మహిళల సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుని విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, బ్రాండింగ్‌పై దృష్టిసారించేలా చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, మార్కెట్ అవకాశాలతో అనుసంధానం కల్పిస్తూ వారి యూనిట్లు స్థిరంగా అభివృద్ధి చెందేలా రైజ్ తోడ్పాటునందిస్తున్నట్లు వివరించారు. సమాజంలో పారిశ్రామికరంగంలో విజయవంతంగా ముందుకెళ్తున్న ఎందరో మహిళలు మార్గదర్శులుగా వ్యవహరిస్తూ పీ4 స్ఫూర్తిని చాటిచెబుతున్నారని, రిసోర్స్ పర్సన్స్‌గా సేవలందిస్తున్నారని వివరించారు. ఏఐ వంటి ఆధునిక సాంకేతికతపైనా:ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికత వినియోగంపైనా శిక్షణ ఇచ్చి, నైపుణ్యాలు అభివృద్ధి చేసి మహిళలు మంచి ఉద్యోగాలు పొందడం రైజ్ కేంద్రం విజయానికి ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ), ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ తదితరాలపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఒక నైపుణ్యం ఉండాలి.. ఆ నైపుణ్యం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ కూడా మద్దతిస్తోందన్నారు. స్థానిక శాసనసభ్యులు, ఎంపీ కూడా ఈ కేంద్రానికి చేయూతనందిస్తున్నారని.. డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖ సమన్వయంతో ఈ కేంద్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సంగారెడ్డిలో ఘనంగా ఆషాఢ మాస మాదిగ బోనాలు









**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 08 సంగారెడ్డి :** సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలో శనివారం ఆషాఢ మాస మాదిగ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, తూర్పు నిర్మల, జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆడపడుచులు, పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని భక్తులు కోరుకున్నారు. బోనాల సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# యువత బంగారు భవితకు తోడ్పడుతున్న సిద్దిపేట ఐటీ టవర్‌లోని టాస్క్



**సిద్దిపేట** :ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇతర టెక్నాలజీ అనేక రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపుతున్న రోజులివి. ఆధునిక విజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతున్న తరుణంలో ఆ స్థాయిలో వినియోగానికి నవ తరం సిద్ధంగా ఉండాలి. ఐటీతో పాటు ఇతర విభాగాల్లో రాణించాలంటే ప్రతి ఒక్కరూ ఆధునిక సాంకేతికతకు సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. అయితే ఇంజినీరింగ్, డిగ్రీ, ఆపై స్థాయిలో అర్హతలు కలిగిన అభ్యర్థులు అనేక మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం పట్టాలు పుచ్చుకొని ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.ఇలా స్థలు పడుతున్న యువతకు మార్గదర్శనం చేయడంలో సిద్దిపేట ఐటీ టవర్‌లోని టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ - నాలెడ్జి) ప్రాంతీయ కార్యాలయం కీలకంగా మారింది. ఈ ఏడాది జూన్‌లో ఏఐ తొలి బ్యాచ్‌కి శ్రీకారం చుట్టింది. కాగా ఈ నెల 12 నుంచి వివిధ సాంకేతిక అంశాల మేళవింపుగా కోర్సు నిర్వహించనుండటం విశేషం.మరిన్ని బ్యాచ్‌లను విస్తరించాలని నిర్ణయం : పట్టభద్రులైన యువత నైపుణ్యం ఉన్న ఉద్యోగులను ఆశించే కంపెనీలను సమన్వయం చేయడంలో టాస్క్ కీలకపాత్ర పోషిస్తోంది. జూన్‌లో ఏఐ కోర్సు నిర్వహించగా 56 మంది హాజరయ్యారు. వీరిలో ఇప్పటికే 29 మంది స్థానిక ఐటీ టవర్ సహా హైదరాబాద్ తదితర చోట్ల కొలువులు సాధించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని బ్యాచ్‌లను విస్తరించాలని నిర్ణయించారు. మరోవైపు వివిధ సాంకేతిక అం శాలకు అనుగుణంగా కోర్సులు నిర్వహి స్తున్నారు. ఏటా టాస్క్ ప్రాంతీయ కార్యాల యంలో 15 వరకు బ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మంది వరకు శిక్షణ పొందుతున్నారు. వారిలో సుమారు 50 శాతం మేర ఉద్యోగాలు సాధిస్తున్నారు.శిక్షణలోని ప్రధాన అంశాలివే : ప్రాథమిక అంశాలు, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, అడ్వాన్డ్స్ ఎంఎస్ ఆఫీస్, డ్యాష్‌బోర్డు అనలైసిస్ యూజింగ్ ఏఐ టూల్స్, ఏఐ ఆధారంగా రెజ్యూమె తయారీ, మిషన్ లెర్నింగ్, ఏఐ టూల్స్ ఉపయోగాలు, క్రియేట్ ఓన్ చాట్‌బాట్, స్క్రిప్ట్ రైటింగ్, ప్రభుత్వ, పోటీ పరీక్షల సన్నద్ధతలో భాగంగా ఏఐ టూల్స్?ను ఎలా వినియోగించా లి అనే విషయంపై తరగతులు బోధిస్తున్నా రు.వాటితో పాటు జావా, జావ స్క్రిప్ట్, పైథాన్, ఏడబ్ల్యూఎస్, ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీ, ఐవోటీ, డాటాబేస్ డిజైన్, కమ్యూనికేషన్, సాఫ్ట్, ఇంటర్వ్యూ స్కిల్స్, అప్టిట్యూడ్? - రీజనింగ్, కంపెనీలకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నారు. నిత్యం 3 గంటల బోధన, మిగిలిన సమయంలో సాధన ఉంటుంది.ఇలా రిజిస్ట్రేషన్ చేసుకోండి : ఇక్కడ శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఈ నెల 11లోపు నామమాత్రపు రుసుముతో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. శిక్షణలో భాగంగా ఎలాంటి ఫీజులు ఉండవు.

# హైదరాబాద్ జలమండలి మొబైల్ అప్లికేషన్‌లో సాంకేతిక సమస్య

**హైదరాబాద్, ఆగస్టు 8 :**




హైదరాబాద్ జలమండలి సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా ట్యాంకర్ బుకింగ్ చేసుకునే సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని జలమండలి అధికారులు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి జలమండలి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని వివరించారు. ద్వారా ట్యాంకర్ బుకింగ్ సేవలు యథావిధిగా కొనసాగిస్తున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ట్యాంకర్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ మొబైల్ అప్లికేషన్ సేవలు పునరుద్ధరించే వరకు , వెబ్‌సైట్ సేవలను వినియోగించుకోవాలని వినియోగదారులకు సూచించారు. సాంకేతిక సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి మొబైల్ అప్లికేషన్ సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని చెప్పుకొచ్చారు. తాత్కాలిక అంతరాయంపై వినియోగదారులు సహకరించాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పెద్ది సుదర్శన్ కుటుంబానికి కేసీఆర్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



**హైదరాబాద్, ఆగస్టు 8:** దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు ఇచ్చి అండగా నిలవాలని అధినేత నిర్ణయించారు. అంతటితో కాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు తదితర కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు.పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మల కార్యక్రమాలు ముగిసిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్యులు కూర్చొని వారి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారని, ఎల్లకాలం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసా ఇచ్చారు.

# పోలీసుల విచారణలో ఉదయ్‌కృష్ణారెడ్డి పొంతనలేని సమాధానాలు

**హైదరాబాద్, ఆగస్టు 8 :**
నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌ను లైంగికంగా వేధించిన కేసులో నిందితుడు ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి రెండు రోజుల పోలీసు కస్టడీ శుక్రవారంతో ముగిసింది. ఈ కేసు తీవ్రత దృష్ట్యా వుమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ లావణ్యనాయక్ ఆధ్వర్యంలో నిందితుడిని రెండు రోజులపాటు పోలీస్ కస్టడీకి తీసుకొని అత్తాపూర్ పీఎస్‌లో విచారించారు. విచారణలో పొంతనలేని సమాధానాలు : కస్టడీలో ఉదయ్‌కృష్ణారెడ్డి వద్ద సూసైడ్‌నోట్‌లో రాసిన అంశాలను ప్రస్తావించగా ఏం గుర్తులేదని సమాధానమిచ్చి నట్లుగా తెలిసింది. మొదటి రోజు పోలీసులకు సహకరించినట్లు కనిపించినా, రెండోరోజు మాత్రం పొంతన లేకుండా మాట్లాడినట్లుగా తెలిసింది. కనిపించకుండా పోయిన ఐఫోన్ ఎక్కడుందో తెలియదని, అది ఎక్కడో పడిపోయిందని, ఇన్?స్టా పోస్టుల గురించి ఆరా తీయగా మర్చిపోయానని చెప్పినట్లు సమాచారం.పోలీసు అధికారులపై న్యాయమూర్తికి ఫిర్యాదు : విచారణ జరుగుతున్నప్పుడు అన్ని విషయాలు గుర్తుతెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నానంటూ ఉదయ్?కృష్ణారెడ్డి కొంతసేపు పోలీసులను ఏమార్చినట్లుగా తెలిసింది. పదేపదే తాను అమాయకుడినని నిందితుడు చెప్పినట్లు సమాచారం. కస్టడీలో ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై ఉదయ్ కృష్ణారెడ్డి ముందుగానే సిద్ధమై వచ్చినట్లుగా సమాచారం. దీంతో మరోమారు కస్టడీ కోరుతూ పోలీసులు ఉప్పరపల్లి న్యాయస్థానంలో పిటిషన్‌ను దాఖలు చేసి నిందితుడిని హాజరుపర్చారు. కస్టడీలో పోలీసులు చాలా అభ్యంతరకరంగా మాట్లాడారని ఉదయ్‌కృష్ణారెడ్డి కన్నీటి పర్యంతమైనట్లుగా తెలిసింది. తనను కొంతమంది పోలీసు అధికారులు బెదిరించారని న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. కోర్టులో విచారణ అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిని జైలుకు తరలించారు.



# అమ్మాయిలూ.. ఆ ఆఫర్ల వలలో పడకండి



**హైదరాబాద్, ఆగస్టు 8 :** అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త అని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అమ్మాయిలు, యువతులే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్లు కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఆకర్షణీయమైన పోస్టర్లతో సైబర్ క్రిమినల్స్ యువతులకు వల వేస్తున్నారని తెలిపారు. “ అంటూ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించారని చెప్పుకొచ్చారు. కాఫీ డేట్ - రూ.499, సినిమా డేట్ - రూ.1,249 అంటూ ప్యాకేజీలు ప్రకటించారని తెలిపారు. షాపింగ్, ఈవెంట్లు, పెళ్లిళ్లకు తోడుగా వస్తామంటూ వివిధ ధరలతో సైబర్ క్రిమినల్స్ ఆఫర్లు ఇచ్చారని వెల్లడించారు.తియ్యటి మాటలతో మోసం.. పదిగంటల ఫుల్ డే ప్యాకేజీ రూ.4,499 అంటూ సైబర్ కేటుగాళ్లు ప్రచారం చేశారని సీపీ సజ్జనార్ తెలిపారు. ఏఐతో రూపొందించిన లేదా ఇంటర్నెట్ నుంచి సేకరించిన హ్యాండ్సమ్ యువకుల ఫొటోలతో ఫేక్ ప్రొఫైల్స్ సృష్టించారని చెప్పుకొచ్చారు. ఈ మెసేజ్ చేసిన అమ్మాయిలతో తియ్యటి మాటలతో చాటింగ్ చేస్తారని.. ఆపై అసలు మోసం ఉంటుందని అన్నారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్, అడ్వాన్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తారని చెప్పుకొచ్చారు. డిజిటల్ వాలెట్లు, క్యూఆర్ కోడ్ల ద్వారా వేలాది రూపాయలను సైబర్ కేటుగాళ్లు దోచుకుంటున్నారని వెల్లడించారు.వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దు..డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లు బ్లాక్ చేసి సైబర్ క్రిమినల్స్ మాయం అవుతారని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చాటింగ్ సమయంలో సేకరించిన ఫోన్ నంబర్లు, ఫొటోలతో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులను నమ్మి నేరుగా కలిస్తే ట్రాప్ చేసే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇలాం టి మోసపూరిత ప్రకటనలపై హైదరా బాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిం చారని వివరించారు. మోసాలకు పాల్పడుతున్న సైబర్ క్రిమినల్స్‌పై వేగంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆకర్షణీయమైన ఆఫర్లను చూసి ముందస్తుగా ఒక్క రూపాయి కూడా చెల్లించొద్దని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సోషల్ మీడియా, ఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# తెలంగాణలో మద్యం ధరలు పెంపు




**హైదరాబాద్, ఆగస్టు 8 :**తెలంగాణలో త్వరలోనే మద్యం ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. మద్యం తయారీ వ్యయం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో తమకు చెల్లించే బేసిక్ ప్రైస్‌ను సవరించాలని డిస్టలరీలు ప్రభుత్వాన్ని కోరాయి. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ఉన్నతస్థాయి ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ.. మద్యం ధరలను సుమారు 8 నుంచి 10 శాతం వరకు పెంచవచ్చని సిఫారసు చేస్తూ నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. దీనికి తోడు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ఎక్సైజ్ డ్యూటీని కూడా పెంచే అంశాన్ని అబ్కారీ శాఖ పరిశీలిస్తోంది. కరెంట్, రవాణా చార్జీలు, గ్లాస్ బాటిళ్లు, కార్టన్ బాక్సుల ధరలు పెరగడంతోపాటు మద్యం తయారీకి ఉపయోగించే రెక్టిఫైడ్ స్పిరిట్, ధాన్యాల వంటి ముడిసరుకుల వ్యయం కూడా పెరిగిందని డిస్టలరీలు ఎక్సైజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లాయి. కూలీల వేతనాలు పెరగడంతో పాత ధరలకే డిపోలకు మద్యం సరఫరా చేయడం కష్టంగా మారిందని, బేసిక్ ప్రైస్‌ను పెంచాలని కోరాయి.

# రాజస్థాన్ -- హైదరాబాద్ డ్రగ్స్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్ గుట్టురట్టు

**హైదరాబాద్, ఆగస్టు 8 :**



రాజస్థాన్ -- హైదరాబాద్ డ్రగ్స్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్ గుట్టురట్టయింది. తెలంగాణ ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్‌లో రెండు వేర్వేరు కేసుల్లో ఏడుగురిని ఈగల్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుల దగ్గరి నుంచి 1.031 కిలోల నల్లమందును (ఓపీయం) స్వాధీనం చేసుకున్నారు. మరో 25 గ్రాముల మెఫెడ్రోన్ సీజ్ చేశారు. మియాపూర్, సైదాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేశారు. రాజస్థాన్ కేంద్రంగా హైదరాబాద్‌కు ఈ ముఠా డ్రగ్స్ సరఫరా చేస్తోంది. సప్లయర్లు, మధ్యవర్తులు, కొరియర్లు, డెలివరీ ఏజెంట్లతో ఈ నెట్‌వర్క్ నడిపిస్తున్నట్లు గుర్తించారు. ప్రైవేట్ బస్సులు, రైళ్లు, కార్ల ద్వారా డ్రగ్స్ తరలించారు. డ్రగ్స్ లావాదేవీలకు డిజిటల్ కమ్యూనికేషన్, యూపీఐ ట్రాన్సాక్షన్లు కొనసాగిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.2023 నుంచి రాజస్థాన్ లింక్ ఉన్న 78 డ్రగ్స్ ట్రాఫికింగ్ ప్రయత్నాలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. యువతను కొరియర్లు, డెలివరీ ఏజెంట్లుగా ఈ డ్రగ్ ముఠాలు వాడుతున్నాయి. రాజస్థాన్ లింక్ నెట్‌వర్క్‌లలో తరచుగా వీణ, ఓపీయం, డోడా చూరా గుర్తించారు. మియాపూర్ కేసులో రాజస్థాన్‌కు చెందిన మహేందర్ కుమావత్‌కు డ్రగ్స్ పంపించారు. బెంగళూరు మీదుగా హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలించినట్లు దర్యాప్తులో వెల్లడించారు. డ్రగ్స్ తరలింపులో వీ= ట్రావెల్స్ డ్రైవర్ కూడా ఉపయోగించారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, నగదు, వాహనాలు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి తెలంగాణకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న విస్తృత నెట్‌వర్క్‌పై ఈగల్ ఫోర్స్ దర్యాప్తు చేస్తోంది.

# హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే అవమానిస్తారా.




**హైదరాబాద్, ఆగస్టు 8:** హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.‘విద్యార్థులు, నిరుద్యోగులు అంటే మీ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష రేవంత్ రెడ్డి అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో ‘క్రిమినల్ వేస్ట్’ అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే ‘యథా రాజా.. తథా అధికారులు’ అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు?అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది?’ అని ప్రశ్నించారు.‘రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. జాబ్స్ ఇవ్వడం లేదు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి.. నిరుద్యోగులు మీపై జాలి అడగడం లేదు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారు. ఉద్యోగం అడగడం నేరం కాదు. ప్రశ్నించడం నేరం కాదు. ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలి. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి’ అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.

# హనీ ట్రాప్‌లో పడి దేశ రక్షణ సమాచారం లీక్- IAF వింగ్ కమాండర్ అరెస్టు

హనీ ట్రాప్‌లో చిక్కుకొని దేశ రక్షణ సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణలపై ఒక ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) వింగ్? కమాండర్‌ను అరెస్టు చేసినట్లు వైమానిక దళ అధికారులు శనివారం తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు ఆయనను 'వలపు వల'(హనీ ట్రాప్)లోకి లాక్కున్నారని పేర్కొన్నారు. సదరు అధికారిని తమ నిఘాలో ఉంచి, తర్వాత సంబంధిత విచారణ సంస్థలకు అప్పగించామని చెప్పారు. తాము తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల వల్లే సదరు అధికారి పట్టుబడ్డారని తెలిపారు. అధికారిక రహస్యాల చట్టం (అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్) ప్రకారం, ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రకారం, రక్షణ రంగానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని లీక్ చేసినందుకు ఐఏఎఫ్? వింగ్? కమాండర్?ను అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. దేశ రక్షణకు సంబంధించిన రహస్య పత్రాలను, సమాచారాన్ని శత్రుదేశాలకు అందించారనే ఆరోపణలపై, సదరు అధికారిపై అఫీషియల్? సీక్రెట్స్? యాక్ట్? నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు. ఎలా పట్టుబడ్డాడు? విశ్వసనీయ వర్గాల సమాచారం



ప్రకారం, ఐఏఎఫ్ అధికారి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు పన్నిన హనీ ట్రాప్‌లో పడ్డాడు. తన తోటి ఉద్యోగి మొబైల్ ఫోన్‌ను కంట్రోల్ చేసేందుకు, డేటాను తస్కరించే ఓ సాఫ్ట్‌వేర్‌ను అందులో ఇన్?స్టాల్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ఐఏఎఫ ఇంటెలిజెన్స్ వింగ్, ఢిల్లీ పోలీసులకు ఇచ్చిన తర్వాతే సదరు అధికారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసుపై ప్రస్తుతం అన్నికోణాల్లో దర్యాప్తు జరుగుతోంది.

ఇంతకు ముందు కూడా ఇలాగే!

గతేడాది కూడా పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై అల్వార్ ప్రాంతానికి చెందిన మంగత్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, అతను అల్వార్‌లో ని కంటోన్మెంట్‌పై, సైనికుల కదలికలపై నిఘా పెట్టాడని రాజస్థాన్ పోలీసులు తెలిపారు. అతను పాకిస్థానీ హ్యాండ్లర్ అయిన 'ఇషా శర్మ' (నకిలీ పేరు) పన్నిన వలపువలలో చిక్కుకున్నాడని తెలిపారు. ఆ మహిళా పాక్ హ్యాండ్లర్? నిందితుడికి డబ్బు ఆశచూపి, నిఘా సమాచారాన్ని సేకరించే ప్రయత్నం చేసిందని చెప్పారు. మంగత్ సింగ్ అప్పటికి రెండేళ్లుగా సోషల్ మీడియా వేదికల ద్వారా పాక్ హ్యాండ్లర్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఫొటోలు పెట్టొద్దు- రీల్స్ చేయొద్దుగతంలోనూ ఇలాంటి ఘటనలే వెలుగుచూశాయి. దీనితో 2023 ఆగస్టులో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న కేంద్ర పోలీసు బలగాలకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఆన్‌లైన్ ఫ్రెండ్?షిప్? జోలికి వెళ్లవద్దని, సోషల్ మీడియాలో వీడియోలు, రీల్స్ చేయొద్దని తమ సిబ్బందిని కేంద్ర పోలీసు బలగాలు హెచ్చరించాయి. వీటి వల్ల హనీట్రాప్?కు గురయ్యే ప్రమదం ఉందని తెలిపాయి. ముఖ్యంగా దేశరక్షణకు సంబంధించిన సున్నితమైన సమాచారం శత్రువులకు చేరుతుందని హెచ్చరించాయి. కొంత మంది సిబ్బంది యూనిఫామ్‌లోనే తమ వీడియోలను సోషల్‌మీడియాలో షేర్ చేస్తున్నట్లు, కేంద్ర నిఘా సంస్థలు చేపట్టిన పరిశీలనలో వెల్లడైంది. దాంతోపాటు సున్నితమైన ప్రదేశాల్లో దిగిన ఫొటోలను షేర్ చేయడం, ఆన్‌లైన్‌లో స్నేహితుల కోసం రిక్వెస్ట్‌లు పంపడం వంటి చర్యలను నిఘా సంస్థలు గుర్తించాయి. దీనితో కేంద్ర పారామిలిటరీ, పోలీసు బలగాలకు కేంద్ర నిఘా సంస్థలు లేఖ రాశాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు బలగాలు తమ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశాయి. యూనిఫామ్‌లో ఉన్న వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని సూచించాయి. ఆన్‌లైన్‌లో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయొద్దని స్పష్టం చేశాయి. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించాయి. సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, ఐటీపీబీ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ?బార్డర్? సెక్యూరిటీ ఫోర్స్?, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బందికి ఈ ఆదేశాలు అందాయి. అయినప్పటికీ పాక్ హ్యాండ్లర్లు హనీట్రాప్?లో కొందరు అధికారులు పడుతుండడం గమనార్హం.

## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..



**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

## రష్యా ఆంక్షల బిల్లుకు అమెరికా సేనేట్ ఆమోదం.



**వాషింగ్టన్:** రష్యాపై ఆంక్షల బిల్లును శుక్రవారం అమెరికా సేనేట్ ఆమోదించింది. దీని వల్ల అమెరికా, చైనా లాంటి దేశాలకు భారీ టారిఫ్ ప్రమాదం పొంచి ఉన్నది. రష్యా వద్ద ఇంధనం, గ్యాస్ కొనుగోలు చేస్తున్న దేశాలపై సుమారు వంద శాతం వరకు అమెరికా టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. రష్యా వద్ద ఆయిల్ కొనడం వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, దీని వల్ల ఆ దేశం ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు అమెరికా భావిస్తున్నది. ఈ నేపథ్యంలో రష్యా మీద ఆధారపడే దేశాలకు షాక్ ఇవ్వాలని ట్రంప్ సర్కారు ఆలోచిస్తున్నది. దివంగత రిపబ్లికన్ సేనేటర్ లిండ్సే ఓ గ్రహమ్ పేరు మీద ఆ బిల్లను సేనేట్‌లో పాస్ చేశారు. 86-11 ఓట్ల తేడాతో ఆ బిల్లు ఓకే అయ్యింది. రష్యాపై ఆర్థిక వత్తిడి తేవాలన్న ఉద్దేశంతో ఈ బిల్లును రూపొందించారు. మాస్కోతో ఇంధన వాణిజ్యం నిర్వహిస్తున్న దేశాలను టార్గెట్ చేయాలని అమెరికా భావిస్తున్నది. ఈ బిల్లు ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా దగ్గర ఆయిల్ కొనే దేశాలపై వంద శాతం టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. ఇండియా, చైనాతో పాటు మొత్తం 5 కీలక దేశాలపై ఆ ప్రభావం పడనున్నది.

## సవాళ్లే అవకాశాలుగా మారుతాయి నేర్చుకునే వాడు గెలుస్తాడు

ప్రపంచం, సాంకేతికత వేగంగా మారుతున్నాయని, ఎవరైతే నిరంతరం నేర్చుకుంటారో వారే విజయం సాధిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యువత నిత్య విద్యార్థుల్లాగా ఉంటూ, ఏదో ఒకటి తెలుసుకోవాలనే ఉత్సుకతను ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉన్నవారికి, అవే అవకాశాలుగా మారుతాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోందని, యువత కోసం కొత్త రంగాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. ఢిల్లీ ఐఐటీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఐఐటీ ఢిల్లీలో ప్రారంభించిన కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు సెమీకండక్టర్ల రంగంలో భారత్ సత్తాను కొందరు శంకించారని, అయితే ఇప్పుడు తొలి సెమీకం



డక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైం దని గుర్తుచేశారు. ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు అడుగుపెడుతున్నారు. నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ కూడా అనుక్షణం మారుతోంది. దీని వెనుక ఉన్న అతిపెద్ద శక్తి టెక్నాలజీ వేగం. రానున్న 20 నుంచి 30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందని ఈరోజు ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ , మార్పుల పర్వం వచ్చినప్పుడల్లా సవాళ్లు కూడా వస్తుంటాయి. అలాగే కొత్త అవకాశాలు కూడా పుట్టుకొస్తాయి. ప్రపంచం మారుతుంది, టెక్నాలజీ మారుతుంది, పరిశ్రమ లు మారుతాయి, వృత్తులు కూడా మారుతాయి. కానీ వీటన్నింటి మధ్య నా మాట ఒకటి గుర్తుంచుకోండి. ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే గెలుస్తారు. జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండి, వికసిత్ భారత్ కోసం విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలి. కొత్త సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఎవరికైతే ఉంటుందో, ఆ సవాళ్లే వారికి అవకాశాలుగా మారుతాయి.' "వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర'వికసిత్ భారత్' సాకారం చేయడంలో యువత తీసుకునే నిర్ణయాలే కీలక పాత్ర పోషిస్తాయని మోదీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పురోగమిస్తున్నందున ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, అధికార సమతుల్యత నిరంతరం మారుతున్నాయని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన అవసరమని పిలుపునిచ్చారు. ప్రతి తరానికి కొన్ని సవాళ్లు, జాతీయ బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులు తమ జీవితంలో రానున్న 35 ఏళ్లలో తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువ శక్తి తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుంది, దేశ అవసరాలను ఎలా తీరుస్తుందనే కోణంలో ఉండాలని సూచించారు.

## మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు రాహుల్

మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని



స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు. దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న వీగిపోయింది.

## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం



**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

## తుంగభద్రకు పోటెత్తిన వరద



**బళ్లారి(బెంగళూరు):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. గత ఏడాదితో పోలిస్తే జలాశయానికి వస్తున్న ప్రవాహం దాదాపు రెట్టి ంపు కావడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ఎగువున ఉన్న తుంగడ్యామ్ నుంచి సుమారు 26,980 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో తుంగభద్ర డ్యామ్‌లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. టీబీ బోర్డు అధికారులు తెలిపిన వివరాల మేరకు గత 24 గంటల వ్యవధిలో డ్యామ్‌లోకి సగటున 47,559 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 1622.55 అడుగులకు చేరుకుంది. గత ఏడాది ఆగస్టు 7 నాటకి జలాశయంలోకి కేవలం 2,54,033 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. వరద ఉధృతి పెరిగినప్పటికీ మొత్తం నీటి నిల్వ పరంగా చూస్తే గత ఏడాదితో పోలిస్తే ఇంకా వెనకంజలోనే ఉన్నా డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 68.776 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. గత ఏడాది ఇదే రోజు 80.003 నీరు ఉండడం గమనార్హం.

## జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

**రాంచీ:** ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. చర్చల అనంతరం మాట్లాడిన విద్యార్థులు.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం



తీసుకుంటుందోనని ఎదురుచూస్తున్నట్లు నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు పేర్కొన్నారు. కాగా, జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరసన దీక్షలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమి షన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహి ంచిన పలు పోటీ పరీక్షల్లో భారీగా అవకత వకలు జరిగాయని ఈ సందర్భంగా వారు ఆరోపిస్తున్నారు. 14వ జేపీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష పేపర్లతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు లీక్ కావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నమోదైన పేపర్ లీక్ కేసులపై సీఐడీ విచారణ సక్రమంగా జరగడం లేదని, నామమాత్రంగానే దర్యాప్తు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా 14వ జేపీఎస్‌సీ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గత ఏడేళ్లుగా జేపీఎస్‌సీ, జేఎస్ఎస్‌సీ ద్వారా నిర్వహించిన అన్ని నియామక పరీక్షలపై సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. పరీక్షా విధానంలో మరింత పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు ఓఎంఆర్ షీట్లలో ఐదో ఆప్షన్‌గా అనే ఎంపికను చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# శత్రువుల కోసం పదడుగులు ముందే ఉంటా

**విజయవాడ, ఆగస్టు 8:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బుద్దా వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారంతో పాటు బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలను కూడా టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ పార్లమెంట్‌సభ్యుడు ఈ నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. పార్టీ కోసం నాలుగడుగులు వెనక్కి, శత్రువు కోసం పది అడుగులు ముందుంటామని తెలిపారు. 2009లో వెల్లంపల్లి శ్రీనివాస్ రాజకీయాల్లోకి వచ్చారని వెంకన్న తెలిపారు. శ్రీనివాస్ రాజకీయ నేత కాదని... పైరవీలు చేసుకునే పైరవీల నాయకుడంటూ ధ్వజమెత్తారు. 'నువ్వు రాజకీయ ఊసరవెల్లివి.. నిన్ను పుచ్చిపోయిన వంకాయలతో మీ నాయకులే కొడతారు. నువ్వు కొబ్బరి చిప్పల దొంగవి.. తెలుగుదేశం పార్టీ



నాయకులు, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ మీద పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదు' అంటూ బుద్దా వెంకన్న హెచ్చరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, పొలిట్ బ్యూరో సభ్యులు షరీఫ్, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.

# మన్యం జిల్లాలో గిరిజన సంఘాల బంద్ - జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని డిమాండ్

**అల్లూరి సీతారామరాజు జిల్లా :** ఆదివాసీల చట్టాల పరిరక్షణ, జీవో నెంబర్ 3 పునరుద్ధరణే ధ్యేయంగా గిరిజన జేఏసీ, ఆదివాసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్రిక్తంగా కొనసాగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో ఉదయం నుంచే నిరసనల పర్వం మొదలైంది. పలు ఆదివాసీ సంఘాల నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్‌కు చేరుకుని రోడ్డుపై బైఠాయించారు.బంద్ ఉద్రిక్తత - వాహనాల నిలిపివేత: నిరసనకారులు రోడ్డుకు అడ్డంగా కూర్చోవడంతో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. గిరిజన ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో 3కి ప్రత్యామ్నాయంగా వెంటనే కొత్త జీవో జారీ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఎన్నికల




సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, 1/70 చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీస్ బలగాలు మోహరించాయి. నిరసనకారులను రోడ్డుపై నుంచి అడ్డు తప్పించేందుకు పోలీసులు ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం పోలీసులు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ముందుకెళ్లేలా చేశారు. అయితే, బంద్ కారణంగా ప్రయాణికులు ఎవరూ లేకుండానే బస్సులన్నీ ఖాళీగా వెళ్లాయి.వర్షంలోనూ కొనసాగిన ఆందోళనలు: జిల్లాలోని జి.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకులోయ, డుంబ్రిగూడ, హుకుంపేట మండలాల్లో బంద్ కొనసాగుతోంది. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్వాహకులు రోడ్డుపైనే బైఠాయించి బంద్ నిర్వహించారు. ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పలనరస, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్నపడాల్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుందర్ రావు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.పోలవరం ఏజెన్సీలోనూ బంద్: మరోవైపు పోలవరం జిల్లా పరిధిలోని రంపచోడవరంలోనూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ కొనసాగుతోంది. ఆదివాసీ చట్టాలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన నేతలు ప్రదర్శనలు నిర్వహించారు. మన్యంలో బంద్ కారణంగా వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

# మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం

**అనంతపురం జిల్లా:** మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉపాధ్యాయులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు జిల్లాల నుంచి కర్నూలుకు చేరుకున్న టీచర్లు ఆత్మగౌరవ ప్రదర్శన పేరుతో కదం తొక్కారు. కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. టీచర్లపై రాజకీయాలు తగవంటూ హితవు: మెగా డీఎస్సీ 2025పై వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలపై ఉపాధ్యాయులు భగ్గుమన్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి కర్నూలుకు భారీగా తరలివచ్చిన టీచర్లు కొండారెడ్డి బురుజు వద్ద వైఎస్సార్సీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజు ఎక్కి తమ నియామకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.వాస్తవాలు వివరించినా పదేపదే వైఎస్సార్సీపీ తప్పుడు ఆరోపణలు చేస్తుందని



ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ నియామకాలపై కుట్రలు తగవంటూ, ప్లకార్డులు ప్రదర్శించారు. టీచర్లపై రాజకీయాలు తగవంటూ హితవు పలికారు. మెగా డీఎస్సీ నియామకాలపై కుట్రలు చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.భారీ ర్యాలీగా బయల్దేరిన ఉపాధ్యాయులు: అనంతరం కొండారెడ్డి బురుజు నుంచి కర్నూలు జిల్లా ఉపాధ్యాయులు ర్యాలీగా బయలుదేరారు. ఒక్కసారిగా టీచర్లంతా రోడ్డుపైకి రావడంతో రహదారులు కిక్కిరిశాయి. టీచర్లుగా పాఠాలు చెప్పడమే కాదు తమపై కుట్రలు చేస్తే గుణపాఠం కూడా చెబుతామంటూ నినదించారు.తొలి సంతకంతో 16 వేలకు పైగా ఉద్యోగాలు: మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ కుట్రలను తిప్పి కొట్టేందుకే ఇవాళ చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని కల్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే, ఓర్చుకోలేని వైఎస్సార్సీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16,000కు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.

# కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు

**అమరావతి, ఆగస్టు 8:** రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ', 'క్రిమినల్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించారు.గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్



రెడ్డి.. కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్‌నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వరరావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు.

# తిరుపతి సోనోవిజన్ షాపులో రూ.2 కోట్ల విలువైన ఫోన్ల చోరీ




**తిరుపతి, ఆగస్టు 08:** నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న సోనోవిజన్ షాపులో శుక్రవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. 50 యాపిల్ ఐఫోన్లు, ఇతర కంపెనీలకు చెందిన మరో 200 సెల్ ఫోన్లతోపాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులను అపహరించారు. శనివారం ఉదయం షాపు తెరిచి లోపలికి వెళ్లిన సిబ్బందికి.. వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. దీంతో ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోనోవిజన్ షాపుతోపాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన వస్తువుల విలువ దాదాపు రూ. 2 కోట్లు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో షాపు సిబ్బంది స్పష్టం చేశారు.

# అమరావతిని గ్రీన్ సిటీగా మార్చేలా ప్రణాళిక

**విజయవాడ:** రాష్ట్రంలో పర్యావరణహిత భవనాల నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు అభివృద్ధి, అనుమతి ఫీజుల్లో భారీ రాయితీలను ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు కేవలం బహుళ అంతస్తుల భవనాలకే పరిమితమైన ఈ రాయితీలను, ఇకపై చిన్న భవనాలు, సాధారణ వాణిజ్య, నివాస సముదాయాలకు కూడా వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దేశంలో మరెక్కడా లేని విధంగా : పర్యావరణ పరిరక్షణ కోసం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన గ్రీన్ బిల్డింగ్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి. నారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్‌కుమార్ ఈ విషయాలను వెల్లడించారు. హరిత భవనాల నిర్మాణానికి సంబంధించి ఐజీబీసీ ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం డెవలప్‌మెంట్ ఫీజుల్లో రాయితీలు కల్పిస్తోందన్నారు. ప్లాటినం రేటింగ్ సాధించిన భవనాలకు 20% రాయితీ గోల్డ్ రేటింగ్ సాధించిన భవనాలకు 15% రాయితీ



సిల్వర్ రేటింగ్ సాధించిన భవనాలకు 10% రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రాయితీలను అందిస్తోందని, దీంతో పర్యావరణహిత నిర్మాణాల్లో దేశంలోనే ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉండాలనేది తమ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారని అన్నారు.గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు : రాజధాని అమరావతిని అత్యుత్తమ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు రాజధానిలో ఏకంగా మూడు వేల కిలోమీటర్ల మేర వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. 30 నుంచి 35 శాతం విస్తీర్ణాన్ని కేవలం జలాశయాలు, పచ్చదనం జోన్లకే కేటాయించారని చెప్పారు. ఐజీబీసీ అమరావతి చాప్టర్ ఏర్పాటు కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే రాజధానిలో స్థలం కేటాయించిందని, అక్కడ ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ బిల్డింగ్ నిర్మించి ఆదర్శంగా నిలవాలని సీఆర్‌డీఏ అధికారులు సూచించారు.సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీసు సైతం : ఇటీవల సీఎం చంద్రబాబు ప్రారంభించిన సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీసు సైతం నెట్-జీరో ఎనర్జీ భవనంగా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు. భవన నిర్మాణ రంగంలో వాడే సిమెంట్, స్టీల్ తదితరాల వల్లే సుమారు 40% కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయని సీఐఐ, ఐజీబీసీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. 2001లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో హైదరాబాద్‌లో ఐజీబీసీకి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. నేడు అది దేశవ్యాప్తంగా 16 బిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రీన్ భవనాలకు సర్టిఫికేషన్ ఇచ్చే స్థాయికి ఎదిగిందన్నారు. వెలుతురు గాలి వచ్చేలా డిజైన్ : పాతకాలపు మండువా లోగిళ్ల తరహాలో సహజసిద్ధమైన వెలుతురు, గాలి వచ్చేలా భవనాలను డిజైన్ చేసుకోవాలని నిపుణులు సూచించారు. దీనివల్ల కరెంటు వాడకం, ఏసీల అవసరం తగ్గుతుందన్నారు. వాడిన నీటినే 70% వరకు ట్రీట్ చేసి తిరిగి వినియోగించుకునే డ్యూయల్ ప్లంబింగ్ సిస్టమ్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ ప్యానెల్స్ వాడకం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. ఐజీబీసీ సర్టిఫైడ్ భవనాల్లో ఆక్సిజన్ లెవెల్స్ సమృద్ధిగా ఉండి, నివసించే వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, ఆఫీసుల్లో ఉద్యోగుల పనితీరు పెరుగుతుందని వివరించారు. ప్రజలు, బిల్డర్లు ఇళ్లు కట్టుకున్నా, కొనుక్కున్నా ఐజీబీసీ రేటింగ్ ఉందో లేదో చూసుకోవాలని కోరారు.

# మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితి విషమం

**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరంలో యువకులు కారుతో ఢీకొట్టిన ఘటనలో బ్రెయిన్ డెడ్ అయిన మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థి ప్రియాంకకు చికిత్స కొనసాగుతోంది. ప్రియాంకకు ఆప్నియా టెస్ట్ (తీవ్రమైన గాయాలు లేదా కోమాలో ఉన్న రోగికి మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి చేసే పరీక్ష) చేయడానికి వైద్యులు యత్నించినా శరీరం సహకరించకపోవడంతో టెస్ట్‌ను విరమించారు. కిమ్స్ వైద్యులు ప్రియాంక ఆరోగ్యంపై కుటుంబసభ్యులతో చర్చించారు. ఈనెల 3న రాజమహేంద్రవరంలో ప్రియాంకతో పాటు మరో విద్యార్థి ఉన్న బైకును యువకులు కారుతో ఢీకొట్టారు. అనంతరం కారుతో ఎక్కించడంతో వైద్య విద్యార్థి ప్రియాంక తలకు తీవ్రగాయాలు అయ్యాయి.కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. ఆప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు.



అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా అని కంటతడి పెట్టుకున్నారు.అసలేం జరిగిం సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది" అని కంటతడి పెట్టుకున్నారు.అసలేం జరిగిందంటే: రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో ర్యాష్‌గా కారు నడుపుతూ ఇద్దరు పీజీ వైద్య విద్యార్థులను ఇద్దరు యువకులు ఢీకొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈనెల 3న నిందితులు ఇద్దరు మద్యం సేవించి ఏవీ రోడ్డులో ఉన్న ప్రసాదిత్యా మాల్?లో సినిమా చూసేందుకు వెళ్లారు. మద్యం సేవించినందున మాల్ సిబ్బంది వీరిని లోనికి అనుమతించలేదు. ఆ తర్వాత వేగంగా కారులో బయటకు వెళ్తూ గేటు వద్ద స్కూటీని ఢీకొట్టారు. ఆపై రోడ్డుపైకి వెళ్లే క్రమంలో మరోసారి బలంగా ఢీకొట్టి వారి మీద నుంచి కారును పోనిచ్చారు.ఈ ఘటనలో స్కూటీపై వెళ్తున్న ఇద్దరు వైద్య విద్యార్థులు గాయపడ్డారు. ప్రమాద సమయంలో స్కూటర్ వెనుక భాగంలో కూర్చున్న ప్రియాంక అనే విద్యార్థిని తలకు తీవ్ర గాయలయ్యాయి. దీంతో ఆమెను బ్రెయిన్? డెడ్?గా వైద్యులు ప్రకటించారు. నిందితులు సురావరపు దస్వంత్ ఏ1గా, ఆండ్రూ జోసఫ్ అడ్వర్డ్ ఏ2గా చేర్చి కేసు నమోదు చేశారు. మాల్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు మరో కేసు నమోదు చేసి, పోలీసులు అదుపులోకి రిమాండ్‌కు తరలించారు.

# నోళ్లు అదుపుతప్పితే ఇళ్లకు వచ్చి కొడుతాం

**అమరావతి, ఆగస్టు 8:** విమర్శలు హుందాగా చేయాలని, హద్దు మీరి నోరు పారేసుకుంటే ఇళ్లకు వచ్చి కొడతామని వైసీపీ నేత పేర్ని నానికి, ఆ పార్టీ నాయకులకు టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ వార్నింగ్ ఇచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. నిరసనల పేరుతో రోడ్లపైకి వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడితే చూస్తూ ఊరుకునేది లేదని, డీఎస్సీపై చర్చకు సిద్ధమని సవాల్ చేస్తే ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడితే సహించేది లేదని బొండా ఉమ స్పష్టంచేశారు. 'మీరు రప్పా.. రప్పా.. అంటే చూస్తూ ఊరుకోవాలా..?' అని ప్రశ్నించారు. తాము కనుక రౌడీయిజం చేస్తే



మీరు రోడ్లపై తిరగలేరని అన్నారు. 'నా టికెట్ గురించి మాట్లాడటానికి మీరెవరు?' అని నిలదీశారు. తమ అధినేత చంద్రబాబు అనుకుంటే టికెట్ ఇస్తారని చెప్పారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో తన నియోజకవర్గం టాప్-8 లో ఉందని తెలి ఆయన, ఇకపై హద్దు మీరి ప్రవర్తిస్తే ఎక్కడికైనా వచ్చి సంగతి తేలుస్తామని హెచ్చరించారు.

# సంపాదకీయం



## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్ధతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్దం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ ఘూవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ...

ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమం లో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది ముమ్మం దు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

# అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

**• అరుణాచల్ మ్యాప్‌ను విడుదల చేసిన భారత్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్8:** భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది. పర్వత ప్రాంతాలైన జో లా, రిజా లా, పుకుర్ లాతో పాటు బిసా గ్రామం కూడా కొత్త లిస్టులో ఉన్నది. హై ఆల్టిట్యూడ్ పాసేజ్‌లో థాగ్ లా ఉన్నది. 1962లో ఇదే ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కూడా అధికారికంగా మ్యాప్‌లో గుర్తించారు. చాంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న జైరాంపూర్‌ను కూడా లిస్టులో పెట్టారు. సాంబో సరోవర్, బారా కుందన్, చోటా కుందన్, దాన్ బారి, ప్రితనగర్, తెరిత్నగర్, రామ్‌నగర్, జశ్వంత్ ఘర్, సాగర్, పద్మ, జ్యోతినగర్, బైసాకి ప్రాంతాలు కొత్త లిస్టులో ఉన్నాయి. షేర్ ఏ తప్పా స్మారకం, చోటా రూపక్, బారా రూపక్, శివాజీ నగర్, సున్పురా, కమలాంగ్ నగర్, కమలాంగ్ సాంక్చురీ, బుద్ధామందిర్ కూడా జాబితాలో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశాన్ని .. జాంగ్‌నాన్ అని చైనా పిలుస్తున్నది.

# సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్

**• దేశీయంగా ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంలో కేంద్రం • ఇంధన అవసరాలు తీర్చుకునేలా ప్రణాళికలు**



**న్యూఢిల్లీ,ఆగస్ట్8:** దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో సీఎన్‌జీలో కూడా బయోగ్యాస్‌ను మిళితం చేసి వినియోగదారులకు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర మంత్రివర్గం రూ.23,731 కోట్ల వ్యయంతో గోబర్ధన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశీయంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని పెంచడంతో పాటు, దిగుమతి చేసుకునే సహజ వాయువుపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం. గోబర్ధన్ అంటే సేంద్రియ గ్యాస్. ఈ పథకాన్ని 2027 నుంచి 2036 ఆర్థిక సంవత్సరాల మధ్య అమలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా పెంచడం, ఆ గ్యాస్‌ను సీఎన్‌జీ నెట్‌వర్క్‌లో వినియోగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కంప్రెస్డ్ బయోగ్యాస్ ను పశువుల పేడ, పంట అవశేషాలు, పురపాలక వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, చెరకు కర్మాగారాల వ్యర్థాలు వంటి సేంద్రీయ పదార్థాల నుంచి ఉత్పత్తి చేస్తారు. శుద్ధి పక్రియ అనంతరం ఈ గ్యాస్ రసాయనికంగా సహజ వాయువుకు చాలా దగ్గరగా ఉంటుంది. అందువల్ల ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ, పీఎన్‌జీ పంపిణీ వ్యవస్థల ద్వారానే దీన్ని సరఫరా చేయవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిఎన్‌జి కార్ల యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బయో-గ్యాస్ రసాయనిక లక్షణాలు సహజ వాయువుకు సమానంగా ఉండటంతో వాహనాల్లో ఎలాంటి ఇంజిన్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్ అవసరం ఉండదు. పెట్రోల్‌లో ఇ20 వినియోగానికి ప్రత్యేక ఇంజిన్ అవసరమైనట్లు గా, బయో-అఔఊ విషయంలో అలాంటి నిబంధనలు ఉండవు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం నగర గ్యాస్ పంపిణీ సంస్థలకు బయోగ్యాస్ మిశ్రమం తప్పనిసరి కానుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 3 శాతం బయోగ్యాస్ మిశ్రమంతో ప్రారంభించి, 2027-28లో 4 శాతానికి, 2028-29 నుంచి 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. పథకం అమలుతో దేశీయంగా బయో-గ్యాస్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే దశాబ్దంలో బయోగ్యాస్ ఉత్పత్తి దాదాపు 10 రెట్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో విదేశాల నుంచి సహజ వాయువు దిగుమతులపై ఆధారపడటం తగ్గి, దేశ విదేశీ మారక వ్యయాన్ని కూడా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ÷ఙంద్రీయ వ్యర్థాలను వినియోగించి ఇంధనం ఉత్పత్తి చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణ మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది. అదే సమయంలో రైతులకు పంట అవశేషాలు, పశువుల పేడ వంటి వనరుల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశాలు కూడా ఈ పథకం ద్వారా ఏర్పడనున్నాయి. దేశంలో స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా గోబర్ధన్ పథకం కీలక అడుగుగా భావిస్తున్నారు.

# ఎంతోకాలం యుద్ధంతో తీవ్ర నష్టం



**• ఇరాన్ యుద్ధం నుంచి బయటపడడమే మేలు**
**• ట్రంప్‌నకు జనరల్ డాన్ కేన్ సహా ఇచ్చినట్లు ప్రచారం**

**వాషింగ్టన్,ఆగస్ట్8:** గత ఐదు నెలలుగా ఇరాన్‌తో సాగిస్తోన్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు తరిగిపోతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలని స్వదేశంలో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే అగ్రరాజ్య జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ ట్రంప్కార్యవర్గానికి కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నుంచి ఇకనైనా బయటపడాలని.. లేదంటే ప్రతికూల ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధం స్వల్పకాలికంగా ఉండాల్సింది. ఇప్పటికే అది ఆ దశను దాటేసింది. పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రతరం చేయడానికి మనకు అందుబాటులో ఉన్న సైనిక చర్యలు ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. కేవలం వైమానిక శక్తితోనే నిర్దేశిత లక్ష్యాలను మనం సాధించలేం. అందుకే ఇకనైనా, ఈ యుద్ధం నుంచి బయటకు వచ్చే మార్గాలను అన్వేషించాలని ట్రంప్ సలహాదారులకు డాన్ కేన్ ప్రైవేటుగా చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే విషయం గురించి ఆయన పలువురు క్యాబినెట్ అధికారులు, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తోనూ చర్చలు జరిపారట. ఇరాన్‌లో భూతల దాడులకు విముఖత చూపుతోన్న అధ్యక్షుడు ట్రంప్.. దానికి బదులుగా వైమానిక దాడులను మరింతగా పెంచుతామని ఇటీవల కాలంలో పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. ఈ హెచ్చరికలతో ఇరాన్‌ను ఒప్పందానికి తీసుకురావొచ్చని ఆయన విశ్వసిస్తున్నారు. అయితే, సుదీర్ఘకాలంగా వైమానిక దాడులు చేపడుతుండటంతో అగ్రరాజ్య ఆయుధ నిల్వలు భారీగా తగ్గిపోతు న్నాయి. ఇప్పటికే 80 శాతం మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ ఇంటర్‌సెప్టర్లు, దాదాపు సగం పేట్రియాట్ క్షిపణులు కరిగిపోయినట్లు ఇటీవల కథనాలు వచ్చాయి. అయితే, వీటిని ట్రంప్ కొట్టిపారేశారు. తమ వద్ద పెద్ద ఎత్తున ఆయుధ నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు.



## మళ్లీ బంగారం ధరల పరుగు

**హైదరాబాద్,ఆగస్ట్8:** గత కొద్దిరోజుల నుంచి బంగారం ధరలు మళ్లీ వరుసగా పెరుగుతూ పోతున్నాయి. కూడా బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1090 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 1000 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 820 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,52,350 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,39,650 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,14,260 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

ఆదివారం, ఆగస్టు 09, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



# కలలో స్వామివారి సాక్షాత్కారం- శ్రీనివాస మంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారో తెలుసా?

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అతి ప్రాచీన ఉత్సవమైన సాక్షాత్కార వైభవోత్సవాలు జులై 17 నుంచి జూలై 19 వరకు వైభవంగా జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, స్నపన తిరుమంజనం, వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అసలు సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏంటి, ఈ ఉత్సవాల విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



### సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏమిటి?

పూర్వం ఒక అర్చకుడి కలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు సాక్షాత్కరించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేసి పూజలు నిర్వహించాల్సిందిగా ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతుంది. స్వామివారు సాక్షాత్కరించిన ఆ పవిత్రమైన రోజును పురస్కరించుకుని ఏటా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

### సాక్షాత్కార వైభవోత్సవాలు ఎప్పుడు?

జూలై 17, శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 19, ఆదివారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఏ రోజు ఎలాంటి సేవలు, ఉత్సవాలు జరగనున్నాయి చూద్దాం.
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభంశ్రీనివాస మంగాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జులై 14, మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగుతుంది. తిరిగి మధ్యాహ్నం 12.30 నుంచి భక్తులను యధావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.జూలై 20వ తేదీ ఉదయం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర జరుగుతుంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య పార్వేట ఉత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆస్థానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస మంగాపురం క్షేత్రం గురించి కొన్ని ముఖ్య విషయాలు ప్రస్తావించుకుందాం.

### బుగ్గన చుక్కతో నిత్యపెళ్లికొడుకుగా

సహజంగానే శ్రీ వేంకటేశ్వరస్వామి మహా సౌందర్యవంతుడు. మనోహరమైన ఆయన మూలమూర్తిని చూడగానే మనసు పులకించి పోతుంటుంది. శ్రీనివాసుడు అలంకారప్రియుడు కావడం వల్ల, వివిధ రకాల పూలమాలికలతోను అనేక రకాల ఆభరణాలతోను కనువిందు చేస్తుంటాడు. ఇక పూలమాలికలు ఆభరణాలతో పాటు బుగ్గన చుక్క గల వేంకటేశ్వరుడు ఒక్క శ్రీనివాస మంగాపురంలోనే దర్శనమిస్తూ ఉంటాడు.

### పురాణ ప్రాశస్త్యం

చారిత్రక నేపథ్యం గల శ్రీనివాస మంగాపురం క్షేత్రం తిరుపతి సమీపంలో విలసిల్లుతోంది. కొత్త పెళ్లి కొడుకుగా ఆ వైకుంఠనాథుడిని దర్శించి తరించి పోయే మహద్భాగ్యం భక్తులకు ఒక్క ఈ క్షేత్రంలోనే కలుగుతుంది. ఇక కొత్త పెళ్లి కూతురైన అమ్మవారు ఆయన వక్షస్థలంలోనే కొలువై మురిసిపోతుంటుంది. అమ్మవారికి చీరసారెలు పెట్టి, ఇక్కడి నుంచే పుట్టింటి వారు తిరుమలకు సాగనంపినట్టు తెలుస్తోంది. అందుకే ఈ క్షేత్ర సందర్శనకు వచ్చిన వారు ఇక్కడి పవిత్రమైన నేలను కళ్లకు అద్దుకుని పులకించిపోతారు.

### సుందరమూర్తి

వేంకటేశ్వరస్వామి ఎంతటి అందగాడు అనే విషయం శ్రీనివాసమంగాపురంలో మూలమూర్తిని చూస్తే తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోన్న ఈ క్షేత్రంలో గర్భాలయం నిండుగా నిలువెత్తు రూపంలో కనిపించే ఈ స్వామివారిని దర్శించడం మరపురాని అనుభూతి. ఆలయ ప్రాంగణంలో విశాలమైన పుష్కరిణి, స్వామివారిని ఊరేగించే రథం కనిపిస్తుంటాయి. ఇక ఎత్తయిన రాజగోపురం, పొడవైన ప్రాకారాలు, ప్రాకార మంటపాలు ఆలయ వైభవాన్ని ఉంటాయి.

### స్థలపురాణం

ఆలయ నిర్మాణం స్వామి వారి పట్ల ఆనాటి రాజులకు గల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటుంది. స్వామివారు అమ్మవారిని వివాహం చేసుకుని తిరుమల కొండకు వెళుతూ ఇక్కడ కొంతకాలం పాటు విడిది చేసినట్టుగా స్థలపురాణం చెబుతోంది. ఆ సమయంలో ఇంద్రాది దేవతలు మహర్షులు ఈ క్షేత్రానికి వచ్చి శ్రీనివాసుని సేవించుకునేవారంట! ఆ తరువాత శ్రీవారు అమ్మవారిని వెంటబెట్టుకుని తిరుమల కొండపైకి చేరుకున్నాడు.

### నూతన దంపతులు దర్శించాల్సిన క్షేత్రం

శ్రీనివాసుడు, పద్మావతి దేవి నూతన దంపతులుగా విడిది చేసినందున ఆనాటి నుంచి ఈనాటి వరకూ నూతన దంపతులు ముందుగా ఈ క్షేత్రానికి వచ్చి ఇక్కడి వేంకటేశ్వరుడిని అలమేలుమంగమ్మను దర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందుతుంటారు. ఆ తరువాతనే తిరుమల కొండపైకి చేరుకుంటూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన సంతాన సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో వైవాహిక జీవితం సాగిపోతుందని భక్తుల విశ్వాసం.మనం కూడా శ్రీనివాస మంగాపురంలో జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను తిలకించడానికి తరలి వెళ్దాం. శ్రీనివాసుని సకల శుభాలు పొందుదాం.

# మీ భర్తలో ఈ లక్షణాలు ఉన్నాయా? - జీవితాంతం వదులుకోవద్దట!



ప్రేమైనా, పెళ్లైనా.. నచ్చితే ముందుకెళ్లడం, నచ్చకపోతే విడిపోవడం ఈ తరం జంటలకు కామనైపోయింది. అయితే, ఇలా విడిపోయే క్రమంలో ఒకరి కోసం మరొకరు చేసిన మంచి పనులు, త్యాగాలు సైతం గుర్తుకు రావు. వాస్తవానికి, ఇలా ఆఖరి మెట్టు దిగే ముందు ఒక్కసారి వాటికి గుర్తుకు తెచ్చుకుంటే చాలా వరకు బ్రేకప్? లేదా విడాకులు తగ్గుతాయంట న్నారు నిపుణులు. భాగస్వామిలోని ఈ సానుకూలతల్ని అంగీకరించి.. కుదిరితే వారు చేసిన పొరపాట్లను క్షమించగలిగితే బంధాన్ని నిలుపుకోవచ్చని చెబుతున్నారు.
అంతకన్నా కావాల్సిందేముంది? : ప్రతి భర్త విజయం వెనుక భార్య ఉన్నట్లే.. ప్రతి భార్య విజయంలో భర్తదీ కీలక పాత్ర ఉంటుందట. ఈ క్రమంలో ఇంటా, బయటా వారు అందించే ప్రోత్సాహమే పరోక్షంగా భార్య ఉన్నతికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, అందరూ ఇలాగే ఉండాలనేమీ లేదట. కొందరు భార్య మాటలకు, వారు తీసుకునే నిర్ణయాలకు తగిన గౌరవం ఇవ్వకపోవచ్చట. మరికొందరు కెరీర్ పరంగానూ వారిని నిరుత్సాహపరచచ్చుట. ఈ క్రమంలో మిమ్మల్ని ప్రతి విషయంలో ప్రోత్సహించే వ్యక్తి తోడుగా ఉన్నంత వరకు ఇక మీకు తిరుగుండదంటున్నారు నిపుణులు. అందుకే, పరిస్థితులు ఎలా ఉన్నా సరే, ఇలాంటి భర్తని వదులుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు.
కోపాన్ని ఆపుకోలేక పిల్లలను కొడుతున్నారా? - ఇలా ట్రై చేయండి!
నువ్వు- నేను ఒకటే : "భార్యాభర్తలిద్దరూ ప్రతి విషయంలో సమానమే" అంటే కొంతమంది ఒప్పుకోరు. వారి కంటే తమ భాగస్వామి ఓ మెట్టు కిందే ఉండాలని, ఉద్యోగం చేసినా సంపాదనలోనూ తానే ఓ మెట్టు పైనుండాలని అనుకునే వారూ ఉంటారట. ఇలాంటి దంపతుల్లో సఖ్యత లేదా మానసిక ప్రశాంతత లోపిస్తుందంటున్నారు నిపుణులు. ఇదే వారి మధ్య గొడవలకు దారి తీస్తుందని చెబుతున్నారు. ఒకవేళ భార్యలు సర్దుకుపోయినా చాలామంది భర్తలు వారిపై అధిపత్యం ప్రదర్శిస్తుంటారట. ఇదిలా ఉంటే.. ప్రతి విషయంలోనూ భార్య తనతో సమానమేనన్న ధోరణి కొంతమంది భర్తల్లో కనిపిస్తుంటుందని తెలియజేస్తున్నారు. అలాంటి వారు ఇంటా - బయటా తన భార్యకు అన్ని విషయాల్లో తోడ్పటునందిస్తారని వివరిస్తున్నారు. ఈ పని భార్యలే చేయాలి.. ఇది పురుషులు చేయకూడదన్న నియమాలేవీ వారికి ఉండవట. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు.. తాము ఈ స్థాయికి చేరుకోవడానికి తమ భర్త అందించిన ప్రోత్సాహం, సమానత్వం కూడా ఓ కారణమని చెప్పడం చూస్తుంటాం. కాబట్టి, మీ భాగస్వామి కూడా ఎలాంటి భేషజాల్లేకుండా ఇలాంటి సమానత్వం చూపిస్తే.. మీరు అదృష్టవంతులన్నట్లే!నేనున్నాననీ.. నీకేం కాదనీ! : పెళ్లిలో వధూవరులు ఒకరికొకరు ప్రమాణాలు చేసుకోవడం అందరికీ తెలిసిందే! సుఖదుఃఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటానని ప్రమాణం చేసుకోవడం కూడా వీటిలో ఒకటి. అయితే, పెళ్లైన కొత్తలో కొన్నాళ్లు దీన్ని పాటించినా.. ఆ తర్వాత మాత్రం దీన్ని పూర్తిగా పక్కన పెట్టేసే వారూ లేకపోలేదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో భాగస్వామి సంతోషాల్లో పాలుపంచుకొని.. తనకు కష్టం వచ్చినప్పుడు వదిలేసే వారు కొందరుంటారట. వాస్తవానికి, ఇలాంటి వాళ్లు తోడుగా ఉన్నా లేకపోయినా ఒక్కటే అనిపిస్తుంటుందట. ఈ లోటే అనుబంధాలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, మీ భర్త ఇందుకు భిన్నం అని మీరు అనుకుంటే.. 'సంతోషాల్లో తోడున్నట్లే బాధల్లోనూ ఓదార్పునిస్తాడు. తానున్నానన్న భరోసా కల్పిస్తాడని' మీరు అనుకుంటే.. ఇలాంటి మంచి మనిషిని వదులుకోవద్దని సూచిస్తున్నారు.మిమ్మల్ని మీరుగా : పెళ్లయ్యాక తమ భాగస్వామి తమకు నచ్చినట్లుగా మారాలని చాలామంది అనుకుంటారు. అయితే, అవి ఎలాంటి మార్పులు అనేవే ఇక్కడ ముఖ్యమట. మిమ్మల్ని కట్టడి చేస్తున్నారా? లేదంటే మీ మంచికే ఆ మార్పు కోరుకుంటున్నారా? అనేది ఆలోచించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వ్యక్తిగతంగా- ఆర్థికంగా- వృత్తిపరంగా మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరిగ్గా లేకపోతే సరిచేయడం కూడా మంచిదే! ఇలా మీకు తెలిసో, తెలియకో తప్పటడుగులు వేయకుండా జాగ్రత్త పడుతున్నారంటే.. మీ భర్తకు మీరంటే ఎంత ప్రేమో అర్థం చేసుకోవాలంటున్నారు నిపుణులు.ఇలా భార్యలే కాదు, భర్తలూ తమ భాగస్వామి మంచి మనసును అర్థం చేసుకోవాలట. ప్రతి విషయంలోనూ ప్రోత్సాహం అందించడం, వారితో పాటు ఇంటి బాధ్యతల్ని-వృత్తి బాధ్యతల్ని సమానంగా పంచుకోవడం, మీకంటూ కొన్ని విషయాల్లో ప్రైవసీ కల్పించడం, మిమ్మల్ని అమితంగా ప్రేమించడం.. ఇలాంటి వారిని అసలు విడిపెట్టవద్దని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తమ జీవితాలను బ్యాలన్స్ చేసుకునే క్రమంలో ఇద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటే.. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ఆ సంసార నావ సాఫీగా ముందుకు సాగిపోతుందని పేర్కొంటున్నారు.

# శయనముద్రలో దర్శనమిచ్చే వేంకటేశ్వరస్వామి- ఆ ఆలయం విశేషాలు ఇవే!

వేంకటేశ్వరస్వామి కొండలపైనే ఎక్కువగా ఆవిర్భవిస్తూ ఉంటాడు. అయితే ఎక్కడ వెలసినా స్వామి విగ్రహం మాత్రం స్థానక మూర్తిగానే అంటే నిలుచున్న భంగిమలోనే దర్శనమిస్తుంది. కానీ ఒక క్షేత్రంలో వెలసిన వేంకటేశ్వర స్వామి చాలా ప్రత్యేకం. ఇక్కడ స్వామి శయనముద్రలో దర్శనమివ్వడం విశేషం. ఈ అరుదైన ఆలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.



శయనముద్రలో శ్రీనివాసుడు
సహజంగా వేంకటేశ్వరస్వామి ప్రకృతి ప్రేమికుడిగా కనిపిస్తాడు. ఎందుకంటే స్వామి ఎప్పుడు పచ్చని కొండలపైనే ఎక్కువగా ఆవిర్భవిస్తూ ఉంటాడు. అలా స్వామివారు తిరుమల కాకుండా కొండపై వెలసిన మరో క్షేత్రమే 'అమ్మపేట'. ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలో ఉండే అమ్మపేట క్షేత్రంలో శ్రీనివాసుడు శయనముద్రలో కొండపై వెలసి భక్తులను అనుగ్రహిస్తున్నాడు. ఈ గ్రామంలోకి ప్రవేశించగానే దూరంగా కొండపై వెలసిన ఆలయం కనిపిస్తుంది.
అతి పెద్ద బండరాళ్ల సముదాయం
సాధారణంగా కొండ అంటే కొన్ని చిన్న చిన్న బండరాళ్ల సముదాయంగా ఉంటుంది. కానీ అమ్మపేటలో మాత్రం అతి పెద్ద బండరాళ్లు దర్శనమిస్తాయి. ఒకే చోట నిలుచుని ఒక బండరాయిని పూర్తిగా చూడలేం అంటే అవి ఎంత పెద్ద బండరాళ్లో అర్థం చేసుకోవచ్చు.
బండరాళ్ల నడుమ వెలసిన కోనేటిరాయడు
కొండపై భాగంలో ఒక పెద్ద బండరాయి వేదికగా, మరో పెద్ద బండరాయి పైకప్పుగా ఉంటే ఆ రెండింటి మధ్యలో వేంకటేశ్వరస్వామి శయనముద్రలో వెలసి ఉండడం విశేషం. ఇక్కడ వేంకటేశ్వర స్వామి వెలిగొండ వేంకటేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఈ స్వామి స్వయంభువు అని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.
స్థల పురాణం
కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వామివారు ఒక భక్తుడికి స్వప్నంలో దర్శనమిచ్చి తన ఉనికిని తెలిపి, తానున్న ప్రదేశం ఆనవాళ్లను తెలియజేశాడంట! అలా ఇక్కడ స్వామివారు వెలుగులోకి వచ్చినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.
పురాణ ప్రాశస్త్యం
రామాయణం ప్రకారం సీతారాములు భద్రాచలం వెళ్తూ మార్గమధ్యంలో ఈ ప్రదేశంలో కొంతసేపు విశ్రమించారని తెలుస్తోంది. ఇందుకు నిదర్శనంగా ఇక్కడ సీతమ్మవారి పాదముద్రలు కూడా చూడవచ్చు. సీతమ్మ వారి పాదస్పర్శతో పునీతమైన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి 'అమ్మపేట' అని పేరు వచ్చిందని స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.
ఆలయ విశేషాలు
కొండపైకి చేరుకోవడానికి మెట్ల మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. మెట్లు ఎక్కేటప్పుడు రెండువైపులా ఆధారం కోసం ఎవరో పేర్చినట్లుగా బండరాళ్లు ఉండడం విశేషం. ఇది భగవంతుని లీలావిశేషమే అని స్థానికులు భక్తిపారవశ్యంతో చెబుతారు. చుట్టూ పంట పొలాల మధ్య ఎవరో తెచ్చి పెట్టినట్లుగా ఉండే ఈ కొండ ప్రత్యేకంగా ఉంటుంది. దూరం నుంచి పరిశీలనగా చూస్తే ఈ కొండ ఏనుగు ఆకారంలో ఉంటుంది. సరిగ్గా ఏనుగు తల పైభాగంలో వేంకటేశ్వర స్వామి ఆలయం వెలసి ఉండడం విశేషం. శ్రీనివాసుని శిరస్సున మోస్తున్న గజేంద్రుని వలే ఈ కొండ దర్శనమిస్తుంది.
శయనముద్రలో శ్రీనివాసుడు
కొండపై రెండు బండరాళ్ల మధ్యలో ఉన్న గర్భాలయంలో వేంకటేశ్వర స్వామి శయన భంగిమలో దర్శనమిస్తాడు. అలసిపోయి సేదదీరుతున్నట్టుగా ఈ స్వామి కనిపిస్తాడు. అనంతపద్మనాభస్వామి మాదిరిగా వేంకటేశ్వరస్వామి వెల్లకిల పడుకుని ఉండటం ఇక్కడి విశేషం. శయనముద్రలో ఉన్న వేంకటేశ్వర స్వామి మూర్తి 6 అడుగులకు పైనే ఉంటుంది. రెండు కొండరాళ్ల మధ్య వెలసిన స్వామిని దర్శించుకోవాలంటే భక్తులు వంగుతూ లోపలకు వెళ్లాల్సి ఉంటుంది. అర్చక స్వాములు కూడా బండరాళ్ల మధ్యలో నుంచి దూరి వెళ్లి నిత్యపూజలు నిర్వహిస్తుంటారు. అయితే స్వామివారు శయనించిన ప్రదేశం మాత్రం ఇరుకుగా లేకుండా విశాలంగా ఉంటుంది. తులసి మాలలతో స్వామి వారికి నిత్యం చేసే అలంకారం మనోహరంగా ఉంటుంది.
శ్రీనివాసుని విహారం కోసం విమానం
ఈ కొండ పైభాగంలో ఒక వైపున పొడవైన బండరాయి 'విమానం' ఆకారంలో కనిపిస్తుంది. దీనిపైనే స్వామివారు ముల్లోకాలు విహరిస్తూ ఉంటారని భక్తులు విశ్వసిస్తుంటారు.
ఇతర విశేషాలు
కొండ దిగువున స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించే మండపం ఉంటుంది. మరోవైపు స్వామి పుష్కరిణి ఉంటుంది. స్వామి వారి పూజలకు, అభిషేకాలకు ఈ తీర్థ జలాన్నే వినియోగిస్తారు.
పూజోత్సవాలు
శయన శ్రీనివాసునికి నిత్య నైమిత్తిక పూజలు ఆగమ శాస్త్రానుసారం గా జరుగుతాయి. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు స్వామివారి కళ్యాణం వైభవంగా జరుగుతుంది. అలాగే రథసప్తమి రోజు తిరుమల తరహాలో స్వామివారికి ప్రత్యేక సేవలు జరుగుతాయి. ఈ సమయంలో చుట్టపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకుని ధన్యులవుతారు.
శుభకరం ఈ దర్శనం
అమ్మపేట శయన శ్రీనివాసుని దర్శించుకోవడం వలన సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. మనం కూడా అమ్మపేట శయన శ్రీనివాసుని దర్శించుకుందాం... సకల శుభాలు పొందుదాం. ఓం నమో వేంకటేశాయ!
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న

# రోబోటిక్ రంగంలో గూగుల్ సంచలనం- మనిషి శరీరంలా కదలగల 'జెమిని రోబోటిక్స్ 2'!




రోబోటిక్ రంగంలో గూగుల్ సరికొత్త సంచలనానికి తెరలేపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రీసెర్చ్ ల్యాబ్ 'గూగుల్ డీప్‌మైండ్' హ్యూమనాయిడ్ (మనిషి రూపం ఉన్న) రోబోల కోసం అత్యంత శక్తివంతమైన మూడు ూ× మోడళ్లను పరిచయం చేసింది. సాధారణంగా ఇరుకైన ప్రదేశాలలో వంగడం, నడవడం, బ్యాలెన్స్ చేసుకోవడం వంటి శారీరక కదలికలు రోబోలకు చాలా క్లిష్టమైన ప్రక్రియలు. అయితే, ఈ 'జెమిని రోబోటిక్స్ 2' మోడళ్లు రోబోల పనితీరును సరికొత్త స్థాయికి తీసుకెళ్తాయని గూగుల్ పేర్కొంది.
గత వెర్షన్లతో పోలిస్తే, ఈ కొత్త ూ× మోడల్ రోబోల పైభాగంతో పాటు పూర్తి శరీర కదలికలను (ఔష్ఠశీశ్రీవ-ఎశీఎఎ ఎశీఱశీఅం) అత్యంత కచ్చితత్వంతో నియంత్రించగలదని చెబుతోంది. దీనివల్ల రోబోలు కేవలం చిన్నపాటి పనులకే పరిమితం కాకుండా, వందలాది దశలతో కూడిన క్లిష్టమైన గృహ అవసరాలను సైతం స్వయంచాలకంగా (ూబశీఎఖ్వ) పూర్తి చేయగలవని సంస్థ వెల్లడించింది. ఇప్పుడు ఒక్కొక్క మోడల్? గురించి వివరంగా తెలుసుకుందాం రండి.1. జెమిని రోబోటిక్స్ 2- పూర్తి శరీర కదలికలు: జెమిని రోబోటిక్స్ 2 అనేది ఒక వినూత్నమైన 'విజన్-లాంగ్వేజ్-యాక్షన్ మోడల్. ఇది చూసే దృశ్యాలను నం చెప్పే భాషను ) రోబోట్ కదలికలుగ మారుస్తుంది.పూర్తి నియంత్రణ: ఈ మోడల్ హ్యూమనాయిడ్ రోబోల కాళ్ల నుంచి వేలికొనల వరకు అత్యంత కచ్చితత్వంతో నియంత్రించగలదు.ఉదాహరణకు: 'అప్ట్రానిక్' సంస్థకు చెందిన 'అపోలో 2' రోబోను నియంత్రిస్తున్నప్పుడు.. దానికి "కింది అరలో ఉన్న పచ్చటి డబ్బాలో వాటరింగ్ కాన్ పెట్టు" అని ఆదేశిస్తే చాలు. అది ఆ మాటలను అర్థం చేసుకుని, ఆ పాత్రను చేతిలోకి తీసుకుని, షెల్ఫ్ వైపు నడుచుకుంటూ వెళ్లి, సరిగ్గా ఆ డబ్బాలో ఉంచుతుంది.చాకచక్యం (): అపోలో 2 రోబోకు ఉన్న 5 వేళ్లు, 22-డిగ్రీల ఫ్రీడమ్ కలిగిన చేతులను నియంత్రిస్తూ.. తాడు ముడి వేయడం లేదా జిప్‌లాక్ బ్యాగును సీల్ చేయడం వంటి పనులను కూడా ఇది చేయించగలదు. అలాగే సాధారణ రెండు వేళ్లు ఉన్న గ్రిప్పర్లను ఉపయోగించి వస్తువులను ఒకదాని పక్కన ఒకటి ఖాళీ లేకుండా గట్టిగా అమర్చడం వంటి పనులను కూడా చేయగలదు. 2. 'జెమిని రోబోటిక్స్ జు= 2'- ఆలోచించే శక్తి, భాగస్వామ్యం: ఇది ఒక 'ఎంబోడీడ్ రీజనింగ్' (జు=), 'విజన్ లాంగ్వేజ్ మోడల్' (ూవీ). ఇది ఒక స్వతంత్ర ఏజెంట్‌లా (సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే శక్తితో) పనిచేస్తుంది.నిర్ణయాధికారం: దీని సహాయంతో రోబోలు మనుషులతో మాట్లాడగలవు, భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకోగలవు, కొన్ని నిమిషాల పాటు సాగే వందలాది దశలతో కూడిన క్లిష్టమైన గృహ అవసరాలను సైతం స్వయంచాలకంగా ప్లాన్ చేసుకోగలవు.మల్టీ-రోబోట్ కొలాబరేషన్: రోబోలు ఒక టీమ్‌లా కలిసి పనిచేసే సరికొత్త సామర్థ్యాన్ని ఇది పరిచయం చేసింది. దీనివల్ల వేర్వేరు రకాల రోబోలు పరస్పరం మాట్లాడుకుంటూ, ఒకే రోబోట్ ఒంటరిగా చేయలేని అత్యంత సంక్లిష్టమైన పెద్ద పనులను సైతం కలిసికట్టుగా పూర్తి చేయగలవు. 3. 'జెమిని రోబోటిక్స్ ఆన్-డివైస్ 2'- లోకల్ రన్నింగ్: ఇది రోబోటిక్ పరికరాలపై నేరుగా () రన్ అవ్వడానికి ఆప్టిమైజ్ చేసిన గూగుల్ అత్యంత సమర్థవంతమైన మోడల్.ఇంటర్నెట్ అవసరం లేదు: రోబోలు ఎటువంటి ఇంటర్నెట్ కనెక్టివిటీ లేదా నెట్‌వర్క్ ఆలస్యం లేకుండా వేగంగా పనిచేయాల్సిన పరిస్థితుల్లో ఇది ఎంతో సహాయపడుతుంది.త్వరగా అలవాటు పడటం: జెమిని రోబోటిక్స్ 1.5 లోని "మోషన్ ట్రాన్స్ఫర్" (కదలికలను బదిలీ చేసే) సాంకేతికత ఆధారంగా దీన్ని రూపొందించారు. దీని సహాయంతో, ఈ మోడల్ కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే.. కేవలం 200 కంటే తక్కువ ఉదాహరణల డేటాతో సరికొత్త రోబోల శరీరాలకు సులభంగా అలవాటు పడిపోగలదు. రోబోట్ ఆకారం, దాని సెన్సార్లు, కదలికల పరిధుపరిధులు పూర్తిగా భిన్నంగా ఉన్నప్పటికీ ఇది అద్భుతంగా పనిచేస్తుందని గూగుల్ డీప్‌మైండ్ చెబుతోంది.
ప్రస్తుతానికి ఈ రోబోల కదలికల వేగం ఇంకా పెరగాల్సి ఉన్నప్పటికీ.. మనుషుల స్థాయి కచ్చితత్వాన్ని, వేగాన్ని అందుకోవడానికి తమ పరిశోధనలను మరింత ముందుకు తీసుకెళున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇది భవిష్యత్తులో మన దైనందిన జీవితాలను, పారిశ్రామిక రంగాన్ని శాసించే సరికొత్త 'హ్యూమనాయిడ్ విప్లవానికి' నాంది పలకడమే కాకుండా.. రోబోల వాడకాన్ని పూర్తిగా మార్చగలదు.

# వామప్ మ్యాచ్‌లో పోరాడుతోన్న భారత్



శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా జరుగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత్ పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 90 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. భారత్ ఇంకా శ్రీలంక కంటే 6 పరుగుల వెనుకంజలో ఉంది. రెండో రోజు ఆటలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. విశ్వ ఫెర్నాండో వేసిన తొలి ఓవర్ రెండో బంతికే యశస్వి జైస్వాల్(0).. దిలుమ్ సుదీర్‌కు క్యాచ్ ఇచ్చి సిల్వర్ డక్‌గా వెనుదిరిగాడు. వైడ్‌బాల్‌ను వెంటాడి మరీ మూల్యం చెల్లించుకున్నాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో పాటు, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడి రెండో వికెట్‌కు 96 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీకి చేరువైన కేఎల్ రాహుల్(40)ను నువాంత క్లీన్ బౌల్డ్ చేశాడు.రవీంద్ర జడేజా సాయంతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన దేవదత్ పడిక్కల్ 121 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఆ మరుసటి బంతికే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దాంతో క్రీజులోకి రిషభ్ పంత్ వచ్చాడు. కానీ అతను ఐదు బంతుల్లో 2 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్ కూడా ఆ కాసేపటికే క్యాచ్ ఔటయ్యాడు. ఈ ఇద్దరినీ స్పిన్నర్ రమేష్ మెండీస్ పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 174 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జడేజా, మానవ్ సుతార్ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 76 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ అనంతరం రవీంద్ర జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. కుల్దీప్ యాదవ్(1) గాయంతో తప్పుకున్నాడు. మహమ్మద్ సిరాజ్(1) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సరాన్ష్ జైన్(22) పరుగుల తర్వాత రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. దేవదత్ పడిక్కల్ తిరిగిన బ్యాటింగ్‌కు వచ్చాడు. గుర్నూర్ బ్రార్‌తో కలిసి అతను రెండో రోజు ఆటను ముగించాడు.

# టీమిండియాకు గాయాల బెడద



శ్రీలంక పర్యటనలో ఉన్న టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో ఈ పర్యటనకు దూరం కాగా.. జాగా ఈ జాబితాలో సాయి సుదర్శన్ చేరాడు. కాలి బొటన వేలి గాయంతో ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. భారత్-ఏ తరపున శ్రీలంక-ఏతో జరిగిన సిరీస్‌లో సాయి సుదర్శన్ కాలి వేలికి గాయమైంది. అయినా శ్రీలకంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సాయి సుదర్శన్‌ను ఎంపిక చేసిన సెలెక్టర్లు.. ఫిట్‌నెస్ నిరూపించుకుంటే సిరీస్‌లో కొనసాగుతాడని తెలిపారు. అయితే తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో సాయి సుదర్శన్ గాయం తగ్గలేదని తేలింది. దాంతో అతను ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సి వచ్చింది. అయితే సాయి సుదర్శన్ దూరమవ్వడంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఆ సమయంలోనే అతనికి రిప్లేస్‌మెంట్‌గా మరో ఆటగాడిని ఎంపిక చేయవచ్చు. సాయి సుదర్శన్ స్థానంలో తెలుగు తేజం షేక్ రషీద్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన షేక్ రషీద్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ముఖ్యంగా టాపార్డర్ బ్యాటర్‌గా అతని రికార్డ్స్ మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటి వరకు 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షేక్ రషీద్ 46.64 సగటుతో 1959 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక-ఏ జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లోనూ షేక్ రషీద్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 63, 20, 45 పరుగులతో రాణించాడు. అయితే షేక్ రషీద్‌కు సర్ఫరాజ్ ఖాన్‌తో పోటీ నెలకొంది. అయితే ఐపీఎల్ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ ఎలాంటి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడలేదు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం లభిస్తుంది. సెలెక్టర్లు సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు షేక్ రషీద్ పేర్లను సాయి సుదర్శన్‌కు రిప్లేస్‌మెంట్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రుతురాజ్ గైక్వాడ్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



# ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

**● వరుసగా రెండో ఏడాది హెడ్ కైవసం**

ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పరుస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు.ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి త్రుటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.

# లియోనల్ మెస్సీ హత్యకు కుట్ర..



ఇటీవల ముగిసిన ఫిఫా ప్రపంచకప్ 2026 సందర్భంగా అర్జెంటీనా స్టార్, ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీ హ్యాతకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఈ అర్జెంటీనా దిగ్గజాన్ని లక్ష్యంగా చేసుకొని టెర్రర్ అటాక్ ప్లాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. లియోనెల్ మెస్సీని హత్య చేయాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని స్పానిష్ న్యూస్ పేపర్ కథనం ప్రచురించింది. ఇందుకు సంబంధించిన పక్కా సమాచారం అమెరికా పోలీసుల వద్ద ఉందని పేర్కొంది. అయితే ఈ ప్రయత్నాలను అమెరికా ఎఫ్‌బీఐ, అంతర్జాతీయ పోలీస్ సహకార విభాగం నేతృత్వంలోని సెక్యూరిటీ నెట్‌వర్క్ సమర్థవంతంగా ఎదుర్కొన్నాయని ఆ కథనంలో తెలిపింది. ఆత్మహుతి దాడితో మెస్సీని చంపాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని వెల్లడించింది. మెస్సి హ్యాతకు సంబంధించి ఓ దుండగుడు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ పెట్టినట్లు కూడా ఆ కథనంలో పేర్కొన్నారు. 'నా శరీరానికి నాలుగు బాంబులు పెట్టుకొని మెస్సీని పేల్చేసేందుకు అట్లాంటా స్టేడియానికి వెళ్తున్నా'అని నిందితుడు పోస్ట్ పెట్టి తొలిగించినట్లు సమచారం. ఈ పోస్ట్‌తో అప్రమత్తమైన భద్రతా అధికారులు ఉన్నత స్థాయిలో సమీక్షించి కఠిన చర్యలు తీసుకున్నట్లు స్పానిష్ పత్రిక వెల్లడించింది. డాలస్ ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన ఓ ఫోన్ కాల్‌ను కూడా అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇంట్లో తయారు చేసిన బాంబులతోపాటు ఏఆర్-15 తుపాకీతో స్టేడియానికి వెళ్తున్నట్లు ఆ అనుమానితుడు పేర్కొన్నాడని ఆ కథనంలో రాసుకొచ్చారు. మెస్సితో పాటు ఇతర క్రీడాకారులు, పోలీస్ అధికారులను కూడా లక్ష్యంగా చేసుకున్నారని భద్రతా సిబ్బంది గుర్తించారు. లియోనెల్ మెస్సీతో పాటు క్రిస్టియానో రొనాల్డో కూడా వారి జాబితాలో ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. పోర్చుగల్ ఫుట్‌బాల్ టీమ్ బస ఎక్కడని ఆరా తీసినట్లు కూడా పోలీసుల దృష్టికి వచ్చింది. దాంతో అప్పటి నుంచి భద్రతపరంగా అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. చివరికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఫిఫా ప్రపంచకప్ ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫిఫా ప్రపంచకప్‌లో స్పెయిన్ విజేతగా నిలవగా.. అర్జెంటీనా రన్నరప్‌తో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే.



# సాయి సుదర్శన్ అవుట్

బెంగళూరు : శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ముందు భారత్‌కు మరో ఎదురుదెబ్బ. టాప్ ఆర్డర్ బ్యాటర్ సాయి సుదర్శన్ గాయంతో టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంకలో రెండు సెంచరీలు సాధించిన సాయి సుదర్శన్ ఆ టూర్‌లో కాలు బొటనవేలు గాయానికి గురయ్యాడు. తొలి టెస్టుకు అందుబాటులో ఉంటాడని భావించిన సెలక్షన్ కమిటీ అతడిని జట్టులోకి తీసుకుంది. సాయి సుదర్శన్ ఆశించిన సమయంలో కోలుకోలేదు. దీంతో శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో ఆడటం లేదని బీసీసీఐ తెలిపింది. సాయి సుదర్శన్ స్థానంలో మరో ఆటగాడిని ఎంపిక చేయాల్సి ఉంది.

# ఫైనల్‌కు అస్మిత చాలిహా

న్యూఢిల్లీ : కొరియా మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో అస్మిత చాలిహా ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో సహచర షట్లర్ రక్షిత శ్రీ రామ్‌రాజ్‌పై 21-13, 16-21, 21-13తో అస్మిత చాలిహా మూడు గేముల మ్యాచ్‌లో విజయం సాధించింది. రెండో గేమ్‌లో ఓడిన అస్మిత నిర్ణయాత్మక గేమ్‌లో పుంజుకుంది. నేడు మహిళల సింగిల్స్ ఫైనల్లో చైనా షట్లర్ హన్‌తో అస్మిత చాలిహా పోటీపడనుంది.



ఆదివారం, ఆగస్టు 09, 2026
మన ప్రజావాణి తెలుగు డైలీ





# బిడ్డ కోసం సమంత సన్నద్ధత..

## ఆ పుస్తకం చదువుతూ పోస్ట్!

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన గర్భధారణ సమయాన్ని ఆస్వాదిస్తున్నారు. తన భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న ఆమె, మాతృత్వానికి సంబంధించిన సన్నాహాలను ప్రారంభించారు. ఈ క్రమంలో తాను చదువుతున్న ఓ పుస్తకం తాలూకు ఫొటోను శనివారం అభిమానులతో పంచుకున్నారు.
'ఆగస్ట్ ఎనర్జీ' అనే క్యాప్షన్‌తో సమంత ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేశారు. అందులో ఆమె సోఫాలో విశ్రాంతి తీసుకుంటూ 'ఇనా మేస్ గైడ్ టు చైల్డ్‌బర్త్' అనే పుస్తకాన్ని చదువుతూ కనిపించారు. కాబోయే తల్లిదండ్రులకు ప్రసవానికి సంబంధించిన వివిధ అంశాలపై ఈ పుస్తకం అవగాహన కల్పిస్తుంది. ఈ పోస్టులో జిమ్ సెల్ఫీలతో పాటు తన భర్త పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన మధుర క్షణాలను కూడా ఆమె పంచుకున్నారు.గత జూన్ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన 'మా ఇంటి బంగారం' సక్సెస్ మీట్‌లో సమంత తన గర్భధారణ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. "ఈ సినిమా తర్వాత నా ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా చిన్న విరామం తీసుకుంటాను. మెటర్నిటీ లీవ్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత మళ్లీ నా అభిమానుల కోసం మరో సినిమాతో తిరిగి వస్తాను" అని ఆమె స్పష్టం చేశారు. గతేడాది డిసెంబర్ 2025లో కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో రాజ్ నిడిమోరును సమంత వివాహం చేసుకున్నారు.

# 12న ఇరుముడి ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 12న విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణేష్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. సినిమా థియేట్రికల్ రైట్స్‌కు అనుగుణంగా చూస్తే ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తే బ్రేక్ ఈవెన్ దిశగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా 'కొరియన్ కనకరాజు' మంచి జోరు చూపించింది. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి 2.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం వెల్లడించింది. తొలి రోజు వసూళ్లతో పాటు సినిమాకు వస్తున్న మౌత్ టాక్ కూడా పాజిటివ్‌గా ఉండటం మేకర్స్‌కు మరింత కలిసొచ్చే అంశంగా మారింది.



# చిక్ కేఫ్ స్టైల్‌లో పూజా హెగ్డే గ్లామర్ షో.. యెల్లో డ్రెస్ హైలైట్!

బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. విదేశీ వీధుల్లో, ఒక వినూత్నమైన కేఫ్ బ్యాక్‌డ్రాప్‌లో దిగిన ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పసుపు రంగు బాడీకాన్ డ్రెస్‌లో తన స్టైలిష్ లుక్స్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్నారు. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ షేర్ చేసిన ఈ గ్లామరస్ పిక్స్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫొటోషూట్ విశేషాలు మీకోసం.బుడాపెస్ట్ కేఫేలో చిక్ అండ్ గ్లామరస్ లుక్: ప్రస్తుతం వెకేషన్ మూడ్‌లో ఉన్న పూజా హెగ్డే, బుడాపెస్ట్‌లోని ఒక వినూత్నమైన కేఫేలో ఈ సరదా ఫొటోషూట్ చేశారు. గోడల నిండా చేతిరాత నోట్లు, నేలపై ఎండుగడ్డి చల్లి ఉన్న క్రియేటివ్ కేఫేలో ఒక కలప స్టూల్‌పై కూర్చుని ఆమె క్యూట్‌గా ఫోజులిచ్చారు. "పుట్ ద పెస్ట్ ఇన్ బుడాపెస్ట్" అని తన ఫొటోలకు ఇచ్చిన సరదా క్యాప్షన్ నెటిజన్లను భలే ఆకట్టుకుంటోంది. యెల్లో అవుట్‌ఫిట్ అట్రాక్షన్: ఈ ఫొటోషూట్‌లో పూజా హెగ్డే ధరించిన యెల్లో కలర్ ఫిట్టెడ్ మినీ డ్రెస్ ఆమె అందాన్ని మరింత పెంచింది. డీప్ వి-నెక్‌లైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు తోడు ఓవర్ సైజ్ క్రీమ్ షేడ్ సన్ గ్లాసెస్, కలర్‌ఫుల్ ప్యాటర్న్ వేస్ట్ బ్యాగ్ మరియు హైహీల్డ్ మెటాలిక్ ప్లాట్‌ఫార్మ్ శాండల్స్‌ను మ్యాచ్ చేశారు. ఇక తన పక్కనే కలర్‌ఫుల్ బ్యాగ్ ఉంచి, ఒక చేతితో జుట్టును సరిచేసుకుంటూ ఆమె ఇచ్చిన క్యూట్ స్మైల్ నెటిజన్లను ఫిదా చేస్తోంది. తొలి అడుగు నుంచి సౌత్, నార్త్ పాన్ ఇండియా రేంజ్: 'ముగమూడి' అనే తమిళ సూపర్ హీరో చిత్రంతో వెండితెరకు పరిచయమైన పూజా, తెలుగులో 'ఒక లైలా కోసం', 'ముకుంద' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

# రామాయణ తొలుత విదేశాల్లో విడుదల



రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బ్జడెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.

# 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో చేరిన ది ఒడిస్సీ

హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ.9,500 కోట్లకు పైగా) అడుగుపెట్టింది క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్' (1.008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ.2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన చైనాలో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. చైనా వ్యాప్తంగా దాదాపు 800 ఐమాక్స్ స్క్రీన్లతో పాటు వేలాది సాధారణ స్క్రీన్లలో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com